THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204317
UNIVERSAL LIBRARY

SRI

# RAM KABIR

*(a drama in five acts)*

BY

## D. GOPALACHARLU

*(Pleader, Bellary.)*

FIRST EDITION

PRINTED BY

SRI 'SADHANA' PRINTING WORKS

ANANTAPUR.

1926.

*All rights reserved]* *[Price Rs. 1—1—0*

# All Rights Reserved.

Copy Right by DHARMAVARAM GOPALACHARLU,
Bellary.

This RAM KABIR Drama is fully protected by an Indian and Foreign Copy Right. No one will be permitted to reproduce this drama, in whole or in part or to publish it, or to translate it into any other language, or to stage it, or to offer it for sale, without the written permission of the Author. A substantial copy of the words, phrases, or ideas contained herein, constitutes an infringement of the Copy Right; and notice is hereby given that legal proceedings will be instituted in evry case of infringement.

## గ్రంథస్వామ్యము.

ఈ రామకబీరు నాటక గ్రంథమునకు, ఇండియా కాపీరైటుగను ధర్మవరము గోపాలాచార్యులు, గవర్నమెంటువారివలన గ్రంథస్వాతంత్ర్యమును పొందియున్నారు. ఈ గ్రంథము ఇండియా కాపీరైటుచేతను అన్యదేశపు కాపీరైటుచేత సంరక్షితమయియున్నది. ధర్మవరము గోపాలాచార్యులవారి వ్రాతమూలకమగు న అనుజ్ఞను పుచ్చుకొనకనే, యీ నాటకమును సంపూర్ణముగనైనను కొంత భాగమునైనను, పునరుత్పాదనము చేయుటకుగాని, మఱియొక భాషాంతరము గ పరివర్తించుటకుగాని, నాటకరంగమున ఆడి ఆడించుటకుగాని, విక్రయము చేయుటకుగాని, యీ గ్రంథము నైనను దీని కాపీలనైనను విక్రయించుటకుగాని, ఇతరులెవ్వరికిని హక్కులేదు. మఱియు, యీ నాటకమునందలి వాక్యములుగాని, పదములుగాని, భావములుగాని కాపీచేయునట్టి వారు కాపీరైటును ఉల్లంఘించినవారై, యీ గ్రంథకర్త, యితనివారసులు అనైనను, తెచ్చునట్టి దావాలకు ఉత్తరవాదులగుదురని యిందుమూలమున తెలుపబడుచున్నది.

ధ. గోపాలాచార్యులు.

శ్రీ

# "రామకబీర్" నాటకము.

గ్రంథకర్త:

ధర్మవరము గోపాలాచార్యులు

వకీలు, బళ్ళారి.

(రామదాసునాటక గ్రంథకర్త.)

వారి యనుజులును ప్రసిద్ధులైన రావు బహద్దూర్

ధర్మవరము శేషాచార్యులకు

అంకితము.

మొదటి కూర్పు.

బళ్ళారి పట్టణము

శ్రీ 'సాధన' ముద్రాక్షరశాలయందు ముద్రితమై

గ్రంథకర్తగారిచే ప్రకటింపబడినది.

1926

సర్వస్వామ్యసంకలితము] [వెల 1—4—0

## ఈ నాటకమునందు వచ్చు పాత్రములు:—

### పురుషులు

రాంకబీర్ (కథానాయకుడు)

[illegible]హాల్ మకీం (కబీరుని తండ్రి)

రామానందులు (కబీరుని గురువు)

వింధ్యాచలం (మఠాధికారి)

విశ్వనాథం, వైతాళిక. } మఠము బ్రాహ్మణులు

బిష్వంబర్ దాస్, మనోహర్ లాల్, గోపీనాథ్, జ్వాలాప్రసాద్, దామోదర్ లాల్ } వర్తకులు.

నిత్యానంద్ బావా (వృద్ధబ్రాహ్మణరూపమున-శ్రీరాముడు)

ద్వారకదాస్ (గోరక్షణసభాధ్యక్షుడు)

నందదాస్ (గొల్లవాడు)

షేర్ ఖాన్ (కసాయి)

రాజభటు

బాలుడు (శ్రీరాముడు)

ఇమాంసాహెబ్

సర్వర్ సాహెబ్

కమాల్ సాహెబ్

మౌల్వీ

భుజంగ్ జోగి(మచ్చునాలుక బైరాగి)

పతంగ్ (భుజంగ కుమారుడు)

విద్యాసాగర్ (కమాల్ నికుపాధ్యాయుడు

కమాల్ (కబీరుని కుమారుడు)

సత్యదేవ్, గోవింద్, జనార్దన్ } సాధువులు

విషయానందలాల్ (కుశలాసోదరుడు మోహినీ ప్రియుడు)

మాధవ (మోహినీసోదరుడు)

మోదీన (విషయానందుని బంటు)

శంభునాథం, పరశురాం } విటులు

రసూల్

దేవతా పురుషులు

గుద్రిశర్మ (మహమ్మదీయ వేషమున నున్న బ్రాహ్మణుడు)

### స్త్రీలు

కుశల [విషయానందుని సోదరి]

ఖుషాల్ బీ [కబీరుని భార్యయైన కుశల]

హాలీంబీ [కబీరుని తల్లి]

మోహినీ [వేశ్య విషయానందుని ప్రియురాలు]

ఆకాశవాణి.

# పీఠిక

శ్రీ కృష్ణ భగవానుఁడు లోక హితార్థ మర్జునునకు బోధించిన గీతా వాక్యములు సంస్కృతంబునఁ బ్రచురితంబులై యుండుటచేతఁ ద్రిమతస్థులగు బ్రాహ్మణులు మూడు త్రోవలుగ నర్థములఁజేసి ప్రవర్తించినందునఁ గృష్ణ భగవానుఁ డుద్దేశించిన లోక సంగ్రహ కార్యములు నిరుద్ధము లాయెనేకాని ప్రబుద్ధములుగాక పోయెను. పదంపడి శ్రీ శుకుఁడు లోక హితార్థము, భూమిపైన నయోనిజావతారంబు నెత్తి యాదర్శ రీతిగాఁ దురుష్క జాతీయుండును, గంగాతీర జానకీ పురవాసియు నగు "తమాల్ ముకీం" యను సాలెవానికిఁ బాలన పుత్రుఁడై కబీరు నామంబును ధరించెను. కబీరుఁడు శైశవమునుండి రామ ధ్యానపరుఁడై రామానంద యోగికి శిష్యుఁడై యుత్తర హిందూస్థానంబునఁ బండితులకును బామరులకు నుపయోగమగు నట్లనేక గీతములనుఁ బాడుచు వీథులయందుపదేశింపుచుఁ బెక్కులు లోక సంగ్రహకార్యము లొనరించెను. తురుష్కుఁడై, ప్రపంచ మాయాబద్ధుఁడై యజ్ఞానుఁడై, తనకుఁ దండ్రి యనిపించుకొనిన తమాలునకుఁ దొలుత శ్రీరామ దర్శనంబుఁజేయించెను. దైవభక్తి యొక్క మహత్ఫలమునుఁగడు నద్భుత విధంబులఁ బ్రకటించెను. గోవధ దైవనిషిద్ధ కార్యంబని యుద్బోధించెను. వేశ్యా స్త్రీలను, విటులను సన్మార్గ ప్రవర్తకులుగ నొనరించెను. కబీరునకుఁ దోడ్పడుటకు జన్మించియుండిన కుశలా దేవి శ్రీరామాజ్ఞచేతఁ గబీరునకు భార్యయై, దంపతు లిరువురును గృహస్థాశ్రమముయొక్క యుత్కృష్టమును విశదపఱచిరి. కబీరుఁడు దొంగతనమునుఁ బుత్రవధయునుఁ గావించినందునకుఁ గారణములను జ్ఞానులగు యోగుల మూలకముగఁ నే నెఱింగి యావిషయముల నగుపఱచి యున్నాఁడను. రామానంద, సత్యదేవ, కబీర రసూలు లొనరించిన యద్భుత చర్యలు దైవజ్ఞానులగు వారికి విపరీతములుగ దోఁపవని నా నమ్మకము.

కబీరుఁడు తన భార్యను భక్తునకు సంభోగమున కప్పగించెనని కొందఱు వ్రాసిరి. కబీరుఁ డేమిచేసినది యతనికే తెలుసును కాని, యిట్లనే జరిగినదని చెప్పుట కెవ్వరికిని సాధ్యముకాదు. ఏదియెట్లుండినను, దైవ భక్తుఁడట్టి సత్కార్యమునకే కాని తన భార్యనుఁ దానే పరపురుష సంగమమునకుఁ బంపునది ముదిరిన వేదాంత ప్రసంగమై యద్వైత పరిపూర్ణ జ్ఞానులకు సమ్మతముగ నుండునేమో కాని యిక్కాలంబున, దైవభక్తుఁడట్టి కుంటెనకాఁడు కావచ్చునను ధర్మమునుఁ బామరుల యెదుట ప్రదర్శించునట్టి కృతి యవిచారంబగునని నా యభిప్రాయము. కుశలాదేవి (ఖుషాల్ బీ) పతివ్రతయు, దైవజ్ఞానియునై కావించిన లోక సంగ్రహ కార్యమునే, నే నగుపఱచుచు' విషయానంద పాత్రాపోషణ మొనర్చినాఁడను.

ప్రజలయందైకమత్యమును సంధింపఁజేసి, పరస్పరమతసహిష్ణుతను ప్రతిష్ఠించుటయే, కబీరునియొక్క నిర్ణీతకృత్యము (Mission)గ నుండుటచేత నీ నాటకంబున నాదియం దొక రంగమున గోసంరక్షణయు, గడపటిరంగమున హిందూమహమ్మదీయుల సమ్మేళనమునుఁ బోషించియున్నాఁడను.

ముఖ్యముగ, కబీరు వేషధారియొక్క నోటినుండి హిందుస్తాని పాటలనుఁ బాడినచే పాత్రాపోషణమగునని నా యభిప్రాయమగుట చేత హిందూస్తాని పాటలను వ్రాసినాఁడను.

ఈ నాటక విషయంబున నాట్యు లెవరైనఁ బ్రీతితో నాకేమైన సూచన లొసఁగిరేని, యవి బహుజనాంగీకృతములయ్యేని, రెండవ కూర్పునందు సవరించెదను.

ఇందు ముద్రణాప్రమాదము లుండిన సవరించి చదువుకొనఁ బ్రార్థించెదను.

విబుధ విధేయుఁడు

ధర్మవరం గోపాలాచార్యుఁడు.



ధర్మవరం గోపాలాచార్యులు.

శ్రీరస్తు.

శ్రీ

# రాంకబీర్ నాటకము

—:)ప్రథమాంకము(:—

---

ప్రథమ రంగము—కాశీపురమున వీథి.

(ప్రవేశము—సూత్రధారుఁడు.)

సూత్రధారుఁడు —

శా. శ్రీరమ్యంబగు కాంతి చిత్సుఖముల నెన్నంగ నేకాత్మతన్
జేరన్ సృష్టికిఁ గర్త భర్త హరుఁడై జీవాభిధానుండునై
నారాసంద వికాస ద్యాంతి కరుణా సంసక్తి భక్తాళికిన్
సాయుజ్యంబగు మోక్షమిచ్చు పరుఁడౌ సర్వాత్ము సేవించెదన్.

చం. విలసిత వాక్సతీకృపను విఖ్యాతిగనొంది జగంబు మెచ్చఁగా
వెలుఁగున కంచితాయతియుఁ దేజముఁ గూర్చి కవీంద్రకోటి
దలకొని 'యాంధ్ర నాటక పితామహుఁ'డన్న యశంబువారి
జెలఁగిన రామకృష్ణకవి శేఖరు సారవిచారుఁ గొల్చెదన్.

ప్రవేశము నటుఁడు

నటుఁడు:—ఆర్యా! చాలింపుము! చాలింపుము!!

సూత్రి:—మిత్రిమా! ఏమి చాలింపవలయును?

నటు:—నీ నాటక ఖేలనంబులను గొంతకాలము నిలుపుము.

సూత్రి:—ఏల నిలుప వలయును?

నటు:—హిందూ ముసల్మానులు, మతాభిమాన ద్వేషంబులను మీఁదుమిక్కిలి ప్రిబలముఁజేసి జగడములాడి మ్రిందుచు, దేశక్షేమమును నాశముచేయుచుండఁగాఁ బ్రజలకు నీ నాటకము లేమిసంతోష మియ్యఁగలవు?

సూత్రి:—మిత్రిమా! ఇట్టి సంక్షోభ కాలమునందే, సందర్భమునకుఁ దగిననాటకమును మనము ప్రిదర్శింప వలయును.

నటు:—అట్టి నాటకం బేది?

సూత్రి:—"రాం కబీర్" మహాత్ముని పావన చరిత్రిము.

కం॥ పొందుగ రామకబీరుని
యందపు చరితము ప్రకటితమైనన్ ముదమున్
గందురు సజ్జను లందఱు
హిందుముసల్మానులసఖ్య మెలయును భువిపై॥

నటు:—బాగు! బాగు! ఆర్యా! అదిగో! చూడుము. కబీరు మహాత్ముఁడు రామకీర్తనఁజేయుచు రామానందస్వాముల వారి మఠము వైపునఁబోవుచున్నాఁడు. బ్రాహ్మణులు కొందఱు కబీరునెడ ఈర్ష్య వహించి యతనిని భంగపఱుప సమకట్టి, యదేదారినిఁ బోవుచున్నారు. మనము పోవుదము రమ్ము.

సూత్ర:—ఆ బ్రాహ్మణు లీదారిగనే యరుదెంచు చున్నారు. నిలువుము.

ప్రవేశము-బ్రాహ్మణులు, భజనచేయుచు

(అనుబంధము 1.)

(పాటనిలచినతోడనే కబీరు లోపలినుండి పాడును)

(అనుబంధము 2.)

వింధ్యాచలం:—విశ్వనాథం! ఎవ్వఁడురా వాఁడు. కోఁతి కోఁతి భజనఁజేయుచున్నాఁడు?

విశ్వనాథం:—వింధ్యాచలం! కోఁతి భజననే రాముఁడు మెచ్చును గాని, ప్రీతిలేని మూతుల నుండి వెడలు బూతుస్తుతులు గలిగిన సంగీత కూఁతలను రాముఁడు మెచ్చునేమయ్యా?

కబీరు:—(లోపలినుండి మరలఁ బాడును)

వింధ్యా:—వైతాళికా! వాఁడెవ్వఁడో చూడుము. మనలను వెక్కిరించుచున్నాఁడు.

వైతాళి:—(ప్రక్కకుఁబోయి చూచి) అయ్యా! మనలను వెక్కిరించు వాఁ డెవ్వఁడును లేఁడు. ఆ కబీరు మహాత్ముఁడు రామకీర్తనఁ జేయుచు రామానంద స్వాములవారి మఠమువైపున నడచుచున్నాఁడు.

వింధ్యా:—వైతాళికా! ఆ తురకవాఁడు నీకు మహాత్ముఁడాయెనుగా? కానిమ్ము.

విశ్వ:—వింధ్యాచలం! బ్రాహ్మణులలోనేనా మహాత్ములుండునది. ఇతర జాతులలో మహాత్ములులేరా!

వింధ్యా:—విశ్వనాథం! నీవు చెడినదిచాలక గురుపుత్రుల నొక్కరొక్కరిగఁ నీ జాడకే యీడ్చుచున్నాఁడవు కదా?

విశ్వ:—వింధ్యాచలం! నీ జాడ భీరుపేడాలోనున్నది. నా జాడ

గురుదేవు నీడలోనున్నది. నీది నాకు వలదు — నాది నీకు వలదు.

(అని పోవుచుండును.)

వింధ్యా:—విశ్వనాథం! (అనిపిలుచును.)

విశ్వ:—(వెనుకకు మరలి) ఎందుకయ్యా విశ్వనాథం?

వింధ్యా:—నేను మఠమునకుఁ బోయెదను నీవురావా?

విశ్వ:—నీవు మఠమునకుఁ గాకున్న కమఠమునకుఁ బొమ్ము నేను. నీ వెంటరాను.

[అని నిష్క్రమించును]

వింధ్యా:— (కోపమున బిఱబిఱఁ బోవును.)

ప్రవేశము—కబీరుపాడుచు.

కబీరు: (అనుబంధము 2 )

ప్రవేశము—విశ్వనాథఁ-వైతాళికుఁడు.

విశ్వనాథం, వైతాళికుఁడు } (కబీరునకు నమస్కరింతురు.)

కబీరు: (పాడుచు పోవుచుండును.)

విశ్వనాథం, వైతాళికుఁడు } (కబీరువెంట నరుగుదురు.)

ప్రవేశము—వింధ్యాచలం.

వింధ్యాచలం:— (కబీరుని పిలచి) కబీరా! నీవు మా గురుపుత్రుల నేల వెంటఁబిలచుకొని పోయెదవు?

కబీరు:—అయ్యా! వీరిని బిలచుకొని పోవువాఁడను నేను కాను.

వింధ్యా:—నీవుకాకున్న మఱియెవ్వఁడు పిలుచుకొనిపోవుచున్నాఁడు.

కబీరు:—రాముఁడే వీరిని నడుపించుచున్నాఁడు.

వింధ్యా:—నీవేనా రాముఁడవు?

కబీరు:—నేను రాముని దాసుఁడను.

వింధ్యా:—నీరాముఁ డెవ్వఁడు?

కబీరు:—నీరాముఁడే నారాముఁడు.

వింధ్యా:—నీ జాతి యేది?

కబీరు:—నీ జాతియే నా జాతి.

వింధ్యా:—నాది యేజాతి యనుకొన్నాఁడవురా?

కబీరు:—మానవజాతి యనుకొన్నాఁడను భాయి.

వింధ్యా:—ఓరీ! నీకుఁ దెలియదా? నేను బ్రాహ్మణుఁడను గానా?

కబీరు.—కాఁగలవు.

వింధ్యా:—కాఁగలనా? ఎప్పుడు?

కబీరు:—బ్రహ్మముఁ దెలిసినప్పుడు.

వింధ్యా:—బ్రహ్మము? ఎట్లుండునురా బ్రహ్మము?

కబీరు:—తలఁచినట్లు - పిలచినట్లు—చూచినట్లు—కొలిచినట్లు నుండును.

వింధ్యా:— నీ "అట్లులు, కాలిమెట్లు," నట్లుండనిరా? కొలిచినట్లం టివే? నీ వేవిగ్రహములను బూజించెదవో చెప్పుము?

కబీరు.-అయ్యా! నేను మంగళ విగ్రహమగు పరమాత్మునిఁ బూజిం చెదను.

వింధ్యా:—నీవు నమాజుఁ జేయువా?

కబీరు:—అయ్యా! నే నొనరించు పరమాత్ముని పూజ నమాజుగాక మరి యేమగునని భావించెదవు?

వింధ్యా:—ఇట్టి మొండికూతలుకూసియే యందఱను జెఱిపి దుష్టుఁడ వై యున్నాఁడవు- నీ పొరుగున నేను నిలచితినేని నేనును చెడుదును.

కబీరు:—అయ్యా! నేను చెడియుండు నట్టి తెఱఁగు వినుము

ఉ. చందనసంగతిం దవిలి సారసుగంధము నొందు భాండముల్
అందవికల్పమై పరుస మంటిన గాంచనమౌను లోహముల్
నందకుమారు పాదముల నంటునఁ బాపులు గారెపావనుల్
సందియమేల నేఁ జెడితి సద్గురు నాశ్రియు మొంది సోదరా!

( అనుబంధము 3. )

అయ్యా సద్గురుని సాంగత్యంబున నేను చెడిన తీరున నీవును చెడెదవో యేమో దూరముండుము.

వింధ్యా:—తురుష్కా! నీకు సద్గురుఁడున్నాఁడా? ఎవ్వఁడురా వాఁడు?

కబీరు.——అయ్యా! నీకు నాకు జగత్తున కంతయు నానంద రాముఁడే సద్గురుఁడు.

వింధ్యా:——ఓరీ! నాగురునిసంగతి యట్లుండనీ. నీవు మా మఠము వాకిలి దగ్గఱకు రమ్ము. నీ గురువు నేనేయని నీ వెఱుఁగఁ గలవు.

(అనివెడలిపోవును.)

కబీరు:——(విశ్వనాథం వైతాళికులతో) సోదరులారా! మీ రెచ్చటికిఁ బోవుచున్నారు?

విశ్వ:——యోగీంద్రా! మాగురువులవారి దర్శనమునకుఁ బోయెదము—

కబీరు:——మీకు శుభమగును. (అనిపాడును.)

(అనుబంధము 4)

(అందఱు నిష్క్రమింతురు.)

# ప్రథమాంకము - ద్వితీయరంగము.

గురుమఠము.

[రామానందస్వామి పీఠముపైన కూర్చొని యుండును.]

(బ్రాహ్మణులు ఒకరొకరుగ గురునకునమస్కరించి కూర్చుందురు.)

రామానంద:—(సీతారాం - సీతారాం - అనుచుండును.)

వైతాళిక.—శ్రీమత్పరమేశ్వర కృపాజలపరిపూరిత విజ్ఞాన పారావార సంభూత కరుణా తరంగులును వేదాంత సిద్ధాంత శుద్ధాంతరంగులును దుష్టమత నిక్షేప ప్రతిపక్షశిక్షాదక్షులును అస్తోక శిష్యస్తోమ రక్షణదక్షులునగు శ్రీరామానందస్వాములవారికిఁ జయమగుఁగాక. భక్తశేఖరులారా! గురుదేవభజన యొనర్పుఁడు.

బ్రాహ్మణులు.— (అనుబంధము 5.)

వింధ్యాచలం:—(కేలుమోడ్చి) మహాస్వామీ! ఈ యూరియందు మాకు గౌరవ హానియు బ్రాహ్మణ్యమునకే యపాయము సంభవించియున్నది. ఉన్న యుదంతమును దేవరవారు చిత్తగించి మామర్యాదను రక్షింపవలయునని బ్రాహ్మణ సభవారు ప్రార్థించెదరు.

రామానంద.—ఏరీతిగ మీకు గౌరవహాని కలిగినది? అందునకుఁ గారణమేమి?

వింధ్యా:—స్వామీ! ఒక విన్నపము. తురుష్కుఁడెవ్వఁడైనఁ దమకు శిష్యుఁడైయున్నవాఁడా? వానికిఁ దారక మంత్రోపదేశము తా మొనర్చియున్నవారా? అనుగ్రహించి యానతీయ్యవలయును.

రామానంద.—నేనెవ్వరిని శిష్యుఁడని యంగీకరింపను లేదు. రామ మంత్రోపదేశముఁ జేయను లేదు.

వింధ్యా:—స్వామీ! ఈ యూరియందు "తమాల్ ముకీం" అను తురుష్కుఁడు సాలెవాఁడున్నాఁడు. వానికిఁ గబీరుఁడను పుత్రుఁడు కలఁడు. ఆ కబీరుఁ డంగడివీధులలోఁ దనకు శ్రీరామానందుల వారు గురువనియుఁ దారకనామము నుపదేశించి యున్నారనియు నెగురులాడుచు, రామ భజనఁజేయుచుఁ గర్వించి బ్రాహ్మణులకుఁ దలవంపులు చేయుచున్నాఁడు.

రామా:—అట్లనా? తురుష్కుఁడని మీరు పిలచువాఁడు రామభజ నఁజేసి మీ కవమానముఁ జేయుచున్నాఁడుగా? వానిని పిలు పించి విచారించి మీ విచారమును దీర్చెదను. (వైతాళి కుని జూచి) వైతాళికా! నీవు శీఘ్రముగఁబోయి శైటనుండు కబీరు నిచ్చటికిఁ దోడ్కొని రమ్ము.

వైతాళిక:—భాగ్యము (అనిపోయి కబీరునిఁదోడి తెచ్చును)

ప్రవేశము-కబీరుఁడు

కబీరు:— (అనుబంధము 6.)

(రామానందునకు నమస్కరించి, బ్రాహ్మణులనుజూచి)

భ్రాతలారా మీకు వందన మాచరించెదను.

వింధ్యా:—ఎవ్వరురా నీ భ్రాతలు?

కబీరు:—అయ్యా! శ్రీరామానంద గురుపుత్రులమైయుండు మన మందఱమును భ్రాతలమేకదా?

వింధ్యా:—(రామానందునితో) మహాస్వామీ! చూచితిరి కదా యీతురుష్కుని పొగరు? బ్రాహ్మణులకుఁ దురకవాఁడు

భ్రాత యఁట! మీ యెదుటనే యిట్టి కూతలు గూయువాఁడు మఱుఁగున నేమి చేసియుండఁడు?

రామానంద.--కబీరా! నీకు నే నెట్లు గురు వైతినో చెప్పుము.

కబీరు.--యోగిచంద్రమా! మీ పాదసేవఁ జేయ నిశ్చయించి యీ మఠమున కెన్నిమాఱులో వచ్చితిని. ఈ బ్రాహ్మణ భ్రాతలు నన్ను మీ సమక్షమునకు రానియ్యక దవ్వునుండి యే తఱిమిరి. పదంపడి, మీ రొక నాఁడు గంగాస్నాన మాచరించి చనుదెంచుచుంటిరి. దారియందు వేచి యుండిన నాయొక్క శిరము మీ చరణంబుల సేవ యొనర్చెను. మీరు "రామ రామ" యని పలికితిరి. దానినే తారక మంత్రంబుగ నేను గ్రహించి ధన్యుఁడనై యున్నాఁడను.

రామానంద:--కబీరా! ఇందునకు సాక్షి యెవరు?

కబీరు.--దేవా! సర్వసాక్షియే యిందునకు సాక్షి.

వింధ్యా:--మహాస్వామీ! ఈ యబద్ధికునితో సంభాషణ చేయుట యే యసంగతమగును. వీఁడు బ్రాహ్మణ్యమునే చెఱుప నున్నాఁడు. మీరు వీని పొగరునకుఁ దగిన శిక్ష నియ్యనే వలయును.

రామానంద.--(కబీరునిజూచి) కబీరా! నిన్ను నేను శిక్షింపనే వలయును. లేకున్న నీ బ్రాహ్మణులు చెడిపోవుదురు. సాక్షి లేక నన్ను నీ గురు వని పలికితివి. కావున నీవు శిక్షార్హుఁడవు.

కబీరు:--మహా ప్రసాదము.

రామానంద:--(కబీరుని దలపైనఁ బాదుక వేయును.

కబీరు:--(పాదుకకు మ్రొక్కి తలయం దిడుకొని) గురు పుంగవా ఇప్పుడు నేను పుణ్యుఁడ నైతిని.

మ. పరమాత్ముండో కడుండె సాక్షిగను నా♦వాక్యంబు ఁబాలింపఁగా
బరు లెవ్వారును లేరటంచు మదిలో♦ భావించి నే నుండఁగా
గురురాజా! నినుఁ గొల్చువారికి వడిన్ ♦ గ్రోధంబు శాంతింపఁగా
సరగన్ నా శిరమందు నీ పద మిడన్ ♦ సాక్ష్యంబు చేకూడెఁగా.

(బ్రాహ్మణులతో) విప్ర పుంగవులారా! ఆనాఁడు శ్రీ రామానందుల వారి పాద సేవను నాశిరస్సు చేసినందునకు శ్రీ రాముఁడే సాక్షిగ నుండెను. నేఁ డిదిగో చూడుఁడు. గురువులవారి పాదము నాశిరముపైన నున్నందునకు మీరే ప్రత్యక్ష సాక్షులైతిరి.

వింధ్యా:—ఓరీ! మ్లేచ్ఛా! మేము దేనికి సాక్షులము? నీవు పాదరక్ష దెబ్బ తినినందునకుఁ గదా సాక్షులము? ఆ నాఁటిమాట నిజ మని చెప్ప సాక్షులు లేరు కదా?

ఆకాశవాణి:—ఉన్నారు. నేను సాక్షి.

వింధ్యా:—(వెఱఁగొంది యాకసమును జూచును)

రామానంద:— ఓ యశరీరవాణీ! ఏ మాటకు నీవు సాక్షివో చెప్పుము?

ఆకాశవాణి:—శ్రీశుకాంశుండగు నీ కబీరునకు రామానందుఁడు గురు వగునది సత్యము.

రామానంద:—వింధ్యాచలం! వింటివి కదా రామ వాక్యము. ఇప్పుడు నీకేమిశిక్ష ఁయియ్యవలయునో నీవే చెప్పుము.

వింధ్యా:—(చేతులు జోడించి) మహాస్వామీ! వలసిన శిక్ష నొసంగుఁడు.

రామా:—వింధ్యాచలం! నీ వు కబీరునకు మ్రొక్కి నీయపరాధము ను క్షమింపుమని వేఁడుము.

వింధ్యా:—అయ్యో! అయ్యో! మహాస్వామీ! నేను బ్రాహ్మణుఁడనే? ఇతనికి నే నెట్లు మ్రొక్కుదును?

రామా:—నీవా బ్రాహ్మణుఁడవు? రాత్రియుఁబగలు నుదర విచారముఁ జేయుచుఁ జండాలు నంతటి వానికైనను చేతులెత్తుచు నించుకైన నాత్మవిచారము లేక దయాధర్మంబులు శూన్యమై దైవమునే ధిక్కరించుచు బ్రాహ్మణ నామము నకే యవమానముఁ గలిగించు నట్టి వాఁడా బ్రాహ్మణుఁడు? నీవు తురుష్కుఁడని తుచ్ఛీకరించినను రామ నామకీర్తనా పరుఁడగు కబీరుఁడా, లేక బ్రాహ్మణనామమును ధరించి కామనామ కీర్తనాపరుఁడగు నీవా బ్రాహ్మణ్యమును చెఱచునది? బ్రాహ్మణుఁ డెట్టివాఁ డగునది నీవు చూడకున్నను నీవు చదివిన పురాణముల వల్లనైన నెఱుఁగఁ జాలకున్నాఁడవే.

సీ. పుడమి ఱేఁడుల నెల్ల వడిఁకించి యడరిన
పరశురాముఁడె శ్రేష్ఠ బ్రాహ్మణుండు,
పరమేష్ఠి నెదిరించి ప్రతి సృష్టిఁ జేసిన
వర గాధిసూనుఁడే బ్రాహ్మణుండు,
వసుధపై నృపులకే బాణవిద్యల నేర్పి
పరఁగిన ద్రోణుఁడే బ్రాహ్మణుండు,
దండు గుండ్లును లేక దర్భచే శత్రులఁ
బఱచు వశిష్ఠుఁడే బ్రాహ్మణుండు,
గీ. ఏ గుణంబు మీకుఁ గలదో ♦ యెఱుఁగఁ జాల
నిజబలంబుచే ధర్మంబు ♦ నిలిపి నట్టి
విప్రకులజులై మీ రిందు ♦ విశ్వమునకుఁ
జేటుఁ గలుగించు చున్నారె ♦ సిగ్గు లేదె॥

వింధ్యాచలం! దురభిమాన దురహంకారములను నీవు వదలు వఱకు నీకు భరణము కాఁజాలదు—నీ యిష్టము.

(అని నిష్క్రమించును.)

బ్రాహ్మణులు:—(కబీరునకు నమస్కరింతురు)

వింధ్యా:—(వెడలి పోవును)

వైతాళిక:—కబీరుమహాత్మా! మేము బ్రాహ్మణుల మను దురభిమానమును త్యజించి నిన్ను సేవించువారము. మమ్ములను నీవు రక్షింపవలయును.

కబీరు:—సోదరులారా! రాముఁడు మిమ్మును మీ సోదరుఁడగు వింధ్యాచలమును సహితము రక్షింపనున్నాఁడు. భగవంతుఁడు తనను నమ్మి భజించువారిని శీఘ్రముగ రక్షించును. మూర్ఖులగు వారిని నిదానముగ శిక్షించి రక్షించును.

సీ. వినుఁడు భూసురులార! మనుజులయెడ మీరు
మిత్రభావంబుతో మెలఁగ, వలయు
సమరస మెలయించి, శాంతి ప్రీతులఁ బెంచి
కలహకాంక్షలు మీరు తొలఁగవలయు,
మతభేదములఁ ద్రోసి, వెతవాదములఁ బాసి
విహితమార్గములందు, వెలయ వలయు,
మమకారములు మాని, మనసార దయఁ బూని
చెడుగుచేతల చిత్త ముడుగవలయు॥

గీ. వేదవిదులైన పూజ్యులు ♦ విప్రులగుటఁ
బరుల చరితంబులను జక్క ♦ పఱపవలయు
సహనమును నేర్పు కృతులను ♦ సలుప వలయు,
దేశరక్షణ విధులను ♦ దెలుపవలయు॥

వృత్తగీతము:—

1. రామనామ పారాయణపరులై ప్రేమము మైకొని మనుఁ డింక
రామానందుని కూర్మిపుత్రులై రమ్యవిచారముఁ గనుఁ డింక॥
2. మతభేదంబులు మమకారంబులు మానుఁడు మీరిఁక మదిలోన
హితమారుచు సుస్థితి చేకూరెడు కృతుల నొనర్పుఁడు క్షితిపైన॥

(పునః ప్రవేశము రామానందుఁడు)

రామా:—కబీరా! నీవు లోక సంగ్రహ కార్యములు పెక్కు లొనర్చి కృతార్థుఁడ వయ్యెదవు. దేశ క్షేమంబునకై నీ వొనరించు ప్రయత్నము లిప్పుడు గాకున్న భవిష్యత్తున నిక్కముగా ఫలింపఁ గలవు. ఈ కాలంబున మానవులయందు మూర్ఖులే మెండుగ నున్నవారు. వారియెదుటఁ బండితుల ప్రసంగ ప్రయాసలు పనికిరావు. తాలిమిచేతనే దేశ కుశలము సంధిల్లును. నీ వవశ్యము మార్గదర్శి వయ్యెదవు. నీకు శుభంబగుఁ గాత.

కబీరు:— (అనుబంధము 7)

(నిష్క్రమింతురు.)

## ప్రథమాంకము - తృతీయరంగము.

తమాల్ ముకీం యిల్లు.

కబీరు:—(రాట్నము వడుకుచు పాడుచునుండును.)

( అనుబంధము 8. )

(పాటపాడుచు దేహపరవశత్వంబున వడుకునది నిలిపి యుండును.)

ప్రవేశము తమాల్.)

తమాల్:—కబీరా! (అని తిన్నఁగఁ బిలచును)

కబీరు:— (పలుకఁడు)

తమాల్:—కబీరా! (బిగ్గరఁ బిలచును)

కబీరు:— (తటాలున హెచ్చరిల్లి రాట్నము వడుక నారంభించును)

తమాల్:—కబీరా! నూలు వడుకమనిన నిద్రిఁ బోవుచున్నవాఁడవే. ఇంత పెద్దవాఁడవైతివి. నీకింకను సంసారముమీఁది చింతయే లేదు కదరా? నే నెంతని సైరింతును? నే నొక్కఁడనే యెంత పనియని చేతును? వడికి వడికి నేసి నేసి యంగ డంగడి తిరిగి తిరిగి చావను సిద్ధుఁడనై యున్నాఁడనే? నీకు నాపైనఁ గనికరములేదు. నీ కెన్నాళ్ళకును బుద్ధిరాదు. నా గతి యేమి చేయవలయు నని యున్నాఁడవో చెప్పరా?

కబీరు:—నాయనా! నేను నీమాట జవదాఁటక నీవు చెప్పిన పనిఁ జేయుచున్నాను. నీవు [illegible] కడుపునకై ప్రయాస పడుచు చింత యేలఁ జేసెదవు.

తమాల్:—కుమారా! చింతఁ జేయక నీ వలె నిద్రిచేసినట్లయిన మనలను బోషించు వాఁ డెవఁడురా?

కబీరు:—జనకా! నిన్ను నన్ను జగత్తు నంతయు పోషింపను విశ్వంభరుఁడు రామచంద్రుఁ డుండ లేదా?

( అనుబంధము 9. )

నాయనా? మన యుదరముల కన్న మెందున్నదో యని వెదక వలయునా?

వృత్తగీతము.

1. దానె దానెపె లిఖాజి బాబా ఖానేవాలానాం।
దేనేవాలా ఖానేవాలా దేఖ్నేవాలా రాజారాం॥

2, కాహెంకుఫికరతు కర్తారె బాబా సాహేబపర్ వరసాహీరాం।
దేహాదు ఖాతా దేహాసు ఖాతా దిల్ ఖులగాతా రాజారాం॥

తమాల్:—కబీరా! అన్నమునకుఁ బట్టకు మాత్రమేనా నాకు విచార ముండునది? నీకుఁ బెండ్లిఁ జేయవలయును. కుటుంబము వృద్ధిఁ బొందవలయును. ఇవన్నియు నెట్లుకావలయునురా?

కబీరు:—జనకా! నాకుఁ బెండ్లి యెందుకు?

తమాల్:—కబీరా? నే నెందుకు బెండ్లిఁ జేసుకొంటినో నీవు నందునకే చేసుకొనవలయును. నీకు వివాహమాడు కోరిక లేదాయేమి?

కబీరు:—తండ్రీ! ఆ రాముఁ డియ్యనిదాని నొక్కటిని నేను కోరువాఁడను కాను.

( అనుబంధము 10 )

తమాల్:—కబీరా! రాముఁ డిచ్చునది పుచ్చుకొందు ననెదవు. అంతయు రాముఁడే యనెదవు. నేనును రాముఁడనే కదా!

కబీరు:—జనకా! నేను అనుమాటను మఱచితి వేని నీవు రాముడ వే-

తమాల్:—కుమారా! ఇట్టి వెఱ్ఱి మాటలను నీవు మొదట మఱచి పొమ్ము.

కబీరు:—జనకా! నేను వెఱ్ఱి పలుకుల నాడు వాడనా?

"బందా ఖుదా హైతో నహీ-ఖుద్ హై ఖుదా - బందా నహీ।
మై మైక హస్తోతూ తూనహీ-తే రేకుతూ సంర్ఘూనహీ।
తుంతుంక హస్తో మై మైనహీ-మెతూనహీంతూ మైనహీ।
గుల్ గుల్ నహీ బోబోనహీ బోగుల్ నహీ గుల్ బోనహీ॥

తమాల్:—కబీరా! నీవిట్టి వెఱ్ఱికూతలఁ గూయుచు వీధులలో తిరిగితి వేని నీవు పిచ్చివాఁడవని జాల ఱువ్వెదరు. నీ గాయముల మాన్పను వైద్యునకు నే నెక్కడనుండి ద్రవ్యము తేవలయును? నీ విట్లు రామరామ యనుచు నెగురులాడు చుండిన కడుపులు నిండవు. నీవు ప్రాలుమాలి నూలు వడుకకున్న నేను నేయుచుండు చీరకు నూలు చాలదు. చీర సిద్ధముకాక పోయినట్లయిన నందఱి కడుపులు కాలును. నీ మనసు.

(అని బిరబిరఁబోవును)

కబీరు:—(పాడును) రామధ్యానము—మాండ్

(మొరె) రామచందర ప్రేమబంధుర శ్యామసుందరరాం।
రాజకువరరాం-కరీ-రాజవరదరాం-రావణా సుర
సంహరరాం -రామా- శుభనామా-రిపుభీమా-
నఘామా!॥

(పాడుచు వడుకుచు మఱల చాలించి ధ్యానపరవశుఁడై కూర్చుండును)

(ప్రవేశము రాముఁడు బాలకుఁడై)

రాముఁడు — (అనుబంధము 11)

(గాట్నము పడికి నూలు రాశిగ వేసి నిష్క్రమించును)

ప్రవేశము తమాల్ - హాలీంబీతో వాదించుచు (చేత వస్త్రము నిడుకొని)

తమాల్ } (అనుబంధము 12)
హాలీంబీ }

హాలీం:—నాథా! ఈ వస్త్రమును మనమొక గడియ యింటియం దుంచు కొంటిమేని ప్రమాదమగును.

తమాల్:—మన మేమిచౌర్యముఁ జేసితిమని నీ కింత భయము కలిగినది?

హాలీం:—నాథా! చౌర్యమొనరించిన వారి కేమియు భయముండదు. మనబోటివారికే యెంతయు భయమైయుండును.

తమాల్:—హాలీం! ఇది యేటి పిచ్చితనము? పట్టపగలు మన యింటి యందె, మనముగ్గమునందె యిట్టి యమూల్య వస్త్రము చిక్కియుండగ, భయమెందుసకు?

హాలీం—నాథా! మనకుమారుని చర్యలవలన నీ యూరి వారలు కొందఱు కంటు వహించి కబీరునకు హాని గలిగింపను యుక్తులను బన్నుచున్నారు. కబీరునిఁ గాంచిన మహమ్మదీయులు ద్వేషించెదరు. హిందువులు విద్వేషించెదరు. కావున, పగవాఁడెవ్వఁడో రాజగృహమునుండి యీవస్త్రమును దొంగలించి తెచ్చి పగలే మనయింట వైచి కబీరుఁడు చోరుఁడని రాజభటులకు వానినిబట్టి యియ్యనున్నాఁడు. నీ వీ వస్త్రము నిప్పుడు తీసుకొనిపోయి తానాయం దప్పగింపుము. పొమ్ము. తడయకుము.

తమాల్:—కాంతా! ఆతురమెందుకు? కబీరుని యడుగుదము. వాఁ డేమనునో చూతము.

హాలీం:—అడుగుము పొమ్ము.

తమాల్:—(కబీరుని సమీపించి, రాట్నము ప్రక్కన రాశిగఁ బడి యున్న నూలు చూచి, త్వరగతితో హాలీంను పిలచును) హాలీం! హాలీం!! ఇటురమ్ము! రమ్ము!! (అని వేగిరపాటునఁ బిలచును.)

హాలీం:—(పరువిడి భయమున) నాథా! కుమారున కేమైనది?

తమాల్:—కుమారున కేమియు కాలేదు. నీ తిక్క యంతయు దీఱ నున్నది. వచ్చిచూడుము.

హాలీం:—(సమీపించును)

తమాల్:—(ఆనందమున) హాలీం! నీ కన్నులను జక్కఁగ నులుము కొనుము.

హాలీం:—అది యేమి చెప్పరాదా?

తమాల్:—చెప్పున దేమున్నది? నూలకుప్ప చూడుము.

త్వరితగతి వృత్తగీత- రాగము- యదుకుల కాంభోది

1. చూడవే కాంతా యీ - చోట నూలరాశిని
వేడుకార నెగరవే - వేగఁ జూచి దీనిని
రా వేకాంతా - వేవే చెంత
రా వేభ్రాంతా - పోయెఁ చింత॥

2. ఇంతి వస్త్రచరితకే—యెంత భీతిఁ గాంచితె
ఇంత గొప్ప నూలకుప్ప—కేమి భ్రాంతి నెంచెదో?:

హాలీం;—(చూచి విస్మయ సంతోషములతో) నాథా! పోయెను భీతి; కలిగెనుప్రీతి. ఇదియే దైవభక్తి స్థితి.

తమాల్:—హాలీం! నీ భీతి- నాప్రీతి-నీ భక్తి-నాస్థితి- యేమియుఁ జూడక యీ కబీరుఁ డింకను నిద్రించుచున్నాఁడే? వీని సంగతి యేమి?

హాలీం:—నాథా! మనకుఁ బ్రశాంతిఁ గలిగించిన కబీరుని శాంతి యిది.

తమాల్:—కబీరునిది. శాంతియైన నింకమీఁద మనరాట్నము లకు మగ్గములకు "ఓంశాంతిశ్శాంతి" (అని కబీరుని హెచ్చరింప) ఓరీ! కబీరా! నీ నిద్ర చాలు నింక లేవుము

కబీరు:—(హెచ్చరిల్లి) జనకా! కోపగింపకుము. ఈ మైమఱపు నన్ను మీఱి వచ్చుచున్నది.

తమాల్:—కబీరా! నే నింకఁ గనలను. ఏమియు ననను. రాట్న ములను మగ్గములను దానము చేసెదను.

కబీరు:—నాయనా! నా పైన నింతేల కోపము? దానము జేయువాఁడు సంతాప పడకుండ సంతోషముగఁ జేయుము. నేను సమ్మతించెదను.

తమాల్:—కుమారా! నేను సంతాప పడెదనో సంతోష పడెద నో యీ వస్త్రమును, నా నూలరాశినిఁ దిలకించి నీవే చెప్పుము. (అని వస్త్రమును నూలకుప్పను చూపును)

కబీరు:— (వాటినిఁ జూచి రామస్మరణ చిత్తుఁడై) జనకా! ఈఁ వస్త్రము లెవరు నేసిరి? ఈ నూలు నెవరు వడికిరి?

హాలీం:—కుమారా! మేము నేయలేదు, వడుక లేదు. నీకే తెలుసును.

కబీరు:—(పాడును వెనుకటి మాండు ననుసరించి)

బాబా! తుమారా కారణ-రామ జికితన-రహాను, కీ అపనా।
రహామకీ అపన-తేరా రక్షకభీ బనా॥
ధ్యానో-దానవ భంజన తాపసరంజన-ధర్మ నిరంజనతు।
ధర్మనిరంజనతు-తేరా-కర్మ విదారనతు॥

రామా! భక్త పాలన నేమా! ఇంతటికార్యము నీ వొనర్ప వలయునని నేను సంకల్పింప లేదే? నీ వస్త్రము తోడను నీ నూలు తోడను మాకుక్షులను భరింప నెంచితివా? నీ భజన మా కడుపులు నిండవా? (నూల నెత్తిచూపి) ఈ నూలు మాకు వలదు. (అని వస్త్రము నంటబోవఁగ)

తమాల్:—హా! కబీరా! నూలు తోడనే చాలింపుము నీ వైరాగ్యము. ఈ వస్త్రము వఱకు సాగింపకుము. ఇది నా వస్త్రము. నేను నీకుఁ జేయునది జనకాజ్ఞ-

కబీర:—జనకా! నీ యాజ్ఞయేది?

తమాల్.—కబీరా! ఈ వస్త్రము నంగడి వీధికిఁ గొని పోయి విక్రయించి, వచ్చిన ద్రవ్యమును నాకుఁ దెచ్చి యియ్య వలయును.

కబీరు:—తండ్రీ! ఈ కార్యము నీ వేల యొనర్పరాదు?

తమాల్:—ఇప్పుడు నాకుఁ గలిగిన సంతోషమునకు వస్త్ర మేదియునా చేతఁ గాని యొంటి మీఁదఁ గాని నిలువదు- నీ వే దీనిని విక్రయింప వలయును.

కబీరు:—నాయనా! ఇది నీది కాదే?

తమాల్.—నా మగ్గమున నుండి నా చేతికి వచ్చినది నాదే యగును. కబీరా! నాతో నీవు వేదాంత స్వర్గవాదము

జేయకుము. జనకాజ్ఞను బాలించిన రామునకు నీవు నిజముగు భక్తుఁడవై యుండిన నీ జనకాజ్ఞను నీవు పాలింపుము.

కబీరు:—నే నేమి యంగడి వీధికి నేగెదను. ఈ వస్త్రము నెవ్వరును గొనక పోయిన నెట్లు?

తమాల్:—ఎట్లా? దీనిని నీవు వెనుకకుఁ దెచ్చితివేని నీ తల్లిని వెంటఁ గట్టుకొని పాడుబావిలో దుమికి మే మిద్దఱముఁ జచ్చెదము. చెప్పవలసినది చెప్పితిని. ఏమైనను చేయుము. (హలీమును చూచి) హలీం! కొడుకని వీనితో నీ వింక వేఱుమాటాడక నోరు మూసుకొని యూరక రమ్ము.

(అని హలీం చెయ్యి పట్టియీడ్చును. ఇద్దఱు నిష్క్రమింతురు.)

కబీరు.—దశరథరాజాజ్ఞను పరిపాలించిన దాశరథీ! నా పితరుని యాజ్ఞచే నిన్ను నీకు విక్రయించుటకై వెడలుచున్నాఁడను. నా జనకుఁడు సంపద నాశించి యజ్ఞానుఁడై యున్నాఁడు. వాని నెట్లు శిక్షించి రక్షించెదవో నీకే తెలుసును. ఈ నూలును నా పొరుగున నుండు బీద సోదరున కిచ్చెదను. తండ్రీ! నీవు సంపద నాశింపుచు నెంత వెఱ్ఱివై యున్నాఁడవు?

బైత్॥ సంపత్ కామస్త్ చఢే భూత్తే హై దైవ్ స్మరణ
ఆపత్ మస్తక్ చఢే పాతేహాయి దుర్ మరణ॥

పాట (అనుబంధము. 13)

(వస్త్రము చేకొని పాడుచు నిష్క్రమించును.)

శ్రీ

# "రాంకబీర్" నాటకము

## ద్వితీయాంకము; ప్రథమరంగము.

---

(వీధిలో గోరక్షణ సభ వార్షికోత్సవము.)

[గోరక్షణ సభ్యులు ఒక గోవు నలంకరించి యుత్సవము నొనర్చుచు ప్రవేశింతురు. మేళ తాళములు భజన పోవుచుండగ ప్రవేశము షేర్ ఖాన్ రాజభటుఁడు]

రాజభటుఁడు:—అయ్యలారా! నిలువుఁడు (అని యుత్సవము నిలిపి) మీరెచ్చటికిఁ బోవుచున్నారు?

ద్వారకదాసు:—అయ్యా! నేఁడు మా గోరక్షణ సభ యొక్క వర్షవర్ధంతి. మా గోవు నలంకరించి యుత్సవముఁ జేయుచున్నాము.

రాజభటుఁడు:—ఈ యా వెవ్వరిది?

నందదాసు:—(ముందుకువచ్చి) అయ్యా! ఈ గోవు నాది.

రాజభటుఁడు:—నీ పేరు నందదాసా?

నందదాసు.—అవును.

రాజభటుఁడు:—అయ్యా! ఈ యావును నీ వీ షేర్ ఖాన్ సాహేబున కమ్మినావు కదా?

నందదాసు:—అమ్మితిని. కాని పైకము నితఁ డియ్యలేదు. దీనిని గోరక్షణ సభవారి కిచ్చితిని.

రాజభటుఁడు:—ఇదిగో! నీ పైకముఁ గొనుము. (అని పైకమియ్యఁ బోవును)

నందదాసు:—నా కీ పైకము వలదు. నాయావును నే నియ్యను.

రాజభటుఁడు:—(షేర్ ఖానుతో) షేర్ ఖాన్! నీ వేమందువు?

షేర్ ఖాన్:— నే నీ యావును వదలను. కొత్వాలుగారి యుత్తరువు ప్రకారము నాయావును నాకుఁ బట్టి యిమ్ము. లేక కొత్వాలు దగ్గఱకుఁ బట్టుకొని పొమ్ము.

నందదాసు:—సాహేబ్! ఇది నీ యావా? ఇట్లనే డబ్బు నియ్యక వట్టిమాటలతోనే యెందఱి కొంపలు కాల్చినాఁడవయ్యా?

రాజభటుఁడు:—నందదాసు! ఆవు నమ్మితినని యొప్పుకొంటివి. కావున నీ యావును మాకు నప్పగింపకున్న విధిలేదు.

ద్వారకదాసు.—అయ్యా? నీ రాజచట్టము నీ న్యాయశాస్త్ర వాదమున కిది తఱికాదు. మా యుత్సవము ముగియ నిమ్ము. పిదప మాట్లాడుదము. ఎవ్వరి యావు వారిదే యగును.

షేర్ ఖాన్:—ఇప్పుడే నాయావును నేను తోలుకొని పోయెదను. విడువను. (అని యావును పట్టఁ బోవును)

ద్వారకదాసు:—సాహెబ్! భద్రము. ఈ గోవును తాకితివేనిఁ నీ చేయి నీ కుండదు.

షేర్ ఖాన్.—అట్లనా! (అని మదమున తగవునకు సిద్ధపడును.)

(పెనఁగు లాట జరుగును.)

ప్రవేశము కబీరు

కబీరు:— (అనుబంధము. 14)

అందఱు.—(కబీరునకు నమస్కరింతురు.)

కబీరు:—(షేర్ ఖానుతో) భాయి! ఆవునుపట్టి వీరి యుత్సవము నేల భంగ పఱచెదవు?

షేర్ ఖాన్.—పీర్ సాహేబ్! ఈ యావునాది. ఈ యుత్సవమునకు దీని నేనియ్యను. వీరు వ్యర్థముగ నాతో కలహముఁ జేయు చున్నారు.

నందదాసు:—యోగీంద్రా! ఈ యావు నాది.

ద్వారకదాసు:—యోగీంద్రా! ఆవుయొక్క యజమానుఁడెవఁడైనఁగానిండు. ఈ గోవును దైవమని పూజించి మేము కావించెడి యుత్సవము నితఁడడ్డగించునది పాడి యగునా?

కబీరు:—(షేర్ ఖానుతో) భాయి! గోవుయొక్క పూజను దైవపూజగాఁ జేయు వారి యానందము నేలఁ బోఁ గొట్టెదవు?

షేర్ ఖాఁ:—పీర్ సాహేబ్! వీరియానంద మునకై నామోక్ష సాఖ్యము నెట్లుపోఁగొట్టుకొన వలయును?

కబీరు:—భాయి! నీ కెట్లు మోక్షము కలుగ నున్నది?

షేర్ ఖాఁ:—పీర్సాహేబ్! రేపు మన పండుగ "బక్రీద్" కదా?

కబీరు:—పండుగయైన నావుతో నేమి యక్కఱ?

షేర్ ఖాఁ:—ఆవును అల్లాకు కుర్బానీచేసి కోసి దాని మాంసమును బీదలకుఁ బంచి పెట్టెదను.

కబీరు:—దీని వలన నేమి ప్రయోజనము?

షేర్ ఖాఁ:—మీకుఁ దెలియదా?

కబీరు:—భాయి! తెలియకనే యడిగెదను.

షేర్ ఖాఁ.—మోక్ష సాఖ్యంబగు జన్నత్ నకు నేను పోయెదను.

కబీరు:—భాయి! జన్నత్ అనిన నేదియో యది యెట్లుండునో యా విచార మట్లుండనిమ్ము. జన్నత్ యున్నది యనుకొందము. మానవుఁడు జన్నత్ కు పోవుటకు గోవులను జంపు కార్యముతప్ప మఱేమియు మంచి కార్యము లేదా?

షేర్:—పీర్ సాహేబ్! జన్నత్ కుఁ బోవుట కీలాటి సత్కార్యము లెన్నియో కలవు.

కబీరు:—భాయి! సత్కార్యమనఁగా నెట్టి కార్యమో నీవు చెప్పుము.

షే. గా:—పీర్ సాహెబ్! దేవునికి సమ్మతమును, దేశమునకు క్షేమమును కలిగించునట్టి కార్యము లన్నియు సత్కార్యము లగును.

కబీరు—భాయి! దైవ సమ్మతముఁ దెలిసికొనుటకు దేవునితో మనము మాట్లాడ లేముకదా? అది యుండనిమ్ము. గోవులఁ జంపునట్టి కార్యము దేశక్షేమ కార్యమగునా?

షే. గా.— ఎందుకు కాదు?

కబీరు—ఇట్లుగుము. చెప్పెదను వినుము. మన కన్నుల కగోచరుఁడైన బ్రహ్మాండమునకు నాయకుండగు భగవంతుఁడు తాను సృష్టించిన మనుష్యులను పోషించుటకుగాను ప్రత్యేకమైన తల్లుల నిద్దఱిని నిర్ణయించి యున్నాఁడు. మొదటిది కన్నతల్లి. రెండవది గోమాత. కన్నతల్లికి సహితము గోమాత పోషకురాలగును. వేయేల? మానవకోటి కంతయు గోమాతయే పోషకురాలగును. ఏలనన్న మానవుల జీవనంబున కాహారమును, ఆహారమునకు భూమిపంటలును, భూమిపంటలకు సేద్యంబును, సేద్యంబున కెద్దులును, ఎద్దులకు గోవులు నవశ్యకములగును. అందుచేత హిందువులని కాదు, మహమ్మదీయు లనికాదు, మానవులందఱును గోవులను సంరక్షణచేయుట వారికిఁ దప్పని ధర్మంబగును. మనము గోవులను క్షయింపఁ జేసితిమేని, ప్రజా సౌఖ్య సామర్థ్యంబులు క్షయించి, దేశమే నాశనమైపోవును. కావున గోవును జంపునట్టి కార్యము కన్నతల్లిని జంపునట్టి ఘాతుక కృత్యంబగును.

గో, యను నామము మన భూమాతకుఁ గలిగి యున్నది. హిందువుల యొక్కయు మహమ్మదీయుల యొ

క్కయు పూర్వీకులకుఁ దెలిసియుండిన కారణంబున, మహ మ్మదీయ మౌల్వీలును, హిందూ పండితులును గా యను పేరు మిక్కిలి పవిత్రమైన తల్లి పేరని భావించి, యూం వున కావేరునే పెట్టి యాపుణ్య పురుషులు గోశబ్దమునే చంప కుండఁ గాపాడి యుండఁగా, వారి యొక్క సంతతి వారగు మనము గోవును జంపునట్టి కృత్యము మాతృ హత్య యగునని వచించుట కిసుమంతైన సందేహము కలదా? లేదు. లేదు. ఈ కార్యము దైవ నిషిద్ధమై కల్మష బద్ధమై ధర్మ విరుద్ధమై, యధర్మ ప్రబుద్ధమై వర్ధిల్లి, మనశౌర్యబల్యము ప్రసిద్ధమై, యైకమత్యము విదగ్ధమై, ప్రజాసౌఖ్యము నిరుద్ధమై, స్వాతంత్ర్యము విచ్ఛేదమై, తుదకు మనకు నాజన్మ పరసేవాముద్రయే సిద్ధించును.

సీ॥ పావనంబగు గోవు ప్రత్యక్ష భూదేవి
మానవకోటికి మాతృసమము
పాపలన్ బెద్దలన్ బాపులన్ బుడ్యులన్
ప్రేమించి పాలిచ్చి పెంచు జనని
ఎన్నఁ బెయ్యల నేపు నొందఁగఁ జేసి
భూమి, పంటల నెంతొ పొదలఁ జూపి
దుర్భిక్ష పీడలన్ దూరంబు గావించి
క్షితి పైనఁ బ్రజలకు క్షేమ మొసఁగు॥

గీ॥ ఇట్టి ప్రాణిపై గనికరం బింత లేక
కలుష కార్య మొనరింపఁ దలఁకు లేక
తల్లిఁ బోలునే యిదియంచుఁ దలఁపు లేక।
గొంతు బిగబట్టి కోతురే గోవు నకట!!

మూర్ఖతనంబున దేవునికి గోవును బలి యిచ్చునది, కన్న

తండ్రికిఁ గన్న తల్లిని బలియిచ్చు ఘోరకృత్యము కాదా? భాయి! నీకుఁ బ్రత్యేకంబగు క్షేమము లేక, నీ సోదరునకు నొప్పియు దేశమునకు హానియుఁ గలిగించునట్టి పనిని చేసి నేమి తీఱవలయుననునంతటి చలము నీ కెందుకు? వీరి యుత్సవమున కభ్యంతర మొనర్పక దైనమునకుఁ బ్రీతియు, నీ భ్రాతలకు సంతోషమునుఁ గలిగింప రాదా?

షే. గా.—ఠీక్ సాహేబ్! మీ వాక్యములను నేను వినునప్పుడు గోవులను జంపు కార్యము హరాం పనియని నామనస్సున కేమొ తోచెను. మీరు మాటలు నిలిపితిరి. నాకుఁ బుట్టిన బుద్ధి కూడ నిలిచిపోయెను. మాయొక్క రివాజ్, మా దీన్, మా ఖురాన్, నాకుజ్ఞాపకమునకు వచ్చి యీ యావును విడువక పట్టుకొని పొమ్మని గట్టిగఁ జెప్పుచున్నవి. నే నేమి చేతును. మీరు వృథా యాసముఁ జెందితిరి. నే నీయావును విడువను. (అని పట్టుకొనును)

ద్వారకదాసు —సాహెబ్, ఖబర్దార్. మా తల్లిని రక్షించి యెల్లు ఈ యావును నీ చేతులఁ బడనియ్యకఁ గాపాడెదము. నా ప్రాణముల నైన నిచ్చెదను కాని యీ గోవు నియ్యము.

షేఖ్‌గాన్.—పోవయ్యా! కాఫిర్! మహమ్మదీయునకు నీకు భయ మొందుదునా? (రాజభటునితో) అయ్యా! రాజభటా! ఈలను వారించుము. నీకు సహాయముగ భటులు రానిమ్ము; అప్పుడు నేను పట్టెదను (అని సిద్ధపడును).

కబీరు:—భాయి! ఏలాంటి కలహము లేకుండ వీరికిఁ జెప్పి యీ యావును నీకు నిప్పించెదను. దీనినిఁ బట్టుకొని పోవుటకు నీ చేత నగునా?

షేర్ ఖా:—పీర్ సాహెబ్! నాపేరే "షేర్" షేర్ అనఁగా పెద్ద పులి. ఎట్టి దుష్టమగు గోవు నైనను చెవులు పట్టి యీడ్చు కొని పోయెదను. ఇది యొంతటి పని?

కబీరు —భాయి! నీవు దీనినిఁ బట్టుకొని పోవక విడిచి పోయితి వేని నిన్నేమి చేయవలయును?

షేర్ ఖా.—పీర్ సాహెబ్ ఈ యావును నేను పట్టఁజాలక విడిచి పోతి నేని, యీ నాఁటినుండి బక్రీదులోఁ గోవులనుఁ జంపు చర్యలను నేను మానుదును. అదియును గాక నా మహ మ్మదీయ సోదరులకు నావలెనే కావించున ట్లుపదేశించెదను.

కబీరు—మంచిది (గోసభ వారితో) సోదరులారా! ఇతఁడు గో వునుఁ బట్టుకొని పోనిండు.

పాట (అనుబంధము 15)

మీ రేలాటి యభ్యంతరమును జేయక గోవును వదలి దూ రముగ నిలువుఁడు.

ద్వారక:—మోగీందా! మీ యానతికి మేము మారాడము.

(అని యందఱు గోవును విడిచి దూర మగుదురు.)

కబీరు:—భాయి! ఇఁక నీ యావునుఁ బట్టుకొని పొమ్ము.

షేర్ ఖా —బహుత్ అచ్ఛా! బిస్మిల్లా! మహమ్మద్ రసూల ల్లా! (అని ఖడ్గము సవరించుకొని యావు దగ్గఱకుఁ బోయి భయపడి యఱచి) అరే అల్లా! పెద్దపులి. (అని గడగడ వణఁకి కబీరునుజూచి) పీర్ సాహెబ్! ఏ బందాకు బచావ్ (అని కబీరు పాదములకు మ్రొక్కును.)

రాజభటు—(పరుగెత్తి పోవును)

ద్వారక —షేర్ సాబు. ఆవును నేనుపట్టి నీ కిచ్చెదను రమ్ము (అని పిలుచును.)

షేర్ ఖా:—(ఆవు వైపు చూచి బెదరిపడి) నకోరే బాబా (కబీరుతో) పీర్‌సాహెబ్! మేరాశిర్ పర్ హాత్ ధరో- మేరే కు యిస్ జాయ్‌సే హమారా ఘర్‌కు రవానా కర్కే- ముష్కు పర్ నరిష్ కరో.

(పులి యఱచిన ధ్వని వినవచ్చును)

షేర్ ఖా:—పీర్‌సాహెబ్! మై.మ గ్రా తాహుం. ఆఫ్‌కా కసం హై, మైనేయిఁ బాద్ హర్ గిజ్ షేర్ కానాం నహీ లేవుంగా. గౌకా ఛావ్ మే నహీ జావుంగా. మాఫ్ కరో —, మాఫ్‌కరో.

ద్వారక:—షేర్‌సాహెబ్!

షేర్ ఖా.—అరే బావ! మై షేర్ నహీ. గౌనహీ బైల్ నహీ, బకర్నహి కంబఖ్‌త్ "ఉల్లూంకాష్ఠ్రా" హుం. రే బాబా మేరా అమ్మా యాద్ ఆరహీ. మర్నేకా పేష్తర్ మాతా కు దేఖ్ తాహుం రే బాబా. మేరేకు ఘర్ పహుఁచావ్. (అని యేడ్పుతో) పీర్‌సాహెబ్! రహం కరో.

కబీరు:—(గోరక్షకునితో) సోదరా! ఇతఁడు మిగుల భీతిఁ జెంది యున్నాఁడు. వీనిని యిల్లుఁ జేర్పుము.

ద్వారక:—చిత్తము. (అని షేర్‌ఖానునిఁ గొనిపోవును.)

కబీరు·—సోదరులారా! మీ గోమాత యొక్క యుత్సవమును జరుపుఁడు.

ద్వారక:—స్వామీ! తాము దయచేయ వేడెదము.

కబీరు:—రాముని చిత్తము.

ద్వారక:—సోదరులారా:—మంగళ వాద్యముఁ గావింపుచుఁ బయనముఁ గందు.

అందఱు.— ఉత్సవమును వదుపును పాడుదురు.)

(అనుబంధము 16)

(పాడుచు నిష్క్రమింతురు)

## ద్వితీయాంకము — ద్వితీయ రంగము.

---

అంగడివీధి

ప్రవేశము — కబీరు — వస్త్రముతో

(అనుబంధము 17)

కబీరు:—(పాడుచు నొక దుకాణము నొద్ద) సోదరులారా! వణిజులారా! ఈ వస్త్రమును నేను విక్రయించెదను. మనసు గలవారు దీనినిఁ గొనవచ్చును.

(ప్రవేశము — గోపీనాథ్ — మొదలగు వర్తకులు)

గోపీనాథ్:—(వస్త్రమును జూచి) స్వామీ! ఈ వస్త్రమును తండ్రిగారు నేసిరా? లేక మీరే నేసితిరా? ఇది మీ యింటిదేనా?

కబీరు:—సోదరా! నా యిల్లేది? నీ యిల్లేది? వస్త్రమును నేయువాఁ డెవ్వఁడు. యజమానుఁ డెవ్వఁడు?

(అనుబంధము 18)

మనోహరలాల్—(గోపీనాథ్ తో) అన్నా! ఈ వస్త్రమును కబీరుగా రమ్మెదరా? దీనిని జేతికిఁ దీసికొని చూడవచ్చునా?

జ్వాలాప్రసాద్:—మనోహరా? ఆ వస్త్రమును గంటఁ జూచినఁ జాలదా? చేతికేల నందుకొన వలయును?

మనో:—ప్రసాద్! తాకిన నేమగును? బాగుగ పరీక్షించెదను.

బిష్వంబర్:—మనోహరా! నీ యిల్లు, వాకిలి, సర్వస్వముఁ బోఁగొట్టుకొనునట్టి యభిలాష నీ కుండెనేని, యీ వస్త్రమును

దాఁకుము. నేను మాత్రము దాని నంటను. ఇట్లనే కన్నులు మూసుకొని నేను చేయవలసిన సవాలును జేసెదను.

మనో:—బిష్వంబరా! నీవు మా కన్నులను మూసి యీ వస్త్రమును దక్కించుకొన వలయునని యున్నాఁడవని నాకుఁ దెలుసును. ఇదిగో నా సవాలును బ్రారంభించెదను (అని కబీరుతో) స్వామీ! ఈ వస్త్రమునకు నేను వెయ్యి రూప్యముల నిచ్చెదను.

గోపీ:—స్వామీ! నా సవాలు పది వేలు.

మనో:—నా సవాలు ఒక లక్ష.

దామో:—నా సవాలు పది లక్షలు.

జ్వాలా:—నా సవాలు ఒక కోటి.

మనో.—అయిదు కోట్లు.

బిష్వం·—మనోహరా! నీ సవాలు తీఱెనా? లేక, యింక నేమైనఁ బలుకఁ గలవా?

మనో.—ఆరు కోట్లు.

బిష్వం:—ఇంక.

మనో:—ఏఁడు.

బిష్వం:—నీవే యేడ్వుము. నే నేడ్చువాఁడను గాను.

మనో:—అట్లనా? పది కోట్లు.

బిష్వం:—ఇంక

జ్వాలా:—ఇంకేమున్న దయ్యా, బంక; ఏడ్పువాఁ డేడ్చినాఁడు. నవ్వు వాఁడవు నీ వెంత నవ్వెదవో నవ్వుము. చూచెదము.

బిష్వం:—(కబీరునకు నమస్కరించి) స్వామీ! ఇది దేవలోకపు వస్త్ర మగునే కాని, భూలోకంబున మానవులు చేతితో

నేసిన వస్త్రము కాదు. మీవారు తెలివిలేక దీనికి వెలను గట్టి నెంచి బేరమాడిరి. ఈ వారణాసి రాజ్య మంతయు నొసఁగిన నీ వస్త్రము లభించునది కాదు. దీనినిఁ దీసికొన్ని వక్కాణించుకొను వారు మీ బోంటి మహాత్ములగుదురేకాని సామాన్యులు దీనిని జేతనంటఁ జాలరు. యోగీంద్రా! నన్ను బీస్‌కరోడ్ బిష్వంబర్ దాసని పిలతురు. ఈ వస్త్రముతోడ మీరును మీ కుటుంబము వారును నాయింటికి విచ్చేసి నా సర్వస్వమునుఁ గైకొనుఁడు. నేనును నావారును మీకు దాసులమై మీ రిచ్చిన ప్రసాదమును భుజించి పడి యుండెదము.

ప్రవేశము—నిత్యానందబావా

(రాముఁడు వృద్ధ బ్రాహ్మణ వేషంబున)

నిత్యానంద:—అయ్యలారా! ఈ ముసలివాఁడు కూఁడు లేక బట్ట లేక సంకట పడుచుండి, మీ లక్షలు కోట్లువిని గడగడ వడఁకు పుట్టి యీ వస్త్రము మీఁదఁ గన్ను వేసి యున్నాఁడు (కబీరుతో) అయ్యా! యోగీశ్వరా! ఈ ముసలి జోగికి నీ వస్త్రము నిచ్చి నీ యింటికిఁ బిలుచుకొని పోయి, పిడికె డన్నముఁ బెట్టి కాపాడెదవా?

కబీరు:—(ఆనందముగ) స్వామీ! ఇది నా వస్త్రము కాదు. మీ యది. నారామునిది. నా రాముఁడే యిది. (అని వృద్ధుని పైనఁ గప్పి స్తుతించును)

(అనుబంధము 19)

స్వామీ! ఈ దీనుని గుడిసెకు దయచేయుఁడు. మీ యన్నము సిద్ధముగ నున్నది.

(అని పిలుచుక పోవుచుండ)

బిష్వంబర్:—(వృద్ధునితో) స్వామీ! మీరు వృద్ధులు. బడలి యున్నారు. కబీరు గారి యిల్లు దూరముగ నున్నది. రాత్రియైనది. మీ యాహారము కొఱకు, దవ్వుగఁ బోవు పని యాస మెందుకు? ఎదుటి గృహంబున నా గురువులు రామదీక్షితు లున్నారు. దయచేయుఁడు పోవుదము. ఇచ్చట నొక్కరి కాహార మిడలేనివా రున్నారనియా తాము శ్రమపడ వలయును?

నిత్యానంద:—అయ్యా! నే నొక్కఁడనై యున్నను, నాది దండి కుటుంబ మయ్యా-ఈ ముదుసలికిఁ జీమల బారులుఁ బోలె పిల్ల లున్నారు. వారు గడుపుల నిండుగ నాహారము లేక యంగలార్పు చున్నారు. మీకు నంతటి ధర్మబుద్ధి యుండున ట్లగుచున, వారికి నాహారము నొసంగుఁడు. నేను మాత్ర మీ యోగీశ్వరుని వెంట నితని యింటికే పోయెదను.

(అని కబీరునిఁ దోడ్కొని పయన మగును)

కబీరు
నిత్యానంద } ఇద్దఱు నడచుచుండ

కుశల:—(లోపలినుండి-యార్తయై "రామా" యనును.)

నిత్యానంద:—(వినిన ట్లభినయించి) కబీరా? వింటివా? ఎవ్వరో "రామా" యని దీనారావ మొనరించు చున్నారు. ఈ ముసలి వాని చెవుల "రామ" యను శబ్దము పడెనేని, యాకలి యాయాసము శమించును. వారెవ్వరో యా వైపునకుఁ బోయి చూతము రమ్ము.

(అని యిద్దఱు నిష్క్రమింతురు)

## ద్వితీయాంకము—తృతీయ రంగము.

---

కుశల:—(ఒక బావియొద్ద నిలుచుండి)

సీ॥ శ్రీరామ నినునమ్మి గారాము నను గొల్చి
పోరామి గను నన్నుఁ బ్రోవ రార॥
రారాజ వర తేజ రారాపు నే గంటి
కారుణ్య మొప్పారఁ గావరార॥
అరవింద లోచనా! అపనిందఁ గని కుంది
యెదఁ జెంది వగచు నన్నేల రార॥
వైదేహి రమణ నీ పాదంబె శరణంబు
వేదన నెడబాపి పెనుప రార॥

గీ॥ బాలఁ బాలింప సురలోక-పాల రార।
దీనఁ బోషింప మునిజనా-ధీన రార।
ఆర్త భరియింప నానంద-మూర్తి రార।
పతితఁ గాపాడఁ బుడుహూత-ప్రణుత రార॥

పాట. (అనుబంధము 20)

రామచంద్రా! నిన్ను శరణుఁ జెంది నాదేహమును నీచరణములకు నర్పించు దానను. రామా! రక్షింపుము. (అని బావిలోనికిఁ దుముకుటకు సిద్ధమగును)

(ప్రవేశము—నిత్యానంద—కబీరు)

నిత్యానంద:—కుమారీ! తాళుము. తాళుము. నిన్ను రక్షించువాఁడా బావిలో లేఁడు. ఇక్కడ నున్నాఁడు రమ్ము.

కుశల:—(వెనుకకుఁ దిరిగి చూచి) నన్ను వారించి పిలుచువా రెవ్వరు?

కబీరు:—అమ్మా! నీ భర్త.

కుశల:—అయ్యా! నేను గన్యనే? నాకు భర్త యెవ్వఁడు?

కబీరు:—అమ్మా! జగద్భర్త.

కుశల:—(వినయంబున నరుదెంచి, వృద్ధునకు నమస్కరించును)

నిత్యానంద:—కుమారీ! నీ దృఢంబగు ధ్యానమునుండి నిన్ను మేల్కొలిపి రమ్మని పిలచి నీకు శ్రమ యిచ్చినందున కేమి కోరెదవో కోరుము.

కుశల:—స్వామీ! మీ యాశీర్వాదమే నాకుఁ జాలును.

నిత్యా:—దానినే యిచ్చెదను కొనుము. "శీఘ్రమేవ వివాహప్రాప్తి రస్తు" (అని దీవించును)

కుశల:—స్వామీ! మీ యాశీర్వాదము వ్యర్థము గాదా?

నిత్యా:—ఎందుకు వ్యర్థ మగును?

కుశల:—నాకు వివాహము కాదు.

నిత్యా:—ఎందుకు కాదు?

కుశల:—దేవా? నా కథ వినుఁడు. ఈ పురమున మిగుల ధనవంతుఁడై యుండిన సత్యానంద లాలు బేహారికి, విషయానందుఁడను పుత్రుఁడును, నేనును జనించితిమి. తల్లి యాజ్ఞచే విద్య నభ్యసించుచున్న నా చిన్న తనంబుననే నా పితరులు గతించిరి. నా సోదరుని చెడు జాడనుఁ బరికించి నా తండ్రి తన సర్వస్వము నాకుఁ జెందు నేర్పాటు గావించి యుండెను. విద్య నభ్యసించు చుండిన నేను వివాహము కాక మునుపే రజస్వల నైతిని. నా యన్న విషయా నందుఁడు నన్నుఁ

కులభ్రష్టఁగా నిర్ధరించి గృహ భ్రష్టను జేసి యున్నాఁడు. నే నేకాంగినై బ్రహ్మచారిణిగఁ జరించుటకుఁ గాపురుషుల వంచనా గార్జన్యంబులకు భీతిల్లెదను. వివాహమునకు నా కు సమ్మత మగు నాథుఁడు లభించుట యరిది యగుటచేత నాత్మగౌరవము లేని బ్రతుకునకన్న నాత్మ హత్యయే యు క్తమని రామచంద్రుని నమ్మి ప్రాణత్యాగ మొనరింప సి ద్ధనై యున్నదానను. దేవా! ఇట్టి నాకు వివాహ మెట్లగును.

నిత్యా:—ఎట్లగునా? కుమారీ! నీదీక్ష యున్నట్లే యగును. ఊర డిల్లుము. (కబీరునితో) కబీరా! నేను తెలిసియో తెలియ కనో యీ కన్యామణికిఁ గల్యాణ మగునట్లు దీవించితిని. నాదీవన ఫలం బగునట్టి ప్రేమము నీ వీ కన్యయెడఁ బ్రస రింపుము.

కబీరు:—రాముని చిత్తము— (కుశలతో) కాంతామణీ! నీ వెట్టి పు రుషుని వరింప నెంచితివో చెప్పుము.

కుశల:—ఆర్యా! రామభక్తి కలిగి, భూతదయా సమరస భావం బులు సమకూడిన ధర్మాత్ముని నేను పరిణయింప నిర్ణయించి యున్నదానను.

కబీర:—మానినీ మణీ! నీవు బేహారికులపు కన్యకవు. నీవు నిర్ణయిం చిన గుణములుఁ గల పురుషుని యొక్క కులమును నీవు పరి కించెదవా లేదా?

కుశల:—పురుష పుంగవా! దేహాభిమానము లేని నాకుఁ గులమే లేదు. గుణము లేని కుల మెందుకు?

నిత్యా:—పుత్రీ! నిక్క మాడితివి. (కబీరునిఁజూపి) ఇతఁడు రామ భక్తుఁడు. నీవు నుడివిన గుణములు గల కబీరుఁ డితఁడు— ఇతనిని నీవు పెండ్లియాడ నొడంబడెదవా?

కుశల:— (సంబరముతో) స్వామీ! ఇతఁడు కబీరు మహాత్ముఁడా? దురిత చరిత నని దూరు గాంచిన నాయొక్క కరము నీ పురుష వరుఁడు పరిగ్రహించునా?

నిత్యా:— నందనా! ఇతనిని నీవు వేడితి వేని నీ సందియము బాసి పోవును.

కుశల:— క॥ శ్రీరాముని గరుణముచే
నితేయి కబీర నిన్ను నింపెస లార న్
గాఢాముసఁ బెండ్లాడఁగఁ
బోరామిని గాంచుదాన-బోవ్రము దీసన్ ॥

పాట. (అను బంధము 21.)

నిత్యా:— కబీరా! నీవు బ్రహ్మచర్యను గంటివి గదా? ఇక గృహస్థుఁడవు కావలయు ననియు, నీ కుశలా కన్యనే చేపట్ట వలయు ననియు నా కభిలాష కలదు. నీ వేమందువు?

కబీరు:— శా॥ స్వామీ రాముఁడు నీవెయుంచు మిగులన్
సంతోషిస్నై యుండఁగా
నీమాటన్ జవదాటి వేఱు పలుకుల్
నే నాడి కీడెంతునా?
ప్రేమం బెంతయొ డెందమందుఁ దనరన్
వేడ్కాధ నీ విచ్చు యీ
వామాగ్రిన్ హరిసత్వ మంచుఁ గొని నే
బాలింతు నా పత్నిగన్ ॥

(అని నమస్కరించును)

నిత్యా:— కుమారా! నేఁటి నుండి నీవు "రాంకబీ" రనియు యీ కుశలా దేవి ఖుషాల్ బీ యనియుఁ బరఁగుచు, మీ రిరువురు

ను లోక సంగ్రహ కార్యముల నొనరింపుఁడు. మీకు శుభ మగుఁ గాత.

పరివేశము — దేవతా పురుషులు పుష్ప హారములతో

పాట, ఆశీర్వాద గీతము (అనుబంధము 21 (a))

## ద్వితీయాంకము — చతుర్థ రంగము.

---

### తమాల్ యిల్లు

ప్రవేశము. — కబీరు — ఖుషాల్ బి — నిత్యానంద (వస్త్రము కప్పుకొని)

తమాల్:—(మొదట కబీరును మాత్రము చూచి) కబీరా? ఎంత ద్రవ్యముఁ దెచ్చితివి? (అని నిత్యానంద కుశలలను జూచి) వీ రెవ్వరురా? ఈ వ...స్త్ర...ము...

కబీరు:—బాబా! నిమ్మళింపుము. ఆతుర మెందుకు?

తమాల్:—(నిత్యానందుని మీఁద నున్న వస్త్రము నెగా దిగ చూచి గొణుఁగు చుండును.)

కబీరు:—అమ్మా! ఇటురమ్మా.

పరివేశము — హాలీంబీ.

హాలీం:—ఏమి నాయనా! పిలచితివి?

కబీరు:—అమ్మా? ఈ సత్పురుషులు మిగుల నాఁకలిఁ గొని యున్న వారు. వీరికి నాహారముఁ దొలుత నిమ్మా.

హాలీం:— (కుశలను జూచును)

నిత్యా:—హాలీం మాతా! ఈ చేడియ నీ కోడలు. ఈమె పేరు ఖుషాల్ బి.

ఖుషాల్:—(హాలీంకు మ్రొక్కును)

నిత్యా:—అమ్మా? నా కన్నము పెట్టుము.

హాలీం:—(కబీరునితో) కబీరా! కొయ్యఁ గూరనుఁ దినఁపించుటకు కామ ధేనువును దెచ్చితి వేమిరా? (నిత్యానందుతో) స్వామీ! మీరిచ్చిన యన్నమును మీరే భుజింపఁ గోరితిరా? మా పుణ్యము (ఖుషాలుతో) కోడలా! నీ మామకు నమస్కరించి వచ్చి లోన గదియం దుండు ఫలముల నీ పుణ్యపురుషుల కిచ్చి సత్కరింపుము.

ఖుషాల్:—(తమాల్ కు మ్రొక్కును)

తమాల్:—(నెత్తి నెత్తి కొట్టుకొనుచు, గోణగును)

ఖుషాల్:—(నిత్యానందునితో) స్వామీ! ఈ పీఠమునఁ గూర్చుండుఁడు. నేను బావికిఁ బోయి పరిశుద్ధ జలమును దెచ్చెదను.

నిత్యా:—కుమార్! ఆ బావి తప్పి వచ్చితివి. ఈ బావిలోఁ బడకుము. భద్రము.

ఖుషాల్—స్వామీ! సంసార సముద్రములోనే మీరు నన్నుఁ బడఁ ద్రోసి యుండగా బావికి నేను భయఁ పడుదునా? బావి నీళ్ళు నన్ను ముంచఁ గలవా?

నిత్యా:—కుమార్! నీ మామ యొక్క క్రోధ సముద్రములో మన విద్దఱును మునుఁగు నట్లున్నది. నాకు నాఁకలి మిక్కుటమైనది. యాహార మిడుదువు రమ్ము పోవుదము.

(నిత్యానంద — ఖుషాలులు — లోనికిఁ బోయెదరు)

తమాల్:—(భార్యతో) హాలీం! ఇటురమ్ము (అని హాలీంను వేరుగా ముందునకుఁ దెచ్చి) హాలీం! చూచితివా! ఆ ముసలి వాఁడు నా వస్త్రమును గప్పుకొని యుండునది? ఆ పిల్ల నీ

ముసలి జోగి తెచ్చి దానితోఁ గోడంట్రకముఁ జేయించునఁట. కూటికే యేడ్చు నాకుఁ గోడలొక్కటే తక్కువైయుండెను. ఆ ముదుకఁడు నా ముదితయుఁ గదిలోనికిఁ దిండికిఁ బోయిరి. నీవు పోయి వెలుపల నుండి గదికిఁ దాళము వేయుము. తర్వాత చేయవలసిన పని నేను జేసెదను. పొమ్ము— హెచ్చరికె— నా వస్త్రము భద్రము. తెలిసెనా?

హాలీం:— (నవ్వుకొనుచుఁ బోవును)

తమాల్:—(కబీరుని జెయ్యి పట్టి కోపముతోఁ బండ్లు కొఱుకుచు) కబీరా! ప్రొద్దునఁ బోయిన వాఁడవు సరి పొద్దుకు వచ్చినాఁడవు. అమ్మ మని యిచ్చిన నా వస్త్రము నా ముసలివాఁడు కప్పుకొని యున్నాఁడు. వెంట నొక పిల్లను దెచ్చియున్నాఁడు. నీ చేతు లుత్తవిగ నున్నవి. ఏమిరా, యీ కథ యంతా?

కబీరు:—జనకా! నీ విచ్చిన వస్త్రము నంగడి వీధి యందు విక్రయింపఁ జూపు చుంటిని. ఈ పుణ్య పురుషుఁడు వస్త్రము నిమ్మని యడిగెను. ఇచ్చితిని. ఆహారము నడిగెను. ఇంటికి రమ్మని తోడి తెచ్చు చుంటిని. దారియందు రాముఁడా వనితకును నాకునుఁ బెండ్లిఁ జేసెను ముగ్గురము గలిసి యింటికి వచ్చితిమి. ఇదియే కథ.

తమాల్:—నీ తలకాయ కథ. కూటికి లేక చచ్చి కాటికి సిద్ధమై యుండగాఁ ధానకర్ణుఁడ వనుకొని కొంపంతయుఁ దానముఁ జేసి ముగ్గురిని నలుగురుగ నొనర్చి, యింటి నిండుగఁ బిల్లలను జేసి, నా ప్రాణములఁ దీయ నలెనని యీ పిల్లను దెచ్చితివా? మొట్ట మొదట ఆ ముసలివాఁడు కప్పుకొని యుండు నా వస్త్రమును వెనుక కిప్పింపుము.

కబీరు:—తండ్రీ: నేను దత్తాపహారణముఁ జేయను.

తమాల్:—ఓరీ! నావిత్తమును దత్తము చేయుటకు నీ వెవ్వఁడవురా?

కబీరు:—జనకా! అది నీది కాదు నాదికాదు. ఆ రామునిది.

తమాల్:—కబీరా! కడుపులు కాలునప్పుడు నీ వేదాంతము నాకుఁజెప్పకుము. ఇది నాయిల్లు; అది నా వస్త్రము నీవు మాఘుల యెదుట పాడు పిచ్చి పాట లున్నవే. "ఘర్ నహి తేరా" "ఘర్ నహి మేరా" "కౌఁ బేటా" "కౌఁ బాప్" యివన్నియు వీధులకే చెల్లును కాని నా ముందర పనికిరావు. నీ రాముఁడే కాదు. ఆ కాల రుద్రుఁ డడ్డపడినను నా వస్త్రమును నేను విడువను.

(అని భార్యను బిలుచును) హాలీం! ఇటురమ్ము.

ప్రవేశము హాలీం

తమాల్:—హాలీం! గది తాళముఁ దీసి, యా ముదుకని వస్త్రమును-పిల్లను పట్టుకొని రమ్ము

హాలీం:—(నవ్వుచుఁ బోవును)

కబీరు:—నాయనా!

తమాల్:—నీవు నోరు తెరచితివేని, నేను గొంతు పిసుకుకొని ప్రాణము విడిచెదను. నీ వూరకుండుము.

పునః ప్రవేశము హాలీం.

హాలీం:—నాథా! గదిలో బ్రాహ్మణుఁడు లేఁడు.

తమాల్:—వస్త్రము?

హాలీం:—అదియును లేదు.

తమాల్:— పిల్ల!

హాలీం:—ఉన్నది. ఇదిగో (అని ఖుషాలును జూపును)

తమాల్:—(ఎద నెద మోదుకొని) కబీరా! నా కొంపఁ గాల్చి తివి కదరా! ఓ పిల్లా! నీ పెండ్లి రాముఁడు చేసెనని యీ హరాముఁడు. కూసెను. వీని పెండ్లిని నేను చేసెదను చూడుము (అని కత్తితోఁ గొట్టఁ బోవును)

ఖుషాల్:—(అడ్డగించి) తండ్రీ! ఈ యూరు నందంతట యోగి యనిపించు కొనిన మహాత్మునకు నీవు జనకుండవై. మూర్ఖులగు నా యట్టి వారికి బుద్ధిఁ గఱపుట మాని, క్రోధ మానస్కుఁడవై యేల ఇంతటి మోహమున మునిఁగి యున్నాఁడవు. ఆ బ్రాహ్మణ శ్రేష్ఠుఁడు మన కన్నులకుఁ గానరాక మాయమై యుండునది కాంచియును నీ మోహము మాయక యున్నదే? నీ వెంత కంపమొంది దుముకు లాడినను నీ చేత నే మగును?

శా॥ కాకఁ మానదు రామునాజ్ఞ సుతునిఁ
గాదెంచి దండించినఁ
కాకఁ మానదు నైన నేమనము నీ
కార్పణ్య మెంతేచినఁ
కాకఁ మానదు నీ వికల్ప కృతికిఁ
గానన్న ధిక్కారముఁ
చీకాకుఁ విడనాడి భక్తితనరఁ
శ్రీరాము పార్థింతుమా॥

తండ్రీ! మన కడుపుల కన్నముఁ బెట్టి కాపాడు నది యీ వస్త్రమేనా?

వృత్తగీతము.

1. ఎవ్వరి వత్రమొ యెట్లు రెంచెనో యెందుల కేగెనో కను
గొనవె?

బువ్వకు వ్యాకుల మొందుచు నూరకపుత్రుని హింసకుఁ
గడ గెదవె!

2. జేనెడు కడుపుకు రేయును బగలును—చింతకు పాలై పోగుల
కుమా

మానుము తండ్రి మూర్ఖపథంబును-మాయకు లోనై వగ
వకుమా

షేర. శాలిమ్‌కా తూనా గులాం
లోక్‌ యిస్‌ఖమా లోకు జోనా హరాం
హాఫిజ్ హైబాతాతే రామాలిక్ ఖుదాతా అలా
అఫ్ రాప్‌ఆతి తేరా అక్కల్‌కి ధరో చలా?

తండ్రి ఇఁకమీఁద నీ వేమియు పని జేయ వలదు. కష్ట
పడ వలదు. నెమ్మదిగఁ గూర్చుని దైవధ్యానముఁ చేయు చుండు
ము. నేను పాటుపడి నీ కన్నముఁ బెట్టెదను.

తమాల్:—నీవు నాకు వాత పెట్టుకున్నఁ జాలును. నీకు పొట్టకై తి
గి నప్పుడు నా పొట్టగతి యేమగు ననుకొంటివి? నీపాటు,
గీటు పడి, నా నోట నేమి పడునో తెలుసునా? ఓ పిల్లా!
నీవు నోరు మూసుకొని యూరకుండుము. నీవు నా కడ్డ
ము రాకుము. ఈ మొద్దుకుంక పదే పదే యిట్టి పెద్ద గా
డిద చేష్టలు చేయకుండ, వీనికి నేను బుద్ధి కఱపెదను.

(అని కబీరునిఁ గొట్టుటకు సిద్ధపడును)

(ప్రవేశము—శ్రీరాముఁడు బాలుఁడై వస్త్రముతోడ.)

రాముఁడు:—తమాల్ (అని పిలుచును)

తమాల్:—ఏవ్వఁడు నన్ను బిలచునది? (అని తిరిగి చూచును)

రాముఁడు:—ఇదిగో! నీవత్రము (అని చూపి కబీరున కడ్డము నిల చును)

తమాల్:—(ఆశ్చర్యపడి రామునకు నమస్కరించును)

(అనుబంధము 22)

ఖుషాల్:—(హారతి వెలిగించి పాడును)

(అనుబంధము 22 ఏ)

శ్రీ

# "రాంకబీర్" నాటకము

## తృతీయాంకము—ప్రథమరంగము.

వీధిలో

(ప్రవేశము: ఇమాం, కమాల్ సాబు, సర్వార్ సాబు)

కమాల్ సాబు:—ఇమాంసాహేబ్! కబీరుఁడు మహమ్మదీయుఁడై యుండి మస్జిద్ సమాజులను వదలి హిందువులవలె రామ భజన చేయుచున్నాఁడు. వీధుల వెంబడి పాడుచు మహమ్మదీయులను హిందువులను గలిపి దూషించు చున్నాఁడు. వానిపాటలను మీరు వింటిరా లేదా? "అల్లా అల్లా కహతె మరగయ ముల్లా! పానీమె డుబ్ డుబ్ మరగయ బొమ్మన్ పత్తర్ బంద్ కె మరగయా జంగం!" అఁట. వాని గర్వము నణఁగఁద్రొక్కు వారే లేకున్నారే? ఊరు, పేరు, కులం, బలం, లేని స్త్రీని పెండ్లాడి కొడుకునుఁగని యున్నాఁడు. ఆకొడుకునకు "కమాల్" అని నాపేరే పెట్టినాఁడు. ఇంతగా మనలను వెక్కిరించు దుష్టుని నేమి చేయక మీరేల యూరకున్నారు?

ఇమాం:—కమాల్ సాబ్! నే నేమి చేతును. ఆనాఁడు కబీరుఁడు గోవును పులిగా జేసి నప్పటి నుండి మహమ్మదీయులు కబీ

రునకుఁ జెదరి వానిని గౌరవించుచున్నారు. హిందువులు సహితము లోలోపలనే నిందించెదరు కాని వాని నేమియు చేయజాలకున్నారు.

కమాల్ సా:—మీరు బాదుషాతో ఫిర్యాది చేయక పోతే౽ని మన మతము వారికి మిగుల హాని కలుగును.

ఇమాం:—ఆకథయు ముగిసినది. బాదుషా సహితము భయముచేతనో గౌరవము చేతనో కబీరు నాదరించుచున్నాఁడు.

కమాల్ సా.—ఇమాంసాబ్! రాజు మొదలుకొని రంగ్‌రేజ్ వఱకు నందఱును కబీరునకుఁ భయపడెదరే? కబీరుఁడెవ్వరికిని భయపడడే? ఇదేమి యాగడము?

సర్వార్:—కమాల్ సాబ్! కబీరుఁడెవ్వరికిని భయపడకున్న నొక్కనికి మాత్రము భయపడే తీఱవలయును.

కమాల్:—సర్వార్ సాబు-ఎవ్వఁడు వాఁడు?

సర్వార్.—ఏ మనుష్యునిఁగాని చంప నెంచెనేని, యొక్క నోటి మాట తోడనే తిట్టి చంపునట్టి మచ్చనాలుక భుజంగ జోగికి కబీరుఁడు భీతిఁజెందనే వలయును.

కమాల్ సా:—నిజము. నిజము. ఇది మంచి సలహా.

మాల్వీ:—కమాల్ సాబ్! ఇది కష్టమైన కార్యము. భుజంగజోగి మహమ్మదీయ ద్వేషి. అందుకో ధనము నియ్యనిదే తిట్టి చంపఁడు. ఆ కాఫిర్ హరాం జాదాతో మన మెట్లు మాట్లాడవలయును? వాఁడడిగిన ద్రవ్యము నెవ్వఁడివ్వ వలయును?

కమాల్ సా:—వాఁడడుగు ద్రవ్యమును నే నిచ్చెదను.

సర్వార్:—నేను భుజంగునితో మాటలాడి కుదిరించెదను,

కమాల్:—అట్లయిన రమ్ము పోవుదము.

సర్వార్:—మౌల్వీసాహేబ్! రేపు సాయింత్రిలోపల కబీరుఁడు చచ్చెనని నమ్మి కబరస్తానులో గుంతఁ ద్రవ్వించుము.

(అందఱు నిష్క్రమింతురు.)

ప్రవేశము — భుజంగజోగి—సర్వార్‌తో.

భుజంగ్:—(యోచనతో) క్యావస్తూహోగాగా? అబ్ మేరా క లేజా ఉడ్ జా రహా హై. అవుర్ దిల్ ధడక్ రహా హై (సర్వార్‌తో) అజీ! ఇస్ వక్త్ ముఝ్కు ఛోడో. కల్ హమారా ఖాల్ దేక్‌కా హుకుం బజాలాతాహుం.

సర్వార్.—భుజంగ్ మహారాజ్! ఆప్ కెం, ఏక్ దం, బుజ్ దిల్ హోగయా? అవుర్ కిస్ వాస్తె డర్ గయా?

భుజంగ్ —(కోపమున) క్యాబోలా? మేరేకు డర్ పుర్ బోల్తా? అరే తేర మాత్ కు దానత్ దేతాహైక్యా?

సర్వార్:—మహారాజ్! మేరా, కుసూర్ మాఫ్ కరో తేరా ఖుసగీ దఫా కరో. ఉస్ తరఫ్ నజర్ ఫర్మా లియే యో ఉస్ గలీ మేసె కబీర్ ఆ రహాహై. అబ్ రహ్నా హుషియార్.

భుజంగ్:—తూ హోజా జాన్ తయార్. మై రహ్తా హుంహుషియార్.

సర్వార్ —వో కైసీ తయార్.

భుజంగ —తూంకియార్ కరాక్.

సర్వార్:—కాంచలాన్., కైసా లేక్.

భుజంగ:—హాత్ మే లాక్. కాంపె లేక్.

సర్వార్:—మైదేతా నహీంక్యా?

భుజంగ్:—మై కర్తా నహీంక్యా?

సర్వార్:—కరో.

భుజంగ:—ధరో.

సర్వార్:—అబ్ లేవ్ ఎక్ హాజార్.

భుజంగ:—సబ్ దేవ్ దో హాజార్.

సర్వార్:—పహిలా ఏక్. బాద్ ఏక్.

భుజంగ— ఏ నహీ ఠీక్. పూరా దేవ్ నర్న,జావ్

సర్వార్:—(జేబునుండి రెండు కాగితములు తీసి యిచ్చును)

భుజంగ:—(కాగితములు చూచి) ఐ సీ కాగజ్ హంకు గలీజ్

సర్వార్:—ఏహీ నాపీజ్ అవుర్ హై జాయిజ్.

భుజంగ:—జలావ్ తేరా కాగజ్ అంగార్మె. దిలావ్ దో హాజార్ అషర్ఫి యోన్మే

సర్వార్:—మత్ డరో, యోగిరాజ్.

భుజంగ:—నక్ద్ ధరో దగల్ బాజ్.

సర్వార్:—అచ్ఛా(అని లోనికిపోయి రెండు సంచుల ధనము తెచ్చి యిచ్చును)

భుజంగ:—(పుచ్చుకొని పతంగునకిచ్చి) అబ్ దిఖావ్ కిధర్ హై కబీర్?

సర్వార్.—దేఖో భుజంగ్. కూచే మే ఉధర.

భుజంగ్:—(కోపముతో) అరే లఫంగ్! యోగీకు తూపు కార్తా భుజంగ్? ఖైర్! బద్లేగా తేరా రంగ్. ఖైర్ పీఛ్చే మేరా పతంగ్.

(అందఱు ప్రక్కన నిలతురు)

ప్రవేశము-కబీరు

కబీరు (అనుబంధము 23)

ప్రవేశము-భుజంగజోగి

భుజంగ:—(కబీరుని సమీపించి)

కబీరా! నీవు పాడుచుండునది మఱలఁ బాడుము నాకు వి
నన పేక్ష గలిగియున్నది

కబీరు:—(పాడును. ప్రవేశము—సర్వార్ మహమ్మదీయులు)

భుజంగ:—కబీరా! నీకు నా భయము కూడ లేదా! నే నెవ్వఁడై
నది నీకుఁ దెలుసునా?

కబీరు:—తెలుసును నే నేల నీకు భయపడ వలెను?

భుజంగ:—ఆహా! నీకింత పొగరా?

కబీరు:—సోదరా! పొగ రన్న నేమి!

భుజంగ:—నా మాటను లక్ష్య పెట్టక యుండుటనదే నీ పొగరు.

కబీరు:—యోగిరాజ్! నా రాముని మాటఁ దప్ప నేను మఱి యె
వ్వరి మాటను బాటింపను

భుజంగ:—నీ రామునిది యెట్టి మాట?

కబీర:—భుజంగ సోదరునకు బుద్ధి గఱుప వలయుననునదే నా
రాముని మాట.

భుజంగ:—మొదట నీ రామునికే నేను బుద్ధి కఱపెదను. ఏఁడీ ని
రాముఁడు చూపుము?

కబీరు:—నీ యెదుటనే యున్నవాఁడు.

భుజంగ:—ఏఁడీ చూపుము.

కబీరు:—నీకుఁ గండ్లు లేకున్న నే నెట్లు చూపుదును?

భుజంగ:—ఔరా! కడగండ్ల మారీ! నాకుఁ గండ్లు లేవా?

కబీరు:—ఉన్నవి కాని అవి గ్రుడ్డి కండ్లు.

భుజంగ:—అట్లయిన నీ మంచి కడ్లను బీకి నేను పెట్టుకొందును

కబీర:—అవశ్యము కానిమ్ము.

"దోదీదోమె యేక్ దీదా—"

"వోదీదాభి నాదీదాహె"

"ఉస్ దీదామెభీ యేక్ దీదాహై"

"వోదాదీదాయక్ జిలెహాక్ తక్ సీధా—"

భుజంగ.—అట్లనా? (అని కబీరుని తాకఁబోయి కాళ్ళు తడబడ) ఎవ్వరురా నన్ను వెనుక కీడ్చుచున్నారు? (అని కూలఁబడి) ఓరీ! నీ ఫకీర్ కండ్లేలఁ దీయవలెను? నీ ప్రాణము నేతీసెదను (అని కోపమున) దురాత్మా! నీకు వినాశ కాలము సమీపించి యున్నది.

కబీరు —నాకు కాదు.

భుజంగ:—దుష్టా! నీ వింక బ్రతుకవు. చావునకు సిద్ధము కమ్ము! ఓరీ! చండాలా!

పతంగ:—నాయనా: రాం కబీరును చానఁ దిట్టకుము.

భుజంగ:—పిల్లకుంకా! ఏల నడ్డగించెదవురా! నీచావు కాని. (అనగనే)

పతంగ:—(క్రిందికి బడిచచ్చును. సర్వారువచ్చి,)

సర్వారు:—భుజంగ్! కాని—కాని.

భుజంగ:—(పండ్లు కొరికి) ఏమికాని? నీ చావు కాని.

సర్వారు —(పడి చచ్చును)

(మహమ్మదీయులు పకు విడుమురు.)

భుజంగ.—(కబీరుని జూచి) ఓరీ! పాపీ! నా తోడనే నా కొడుకు తిట్టించి చంపితివి గదా! బాల ఘాతకా! నిన్ను జంప

క విడుతునా? నీవును చచ్చి నీయుకమ్ము (అని తిట్టును)

కబీరు—(ధ్యానము చేయుచు పాడుచు నవ్వుచుండగా)

భుజంగ:—ఓరీ! ఇంకను నీవు చావలేదా?

కబీరు:—సోదరా! వినాశము లేని యాత్మ యెట్లు చచ్చును? చంపువాఁ డెవ్వఁడు? ఘాండ్ దో తేరా ఇకీదాం ఆగ్యాని—జార్ లో ఆత్మ హాయ్ ముదాం గైర్ ఫాని.

భుజంగ:—ఓరీ చావుము.

కబీరు:—రామా కావుము.

భుజంగ:—ఓరీ! చావుము.

కబీరు—రామా! కావుముఅని పాడుచుండును)

భుజంగ:—ఏమిరా! నీవు చచ్చిపడక నచ్చి పాడుచున్నాఁడవా? (అని విస్మయ మొంది జేబులోనున్న యద్దమును వెలికిఁ దీసి నాలుకను జూచుకొని దుఃఖముచే) అయ్యో నా మచ్చదేవుఁడా! నా నాలుకను విడచి యెక్కడికిఁ బోయితివి? నా కుమారుని నాతో చంపించి పోవలె ననుకొని యిన్ని దినము లుంటివా? పుత్రుఁడు లేని నా బ్రతుకింకెందుకు?

కబీరు:—పాట (అనుబంధము 24)

భుజంగ:—(కబీరుని పాదముల మీదఁ బడి) రాంకబీరు గారు! మీ రాముని నేను ధిక్కరించి చెడిపోతిని. మేర లేని నరహత్యలను జేసిన యీ క్రూర కర్ముని గరుణతో రక్షింపుము. మీ రాముని వేడి నాకుఁ బుత్రదానము నొసంగుము. (అని మ్రొక్కును)

కబీరు:—భుజంగా! నీవు దుఃఖింపకుము. దీన రక్షకుని శరణుఁ జెంది నప్పుడేమి కాఁజాలదు? భాయి! ఇంకను నీ యభి

మానమును నీవు మానలేదే? నీ కుమారుని క్షేమము మాత్రమే పరికించితివి కాని నీవు మఱిందించిన యీ మహ్మదీయ సోదరుని లక్షింపక పోతివి. ఇఁక ముందైనను తెలివి గలిగి మనుము. ఈ సోదరు లందఱు నిద్రించు చున్నారు. నేనువారిని హెచ్చరించెదను (అని పోయి రామధ్యానము జేసి) రామా వీరిని నా వెంటఁ బంపుము)

పతంగ్
సర్వాన్ } (లేచి) రాం. రాం.

కబీరు:—(పాడుచుఁ బోవును)

పతంగ్
సర్వాన్ } (కబీరుని వెంటఁ బోవుదురు)

(అనుబంధము 25)

---

తృతీయాంకము—ద్వితీయ రంగము.

---

కబీరుని యిల్లు

పాత్రములు—కమాల్—(ఉపాధ్యాయుఁడు; విద్యాసాగర్.)

విద్యా:—కమాల్! నీకు విద్య నేర్ప వలయునని నీ తాత నిన్ను నా చేతి కప్పగించి నాఁడే? ఇంత పెద్దవాఁడవై యుండి యు నీ వేమియుఁ చదువలేదు కదరా?

కమాల్:—గురు మహారాజ్! నేనేమి చదువ వలెను?

విద్యా:—నేను చెప్పునట్టి గ్రంథములను నీవు చదువ వలెను.

కమాల్:—గురుజీ! నేను కోరినది మీరు నాకు నేర్పవలెను.

విద్యా:—నీవేమి కోరెదవు?

కమాల్:—గురు మహారాజ్! దేనిని దెలుసుకొని నట్టియున మి గిలిన విషయము లన్నియు తెలుసునో, నాకు దానిని నేర్ప వలయును.

విద్యా:—నీవు మొదట వ్రాత చదువు నేర్చుకొనుము.

కమాల్:—గురుజీ! వర్ణము మొదలా? లేక, శబ్దము మొద లా? చెప్పుడు?

విద్యా:—ఓరీ! అధిక ప్రసంగి వైన నీకుఁ జనువెందుకు? గురువెం దుకు?

కమాల్:—గురు వెవ్వఁడు? శిష్యుఁ డెవ్వఁడు? గురుధర్మ మేది? శిష్యధర్మ మేది? నాకుఁ దెలుపుఁడు?

విద్యా:—ఓరీ! కమాల్! నీ వాచాలత్వము వదలి, నేను చెప్పిన ట్టి గ్రంథములను నీవు చదువ వలయును.

కమాల్:—గురుజీ! గ్రంథములు చదివిన నేమి ఫలము గలుగునో తెలుపుఁడు.

విద్యా:—చదివిన వారికి జ్ఞానము కలుగును.

కమాల్:—ఎట్టి జ్ఞానము కలుగును?

విద్యా:—ఆత్మ జ్ఞానము.

కమాల్:—ఆత్మ యనిన నేమి?

విద్యా:—ఆత్మయనిన పరమాత్మ – దేవుఁడు, మీరు అల్లాయం దురు.

కమాల్:—గురుజీ! ఆత్మజ్ఞాన మనిన నేమి?

విద్యా:—దేవునిఁ దెలుసుకొను నదియే ఆత్మజ్ఞానము.

కమాల్.—గురు మహారాజ్! మీరు దేవుని దెలుసుకొని యు న్నారా?

విద్యా:—తెలుసుకొని యందుననే నీకు విద్య నేర్పను వచ్చి యు న్నాడను.

కమాల్:—గురుజీ! దేవుఁ డెట్లుండును? ఎక్కడ నున్నాఁడు? మీ రెట్లు చూచితిరి? చెప్పుఁడు.

విద్యా:—ఓరీ! నీతోడ నే నెక్కుడు మాటలాడను. నీ వవిధే యుఁడ వని యిప్పుడే తెలుసు కొంటిని కాని, దేవునిఁ దె లుసుకొను నంతటి జ్ఞానము నా కింకను గలుగ లేదు.

కమాల్:—గురుజీ! మీ రెన్నియో గ్రంథములు జదివి యుండిన ను మీ కాత్మ జ్ఞానము గలుగలేదే? అట్టి గ్రంథ ములను నన్నేల చదువు మని చెప్పు చున్నారు?

విద్యా:—(కోపము మిగ్రింగి) చదువగా చదువగా నాత్మ జ్ఞానము కలుగును.

కమాల్:—గురుజీ! గ్రంథములు జదువక పోయిన నాత్మజ్ఞానము కలుగదా?

విద్యా:—ఎన్నటికిని గలుగదు.

కమాల్:—గురుజీ! ఇది వినుఁడు.

కం॥ బిరబిర వేద పురాణము।
సర సర శాస్త్రంబులెల్లఁ జదివిన నేమా?
హరికృపఁ బడయక నీకుఁ ।
దరమా యెందును నిజమగు తత్వముఁ దెలియన్॥

కీడా ఘాడ్డా గ్రింథ్ తమాం।
మూఘా ఫడ్డా గ్రింథ్ తమాం।

ఉస్కు న మిలేగా ఖానా ।
ఇస్కు నమిలేగా గ్యాన ॥
అంధేకు, రోషన్ దూర్ ।
గ్రంధీకు, భగవాన్ దూర్ ॥

విద్యా:—ఓరీ! ఈ సిద్ధాంతము నీ కెవ్వరు చెప్పిరా?

కమాల్:—నా గురువు చెప్పెను.

విద్యా:—నీ గురువు? నే నెప్పుడు చెప్పితిని?

కమాల్:—గురుజీ! గ్రంథములుఁ జదివిన వారి తెలివి యింత నే గదా యుండునది?

విద్యా:—ఓరీ! కమాల్! నీ యధిక ప్రసంగపు ప్రశ్నలకు నేను ప్రత్యుత్తరముల నిచ్చినది నాకుఁ దెలివి తక్కువయే. ఇంక నీ వాచాలత్వముఁ జాలించి, కాగితము కలము తీసుకొని వచ్చి క్రమముగా నేను చెప్పునది వ్రాసి పఠింపుము.

కమాల్:—గురుజీ! వ్రాయుటకుఁ గావలసిన సామగ్రు లన్నియు నా యొద్దనే యున్నవి.

విద్యా:—ఉండిన, వానినిఁ జేతి కందు కొనుము.

కమాల్:—గురుజీ: అవి చేతికి రావు.

విద్యా:—ఓహో! ఎట్టివిరా యవి?

కమాల్:—

వృత్తగీతము. 1. విమల బుద్ధియే యగు కాగితము.
విపుల ప్రేమమే యగుఁ గలము ।
మమకారంబును మాడ్చిన మసియే,
సమముగ వ్రాసెడు సాధనము

2. గురురాజా! నీ వెతిఁగిన దానిని,
ఎఱుఁగని దానిని యరసితిని।
పరతత్వం బెదియగునో నామదిఁ
బరికించిన స్థితిఁ దెలిసితిని॥

పాట:– (అనుబంధము. 26)

గురుజీ! నాబుద్ధియే కాగితము. ప్రేమ కలము. మమకార మునుఁ గాల్చినది మసి. వీనితో మీరు చెప్పునది, చెప్పకుండునది, చెప్పలేనిది, యంతయు మనస్సున వ్రాసి నాఁడను.

విద్యా:—నీ తలకాయ వ్రాత! యేమి వ్రాసి నాఁడవురా?

కమాల్:—ఆ యాత్మకే తెలుసును.

విద్యా:—ఓరీ! "ఆత్మ" "ఆత్మ" యని కూసెదవు. నీ కేమి తెలుసునురా ఆత్మ విచారము!

కమాల్:—గురు మహరాజ్! కోపము మాని, శాంతముగ వినుఁడు. నాకుఁ దెలిసిన దానినే చెప్పెదను.

సీ॥ ఆకారమును లేక నాలయంబును లేక
నన్నిటఁ దానుండి యాత్మవెలయు
పరమాత్మ స్త్రీ కాదు పురుషుఁ డంతకు గాదు.
తనరు నిత్యానంద తత్వమగును।
పిలువ నామమె లేదు కలవు నామము లెన్నొ
భక్తు లిచ్చెడు పేరఁ బరగుఁ నతఁడు
రామ శంకర బుద్ధ రహిమాను క్రైస్తని,
పిలువరా మానవుల్ బలువిధాల?

గీ॥ ఆత్మయందె పుట్టి మనుజు లైన మనము
ప్రీతి నెడబాసి ద్వేషించి జాతు లెంచి
మంద బుద్ధులై సద్విద్య బొంద లేక
కన్ను లుండియుఁ దండ్రినే కానలేమె?

గురు మహారాజ్! నా సద్గురుఁడు, నన్ను సృజించిన వాఁడీ విద్యను గఱపి యున్నాఁడు. ఇదియును గాక విద్వాంసుఁడగు వాఁడు పరమాత్మను బూజించు విధానమును గూడ దెలిపి యున్నాఁడు వినుఁడు.

వృత్త గీతము:

1 అహింసయే ప్రథమంబగు బుష్పము
అర్పింపుము శ్రీ రామునకు
ఆవల నిగ్రహ పుష్పము రెండుగ
నర్పింపుము రఘురామునకు ॥

2 మోదముతో శమ తపముల నొసగుము
మూడవ నాల్గవ పుష్పములన్ ॥
ఐదుగ దానం బాఱుగ దయయు
నందపు పుష్పము లివ్వవలెన్ ॥

3 భవ్యజ్ఞానము సప్తమ పుష్పము
భావ శుద్ధియగు నష్టమము ॥
దివ్యానందమె యాత్మజ్ఞానము—దివ్యానందమె మోక్ష ప
దంబని—తెలియుచుఁ జేయుము యర్చనము॥

గురు మహారాజ్! దీని కంటెను మీ శ్రేష్ఠమైన నధికంబుగ జ్ఞానోప
దేశంబు జేయ నెంచిన ననుగ్రహింపుఁడు. నేను బరిగ్రి

హింపను సిద్ధుఁడుగ నున్న వాఁడను.

ఉపా:—కమాల్ మహాత్మా! నీవు గోలవగుఁ బాలుఁడ వనుకొని నేను వేలుపడి డిల్లమగు నుడుల నాడితిని. నీ సుజ్ఞానంబున నా యజ్ఞానాంధ కారము దూరమై నీ పుణ్యంబున నేను ధన్యుఁడ నైతిని. నీవు సత్య స్వరూపుఁడవు. కావుననే కబీరు మహాత్మునకుఁ బుత్త్రుఁడ వైతివి. నేను నీకు గురువు నగుదు నని గర్వించి యొనరించిన యపరాధంబును క్షమించి నన్ను రక్షింపుము. దివ్య పురుషా! నీవే నాకు గురువు. (అని నమస్కరించును)

కమాల్:—మహారాజ్! కోఁ గురు? కోఁ చేలా?
ఏక్ గురు హాంసబ్ చేలే॥

పాట. (అనుబంధము 27)

తృతీయాంకము—తృతీయ రంగము.

---

ప్రవేశము—కబీరు—కమాల్.

కబీరు } ఇద్దఱు పాడుదురు. (అనుబంధము 28)
కమాల్ }

కబీరు:—కుమారా! కమాల్! మన రాముఁడు నేఁడు కడు కఠినమైన పరీక్ష చేయ నున్నవాఁడు. మన యొక్క యతిథులను సత్కరించుట కొఱకు వలసిన పదార్థముల నీ షహూబుద్దీన్ యింటి నుండి దొంగలించుటకు సమకట్టి నిన్ను తోడి తెచ్చినాఁడను.

కమాల్:—జనకా! భక్త పరాధీనుఁడగు రాముఁడు మనము యా

చించిన దాని నోసంగుటకుఁ బ్రీతుఁడై యుండగఁ జౌ ర్య కృత్యము నేలఁ జేయ వలయును? సంకట కాలము నందు భక్తుల దీనాలాపముల నాలకించి, యరక్షణమున శ్రీహరి వారి కోర్కెల నీడేర్చి రక్షింప లేదా? దూర్వాసుఁడు వేల కొలఁది శిష్యుల తోడ యకాలంబున నరుదెంచి, ద్రౌపదీ దేవిని యాతిథ్యము వేడినప్పుడా పతివ్రతయొక్క ప్రార్థన విని కృష్ణభగవానుఁ డక్షయ పాత్ర నిచ్చి యామె ధర్మమును రక్షింప లేదా? గజేంద్రునిఁ బ్రాణాంత్య కాలంబున నతని మొఱ నాలించి మకరుని సంహరించి, కరివరదుఁడను బిరుదునఁ బొగడఁ బడ లేదా? ఇప్పుడు మన ము దొంగతనమే యేలఁ గావింప వలయును?

కబీరు—కుమారా! నేను రామాజ్ఞచేతఁ గృహస్థుఁడనై యున్నాఁడను. పరలోకమునే ప్రీతించి యున్నాఁడను. మన యింటికి యతిథులు విచ్చేసి నందున నేను గృహస్థాశ్రమ ధర్మమునుఁ గాపాడ వలయును. వలసిన వస్తువులు నాయొద్ద లేనందున నెక్కడనగా నుంచుకొనియున్నవాని యొద్ద నుండి తీసుకొని పోయెదను. ఇట్లు చేయునది లోక సంగ్రహార్థమే యగును. పుత్రా! మన మాచరించు కార్యములు తామరపత్రముపైనఁ బోసిన నీళ్ళ సామ్యమై యుండు నప్పుడు విచార పడెద వెందుకు?

కమాల్:—జనకా! గ్రహించితిని. కాని మన మాచరించు కార్యములను నిరీక్షించి, యజ్ఞానులగువారు తామునిట్టి పనులు చేయుటకే యిచ్ఛ యింతురు. "యద్య దాచరతి శ్రేష్ఠః తత్త దేవైతరోజనః" అని భగవానుఁడే వచించి

యుండ లేదా? ఇందు వలనఁ దప్పు తోవలఁ ద్రొక్కు వారికిఁ బాలలోఁ జక్కెరఁ జల్లినట్లగును గదా?

కబీరు:—కుమారా! మనము కావించిన కార్యముల నన్నిఁటిని యితరులు వీక్షించి, విచారించి, సాధనజేసి, వారును శ్రేష్ఠులు కావలయుననియే నా యభిలాష. అట్టివారు దొంగతనము మాత్రమే చేసిరేని, వారు దాని ఫలము ననుభవించెదరు. కోకిల యెగసినట్లు మాత్రము తాను నెగసి, కోకిలయొనర్చిన గానము జేయఁజాలని కాకి యొక్క గతియే యట్టివారి కగును. కుమారా! నే నొక్కఁడనే రాక నిన్ను సహితము తోడితెచ్చి నందుకు నొక కారణము గలదు.

కమాల్:—జనకా! అది యెట్టి కారణము?

కబీరు:—కమాల్! నీ పూర్వ జన్మ వృత్తాంతము నాకు స్మరణకు వచ్చెను. ఇప్పుడు మనము చౌర్యముఁ జేయఁ దలఁచిన యీ యింటి యజమానుఁ డగు షాబుద్దీన్ యొక్క తాత నీ సొత్తు నపహరించి యుండ వానిని నీవు చంపియుంటివి. షాబుద్దీన్ బాలుఁడై యుండి నీయెడ మచ్చరించి నిన్ను జంపనెంచి, తప్పిపోయి, యదే యాశతో మృతిజెంది, మరల జన్మించి యున్నాఁడు. నీవును జనన మొందితివి. ఇప్పుడు షాబుద్దీన్ నిన్నేమి చేయునో, యేమి కానున్నదో నీవే స్మరణకుఁ దెచ్చుకొనుము. నీకు నేనేలఁ జెప్పవలయును.

కమాల్:—(యోచించి) జనకా! స్మరణకు వచ్చెను. నేను సిద్ధముగ నున్నాఁడను. ఈ యింటికి నేను కన్నముఁ బొడిచి లోనికిఁ బోయి యతిథుల కొఱకు గావలసిన పదార్థము

లను నీకు నే నందిచ్చెదను! నీవు వెలుపలనుండి కై కొనుము. నేను చౌర్యము ముగించి, షాబుద్దీనుని హెచ్చరించి వెలికి వచ్చెదను. నే నొకవేళఁ బట్టుబడి చిక్కితి నేని, నా గుఱుతు వానికిఁ జిక్క నియ్యకుము.

కబీరు:—మంచిది కుమారా! ఓంసత్! రాముఁడున్నాఁడు. వైళము కన్నముఁ బొడువుము. బాలకా! పోయిరమ్ము.

కమాల్:—జనకా! పోయెదను కాని మరల నేల రావలయును?

కబీర:—నే నేమో పోయి రమ్మంటిని—పొమ్ము—రాముఁడు పంపిన రమ్ము.

కమాల్:—జనకా! నీ వొక్కఁడవే పోయి, నా తల్లికి నేమని చెప్పెదవు?

కబీరు:—నీవు వచ్చెద వని చెప్పెదను.

కమాల్:—జనకా! నీ చరణముల నంటెదను.

కబీరు:—కుమారా! అదిగో నిన్నుఁ బిలుచు చుండు రామునిఁ జరణముల నంటుటకుఁ బొమ్ము.

కమాల్:—(పోవును)

(కైరకెని కరుగును)

కమాల్:—(కన్నము నుంచి వస్తువుల నందిచ్చును. కబీరు వానిని పుచ్చుకొనును)

కమాల్.—(లోపల నుండి) షాబుద్దీన్! లెమ్ము. లెమ్ము, దొంగ దొంగ. పట్టుము. పట్టుము. పోవుచున్నాఁడు (అని పలికి బొరియనుండి సగము దేహము వెలికిఁ జూపి చేతులనూది తలను పైకి నెత్తి కబీరుతో) జనకా! పని తీరినది. షాబుద్దీన్ యాశను నీవు తీఱ్చుము. వాఁడు నా కాళ్లను

బట్టి లోనికి లాగు చున్నాఁడు. నా ముఖమును వాఁడు చూడ నివ్వకుము. నన్ను గుఱుతించె నేని, మనము బూటకపు భక్తి వేషధారుల మని లోకనిందకుఁ బాతు్రలమగుదుము. వాఁడు నన్ను బలముగా లోనికి నీడ్చు చున్నాఁడు. ఆలస్యముఁ జేయక నా తలను గోసుకొని వస్తువులను జేకొని నీవు పొమ్ము. రామ—రామ—

కబీరు:—(నిర్లక్ష్యంబుగ కమాలుని కంఠముఁ గోసి శిరమును జేకొని)

(పాట. అనుబంధము 29)

(నిష్క్రమించుచు)

తృతీయాంకము—చతుర్థ రంగము.

కబీరుని గృహము.

ఖుషాల్ బీ:—నాధా! నీ వింటి కరుదెంచి, యాఱు గంటలాయెను. కమాలుఁడు రాఁగలఁడని చెప్పితివి. నేను సాధువుల యాతిథ్య మునకై వంట యొనర్చితిని. అతిథులు గంగా స్నానము నాచరించి మరలి వచ్చు సమయ మాయెను. ఇంకను కమాలుఁ డేల రాఁడు? ఏమి కారణ ముండును?

కబీరు:—(ఊరక పలుక కుండును)

ఖుషాల్:—నాధా! నీ వేల మారు పలుక కున్నాఁడవు?

(పాట. అనుబంధము 30)

(పాట ముగియు చుండగనే ప్రవేశము సాధువులు.)

సాధువులు:—(జై సీతారాం అని వచ్చి కూర్చొనెదరు)

ఖుషాల్:—(తలుపులున దుఃఖము నాపుకొని కేలు మోడ్చి సాధువులతో వినయముగ) పుణ్య పురుషులారా! భోజన పాత్రములను సిద్ధపఱచుటకు ననుజ్ఞ నివ్వ వేడెదను.

సత్యదేవ:—అమ్మా! నీ కుమారుఁడు కమాల్ రానిమ్ము. వాఁడు వచ్చిన నందఱముఁ గలసి కూర్చొని భుజించెదము.

కబీరు:—బాయీ! ఉన్నవారు భుజింప వచ్చును. నేను నా కుమారునికై నిరీక్షించి యుందును.

సత్యదేవ:—కబీర్. అది మాకు మర్యాద కాదు. నీవు, నీ కుమారుఁడు మేము నందఱముఁ గలసి, మొదట రామ భజన యొనర్చి పిదప నాదరము నేక పఙ్క్తిగఁ గూర్చొని మన విషయములను ముచ్చటించుచు సంతోషముగ భుజింతము. ఇది నా కోరిక.

కబీరు:—సత్యదేవా! నా కుమారుఁడు మన పఙ్క్తికి ఇప్పుడు రాఁజాలఁడు.

సత్యదేవ:—వచ్చినపుడు రానిమ్ము. మాకేమియుఁ దొందర లేదు. వాఁడు వచ్చువఱకు మేము భుజింపము. కమాలుఁ డెక్కడికిఁ బోయినాఁడు.

కబీరు:—(ఊరకుండును)

సత్యదేవ:—(ఖుషాల్ బీబీఁ జూచి) అమ్మా! ఖుషాలు మాతా! కమాలు కుమారుఁ డెచ్చటికిఁ బోయి యున్నాఁడు?

ఖుషాలు:—(ఊరకుండి కన్నీరు నించుచు లోనికి వెడలును)

సత్యదేవ:—గోవిందా! (అని మఱియొక సాధువును బిలచి) కమాలుఁ డేఁడి యని నే నడిగి నందుకు కబీరుఁ డూరకున్నాఁ

డు. ఖుషాలు మాత కన్నీరు నించి లోని కేగెను. ఏమి సంగతియో నీవు లోని కరిగి విచారింపుము.

గోవిండ్:—(లోనికిఁ బోవును.)

ప్రవేశము జనార్ధన్.

సత్యదేవ:—(జనార్ధనునిఁ జూచి) జనార్ధన్! నీ వేల నింతాలస్యముగ వచ్చితివి? కమాలు నేమైనఁ జూచితివా?

జనార్దన్:—గురుజీ! కమాలుని నేను చూడలేదు. నా యాలస్యమునకు నొక వినోదము కారణముగ నున్నది.

సత్యదేవ:—అది యేటి వినోదము?

జనార్దన్:—గురుజీ! నేను గంగా స్నాన మాచరించి వచ్చు చుండగా, దారిలో నొక వృక్షమునకు శిరస్సు లేని మానవ పురుష శరీరమునుఁ గట్టి యున్నారు. చెట్టు యొద్ద నుండి వచ్చి పోవు వారికి యా కళేబరము రెండు చేతు లెత్తి నమస్కరించు చున్నది. అది యెవ్వరి కళేబర మైనది యెవ్వరును గుఱుతింప జాల కున్నారు. అది యొక దొంగయొక్క మొండెమఁట.

సత్యదేవ:—వాని శిరస్సేమైన దఁట?

జనార్దన్:—అది తెలిసిన నింకేమున్నది. నిన్న రాత్రి సాబుద్దీన్ సౌదాగర్ యింటి కా దొంగ కన్నము బొడచి దొంగిలించి పరువిడి పోవు చుండగ నా నర్తకుఁడు దొంగ వాని కాళ్ళు పట్టి యీడ్వగా, బైటనున్న వాని మనిషి యెవ్వఁడో తలఁ గోసుకొని పోయి నాఁడట.

(పునః ప్రవేశము గోవిండ్.)

గోవింద్:—(వ్యసనముతో) గురుజీ! ఖుషాల్ మాత నా తోడ ను మాట్లాడ లేదు. నేను కమాలును వెదకుచు లోనికి బోయి మంచము మీద కమాలుఁడు ముసుఁగు వేసు కొని పండుకొని యున్నాఁడని ముసుఁగుఁ దీసితిని. గురు జీ! ఏమని చెప్పుదును. నాచేతఁ గాదు.

సత్యదేవ:—ఏమి చూచితివి చెప్పుము.

గోవింద్:—(దుఃఖమున) కమాలు యొక్క శిరము మాత్ర ము న్నది. మిగత దేహము లేదు.

సత్యదేవ:—(ఆతురమున) తెలిసెను—తెలిసెను—గోవింద్! నీ వా శిరమునుఁ దీసుకొని జనార్దనుని వెంటఁ బోవుము. జనా ర్దన! ఇదిగో! ఈ యుదక పాత్రను బుచ్చుకొనుము (అ ని యిచ్చి) నీవును గోవిందును పరువిడి యా చెట్టున నుం డు మొందెమునకు శిరము నతికించి పైన నీ జలమును బోక్షించి మూఁడు మార్లు రామ నామము నుచ్చరింపు ము. పునర్జీవి తుఁడగు కమాలుని వెంటఁగొనిరమ్ము.

గోవింద్ } (ఇద్దఱు నిష్క్ర మింతురు)
జనార్దన }

కబీరు:—(దుఃఖమున) సత్యదేవా! కమాలునకై నే నేడ్వ లేదుఁ కాని, యిప్పుడు నీ కొఱకు దుఃఖించు చున్నాఁడను- రామా—రఘురామా! (దుఃఖించును)

సత్యదేవ:—కబీర్! నేనే మి చేసితిని?

కబీరు:—సత్యదేవా! ఒక యల్ప కార్యమునకై రామనామ ర త్నములు మూఁడు వ్యయము చేయు చున్నాఁడవే యని మిక్కిలి దుఃఖము నొందెదను.

సత్యదేవ:—కబీర్! నేను వెఱ్ఱివాఁడ నను కొంటివా? కారణము నరసి, యది సరి కాదేని నన్ను దూరుము. రాముని మొదటి నామోచ్చారణ, జనార్దనుని యధిక్కార బలము కొఱకు. రెండవది కమాలుని జీవము కొఱకు. మూడవది చూడ వచ్చిన జిజ్ఞాసులకు జ్ఞానోదయమై వారు తరించు కొఱకు- ఇట్లు నేను కావించినది లోక సంగ్రహార్థమే కదా?

కబీరు:—సత్యదేవా! నీవు లోక పూజ్యుఁడ వైతివి. నే నెంతని నిన్ను స్తుతింపఁ గలను?

సత్యదేవ:—స్తుతి యంతయు రాముని కూర్చియే చేతము. హారతి వెలిగింతము. భగవానుని సేవింతము లెమ్మా.

(హారతి వెలిగింతురు.)

(అనుబంధము 31) అందఱు (భజన చేయు చుండగ)

(ప్రవేశము కమాలు —జనార్దన్—గోవింద్)

కమాల్:— (పైపాటయొక్క రెండవ చరణమును పాడుచు ప్రవేశించును.)

హారతి వెలుగ సాధువులకు తల్లి దండ్రులకు నమస్కరించును

(యవనిక పడును)

## తృతీయాంకము—పంచమ రంగము.

### వీధిలో

ప్రవేశము విషయ గుప్తుడు.

విషయ గుప్త:—నా తండ్రి సత్యానంద లాలు సంపాదించి పెట్టి పోయిన ద్రవ్య మంతయు నా వశమాయెను. నా చెల్లెలైన కుశలను నేనిల్లు వెడలఁ గొట్టిన నాఁటినుండియు నా యానంద మునకు మేరయే లేకున్నది. అందటి వ్యాపారముల ద్రివ్య మంతయు వడ్డికి వడ్డి లాభ మునకు లాభము, ఒకటికి పది, నూటికి వెయ్యి, వెయ్యికి లక్ష, లక్షకు కోటియైన యా కుబేరుఁడు వచ్చి యప్పు నిమ్మని యడిగినను నే నివ్వఁ గలిగితిని. ఇంత ద్రివ్యము నెట్లు వ్యయము చేయ వలయునని మిక్కిలి విచారము చేయు చుంటిని. మదన మోహిని యను నా మోహినీ వేశ్య నా వశమైన దినము నుండి కొంత కొంత చింత తీఱె నా ప్రేయసిని భూలోక యప్సరసను గావించి, నే నింద్రి భోగము ననుభవించు చున్నాఁడను. ఈ యూరి యందు కబీరుని రామ భజన యెట్లో నా కామ భజనము నట్లే వాయు వేగముతో సాగు చున్నది. నా భజనను గంధర్వ లోకము వఱకు ముట్టింప వలెను. కావున కామ రథము వెంట కాదంబరీ రథమును బరుగెత్తించెదను. (అని పొవు చుండ)

మాధవ:—(ప్రక్క నుండి పిలచును) బావా!

విషయ:—(విని) వాఁడు ఎవ్వఁడు? నన్నుఁ బావా యని పిలచు

చున్నాఁడు? (అని తిరిగిచూచి) ఆ వ్యధవ, మోహిని తమ్ముఁడు, మాధవుఁడు. భోగము జోగి. వీధిలో నన్ను— నన్ను— బావా యని కూయు చున్నాఁడు. ఎవ్వరైనను వినిరేని, నా మర్యాద మూఁడు కాసులకుఁ బోవునే?—మోహినీ దేవతకు సమర్పించిన మర్యాద నాదగ్గఱ నుండిన గదా పోవునది.

(ప్రవేశము మాధవ)

మాధవ:—(ఎదుటికి వచ్చి) బావా! నీవు......

విషయ:—ఎవ్వఁడురా నీ బావ?

మాధవ:—(నెత్తి గీరుకొనుచు) నా అక్క మగఁడవు నీవే.

విషయ:—కుంకా! కూయకురా! నీ గొంతు నే మంత్రిసాని యొత్తెనో? ఎందుకురా నన్నుఁ బిలచినది?

మాధవ:—నీవు జవిళీ దుకాణమును దాటి పోతివి. నేను పిలచితిని.

విషయ:—నేను దాటిన నేమి? మీటిన నేమిరా? నే నెట్లు పోయిన నీ కేమిరా?

మాధవ:—తెల్లవాఱితే తిరునాళ్ళ. రథము లాగెదరు.

విషయ:—రథమైన లాగని. నిన్నేలాగు కొనిపోని, నా కేమిరా

మాధవ:—బావా!

విషయ:—ఓరీ! నీవు నన్ను బావా యనిన, నీ నోరు వాయ మోదెదను.

మాధవ:—ఏ మనవలె మఱి?

విషయ:—"లాలా గారు" అనుము.

మాధవ:—లాలా గారు!

విషయ:—(గంభీరముగ) ఓర్! ఈ వీధిలో నేమి? నా బంగళాకు రమ్ము.

మాధవ:—నా మాట వినుదువా? లేక బావా! అందునా?

విషయ:—ఏమి మాటరా యది?

మాధవ:—అప్పుడే మఱచితివా? అక్కయ్యకు నిండార్లిష్టీ కండ్ల చీరకు నాకు భద్రాక్షికండ్ల ధోవతులకు రూపాయల నిచ్చెద నంటివే?

విషయ:—ఆ గవాక్షి గండ్లలో వెల్లి పాయ లున్నవి పొమ్ము.

(అని శీఘ్రముగ నిష్క్రమించును.)

మాధవ:—పో—పో— నీ కండ్లలో మిరెపకాయలు నేను పోయ లేనా? నన్నుఁ జూచి మొగము మాడ్చితివి గదా? మా యింటికి వచ్చి యేడ్చెదవు లెమ్ము. నీవొక్కఁడవేనా నాకు బోడిబావ? ప్రభవ విభవ నుంచి మొంచి జై భవయను నందఱకి బావల వైభవము నాకుఁ గలదు. నా యక్క గట్టిగ నుండునప్పుడు నాకు బావలకేమి తక్కువ? అదిగో! అక్కడ సుబేదారు బావ పోవుచున్నాఁడు. ఈ బేహారి వెల్లి పాయలను వాని ముఖము మీదనే చల్లి యా క్రొత్త బావతో ధోవతులను సాధించి తిరునాళ్ళలో మెఱసెదను.

(అని నిష్క్రమించును)

పునః ప్రవేశము—విషయానంద—మోదన.

విషయ:—(తాగి తూఁగు చుండును)

మోదన:—(విషయుని కండ్లు చూచి చేతి వస్త్రముతోఁ దుడుచును)

విషయ:—మోదనా! ఏమి చేసెదవురా?

మోదన:—దేవరా! మీ కండ్లలో రక్తము కాఱినట్లు కనబడి నందునఁ దుడిచితిని.

విషయ:—మోదనా! రాత్రి యంతయు నిద్రలేదురా! దేవ లోకములో గంధర్వాంగనలు నన్ను నిద్ర పోనివ్వకుండా, నాడి యాడి, పాడి పాడి చంపిరిరా. ప్రాణమే పోవలసిన ది, తప్పి కండ్లెఱ్ఱగ నైనవేమో? (అని పాడును)

ఆనందభైరవి-రాగము-ఆదితాళము.

1. ఎందుఁ జూచినఁ గాని- సుందరి మోహిని ।

ముందుకు వెనుకకు—జిందులు ద్రొక్క ॥

(అని తూఁగును)

మోదన—దేవరా! ఇంటికి పోవుదము రండి.

విషయ:—మోదనా! ఎన్ని దీపాలురా యివి? దేవలోకములో దీపావళి పండుగరా. అదిగో! ఐరావతము నెక్కి యా కాశమును దాటు పొడిచి యప్సర స్త్రీలు నా దగ్గఱకు వచ్చు చున్నారు. ఏనుగ! ఏనుగ!! నిన్నుఁ—ద్రొక్కెఁ—ద్రొక్కెఁ—పడకురా నే నున్నాను (అని మోదనునిఁ బట్టుకొని యిద్దఱు నేలకుఁ బడుదురు) మోదనా యేనుగ బరువునకు భూమి తూటుపడి నన్ను లోని కీడ్చు చున్నదిరా. లేవ నెత్తుము (అని పైనఁ జూచి) పైన గంధర్వులు! (క్రిందకుఁ జూచి) క్రింద నాగ కన్యలు! పైన గానము! క్రింద నృత్యము! ఆహా — వహ్వా—మోహన-లెమ్మా—లెమ్మా — (అని పాడును)

పాట—కేదారగౌళ—రాగము.

2. అందంపు సారాయి-నందిమ్మి మోహిని।
చంద మామనుఁ జూడు- చంపు చున్నాఁడు॥

మోదనా! ఈ యెండకుఁ గడుపులో బలు మంటరా.

మోదన:—దేవరా! ఎండ లేదు. వెన్నెల కాయుచున్నది.

విషయ:— అవునురా! సూర్యగ్రిహణ మైనందున చంద్రుడు వచ్చినాఁడు. అందుకే నాకడుపులో భగభగ మంటరా! పానక మివ్వరా! ఆ సీసా యిట్లుతేరా! (అని సీసా పుచ్చుకొని తాగ్రి, సంగీతముతీసి - నాదనామక్రియ రాగాలాపనతో)—మోహినీ—మోహినీ!

3. మందుమన్నది కడుపు-నిండినబుడ్డిమ్మి
దండము పెట్టెద-దండకు రావే-

(పాట చాలించి ముందు కూర్చునియున్న హార్మోనియం వానిని జూచి) మోదనా! అదిగో మోహిని! రా!

పాట॥ రావే-మోహిని-భావజు రతి రమణీ! విలాసినీ॥ రావే॥

1-గజ్జెలు గట్టుము-గంతులు వేయుము।
పజ్జకురా నీ-పాదము లొత్తెద॥ రావే మోహిని॥

మోదన:—దేవరా! మోహినీయమ్మ యిల్లు వెనుక నున్నది. పోవుదము రండి.

విషయ:—(ముందునకు నడచును)

మోదన:—దేవరా! ముందుకు నడువకుఁడు-వెనుకకు రండు.

విషయ:—మొద్దుకుంకా! ముందు వెనుకలు నీకుఁ దెలియదు. నాకుఁ దెలియదారా! (అని మోదను నెగదిగఁజూచి) ఓకీ!

సీతల గిరగిర తిరుగుచున్నదిరా! పడకుము పడకుము, (అని తానే తిరిగి నిలిచి-పైనికిఁజూచి, చేతులుచాచి, దేనినో తీసు కొనఁ బోయినట్లు, నదియందనట్లు నభినయించి) మోదనా! అవి చేతికి నందవురా-దోఁటి తెమ్ము. ఆపూలను గోసివే తీతెదను.

మోదన:—అవి పూలుకావు, నక్షత్రాలు దేవరా!

విషయ:—అవునురా! నా మోహినికి నక్షత్రమాల నివ్వవలయును లేకున్న. మొగముమీద నుమ్మివేయును. (అని మోదను మొగముమీద నుమియును వెంటనే క్రింద పడును.)

శ్రీ

# "రాంకబీర్" నాటకము

## చతుర్థాంకము—ప్రథమరంగము

మోహినీవేశ్యా—గృహము.

పాత్రలు—మోహిని—విటులు—

మోహిని:—పాట (అనుబంధము 32)

పరశురాం:—మోహినీ! కబీరుని గాలి భోగమువారికిని సోకి యున్నదే!

మోహిని:—అయ్యా! భోగమువారు మనుష్యులుకారా? మహాత్మా కబీరుగారీపురమున నొనరించుచుండు బోధనలను వేశ్యలు వినరాదా? ఆదరింపరాదా?

పరశురాం:—మోహినీ! కబీరుని యుపదేశంబులను మీరు మన్నించితిరేని, యికముందు వేశ్యాజాతియే లేకుండపోవును.

మోహిని:—అయ్యా! నేను కోరునదియే యది. వేశ్యావృత్తి నివృత్తియై స్త్రీధర్మము సంస్థాపన కావలయుననియే నే నభిలషించు దానను.

శంభునాథం:—మోహినీ! స్త్రీ ధర్మము స్థాపనమైన పురుష ధర్మమేమగును?

మోహిని:—అయ్యా! స్త్రీలు స్వధర్మపరులై దృఢంబుగ నిలిచి రేని యధర్మ పురుషులు మాచేతి పురుగు లగుదురు. అప్పు డు పురుషధర్మము మాతృసేవయని మేము వారికిఁ గఱ పెదము. అందుచేత స్త్రీ ధర్మరక్షణము దేశ రక్షణ మగును.

శంభు:—మోహినీ! నీవు కోటీశ్వరుఁడగు విషయానందుని ప్రాపు నొంది మల్లెలు మల్లెలు మూలలో భద్రపఱచి యెవ్వరిని లక్షింపక మాట్లాడుచున్న దానవు. కాని, పొట్టలకు ప్రియాసపడునట్టి యితర వేశ్యలు నీవలె మాటలాడ గలరా?

మోహిని:—అయ్యా! నేనార్జించిన ద్రవ్యమంతయును వేశ్యా జాతి నుద్ధరించు కార్యంబున వ్రయపఱచెదను.

శంభు:—మోహినీ! నీ పుణ్యమగును. నీకులమువారి కందఱికి నిట్టి పలుకులను నేర్పి మాయొక్క యానందమునుఁ బాడు చేయకుము. మేము నీనోటినుండి వేశ్యా సంస్కారోప న్యాసములను వినుటకు రాలేదు. శృంగార గీతములను విన నపేక్షించి వచ్చినారము. ఏదీ యొక శృంగార రాగము పాడుము.

మోహిని:—అయ్యా! శృంగారము లేనట్టి రాగ మేది యున్నది. అందున "రామ" శబ్దమే శృంగార మాయెను. (అని పాడును)

పాట— (అనుబంధము 33)

ప్రవేశము—విషయానంద (పాడుచు సగము మత్తున)

కామ కామరతిపతికామా—కాంతాజనప్రియ కందర్పా!

మోహినీ! ఈ వరహాలను రత్నములను గైకొనుము (అని యివ్వఁబోవ)

మోహిని:—(నిలచియుండియే సంచిని బుచ్చుకొనక) నాథా! నాకు వరహాలతోకాని, రత్నములతోకాని యక్కఱలేదు. నే నడుగనిదే నాకొక్కటియు నీవివ్వవలదని చెప్పి యున్నానే? ఇదివఱకు నీవొసఁగిన ధనమే నాకుఁ జాలును. ఇంకేమియు నీ వివ్వకుము. నే నడుగను.

విషయ:—మోహినీ! ఉండని! ఇదినీదగ్గఱనే యుంచుకొనుము. నేనిచ్చునదినీవు పుచ్చుకొనవలయును. నీదికానిదినాదేమున్నది? నీకును నాకును భేదమెక్కడిది? నీవేల నిలుచుకొని యున్నావు? నీవు నిలిచియుండిన నేను నిల్చే నిలిచియుండెదను.

మోహిని:—(కూర్చొని) నాథా నీవును గూర్చొనుము.

విషయ:—(క్రిందకూర్చొని) దప్పి-దప్పి ప్రాణము పోవుచున్నది. మోదనా! ఆపానకము నందివ్వరా! (అనిచేయిఁదాచును)

మోహిని:—మోదనా! నేనుమంచి పానకముఁజేసి యక్కడ నుంచి యున్నాను. దానిని దెమ్ము.

మోదన:—(పోయి గిన్నెనుదెచ్చి విషయున కిచ్చున)

విషయ:—(త్రాగఁగ మత్తువిరుగును) మోహినీ! నీ ప్రీతికాల! నాయానందమునుఁ బోగొట్టుచున్నావే! నే నమృతముత్రాగినప్పుడంతయు నీ వీపాడు ద్రావకముఁ ద్రాగించి, దేవలోకమున నుండునన్ను భూలోకమునకుఁ దింపుచున్నావే! ఇదేనా నీ ప్రీతి? ఇది ప్రీతిగాదు మూర్ఖము.

మోహిని —మోదననిచేతి యమృతముత్రాగు మూర్ఖమును నీవు వదలితివేని, నాపానకమును నీ కిచ్చునట్టి మూర్ఖమును నేను వదలెదను.

విషయు:—అయ్యో! మోహినీ! ఎంతటి వెట్టిదానవే నీవు! దాని సారస్యము నీ వెఱుఁగవు. ఇంచుక రుచిచూచితివేని నా మూర్ఖము నీ మూర్ఖము రెండును పరోక్షమై మోక్ష సుఖమే ప్రత్యక్ష మగును.

మోహిని:—ఆవిషమును నేను తాకను.

విషయ:—అయ్యో! మూర్ఖురాలా! అది విషమా? తప్పు బలికితివి. దానియొక్క దివ్యనామ మేదియో నీకు దెలియునా?

మోహిని:—నాకేమియుఁ దెలియదు.

విషయ:—దానిపేరు “సుర” అది దేవతల పానీయము. గోమంత పర్వతంబునఁ గదంబ కోటరంబునఁ జనించిన కాదంబరి కదా యీ సుర?

సీ॥ సురల పానీయంబు సురయంచుఁ జేరొందె
భూసురుల్ గ్రోలరే-భాగ్య మనుచు
బలరామునకుఁ బ్రీతి-వరుణదేవుని పుత్రి
యగునంచు సారాయి-బొగడుఁ గాంచు
గమగమ తావికై-గంధోత్తమంబని
సొగసైన నామంబు-సురకుఁ గలదు
కళ్యాబిరా యని-కలుగవే సురపేర్లు
భువన ప్రదక్షిణ-పుణ్యమునకు

గీ॥ బ్రీతికి యూటెడి మనజులన్-బట్టి కాల్చు
చింతయను భూత మద శిర-చ్ఛేదకంబు
ద్వేష మాత్సర్య సంహార-నౌషధంబు
సురమె సంజీవ కరణియై-ధరణిఁ బరగు॥

పాట—(అనుబంధము 34)

మోహినీ! చూచితివా? నీ మచ్చరము? ఇప్పుడు నాకు బట్టజాలని నిదుర వచ్చుచున్నదే? ఆ బుడ్డినిఁ బగలఁగొట్టుఁ నంతటి పగ కలిగి దానినిఁ బాఱవేయించు పాపకార్యముఁ జేయవలసివచ్చెనే? (మోదనతో) మోదనా! ఆ బుడ్డినిఁ బాఱవైచి, లోపల గదిలోఁ బడక వేయుము—(అని లేచిపోవును)

మోదన:—(బుడ్డి పాఱవేయఁజూడగ)

పరశురాం:—మోదనా! ఆ బుడ్డిని నేను పాఱవేసెదను (అని పుచ్చుకొని) నీవు విషయగున్నునకుఁ శయ్యను సిద్ధపఱుపఁ బోవుము.

మోద:—(నిష్క్రమించును)

పరశురాం:—(సురాబుడ్డి చేత నిడుకొని) మోహినీ! దీని విషయమున విషయానందుఁడు చాలవర్ణించెనే, దీని రుచియైన మనమేల చూడరాదు?

మోహిని:—అయ్యో! మీరేమైనను చేయుఁడు. నేనుదానిని గంటి తోడఁ గూడఁ జూడను.

పరశు:—మోహినీ! ఏమి యొయ్యారము చేసెదవే? కల్లు నీకుల దేవతకాదా? బోగమువారికి భోగము, సంభోగము, వైభోగములన్నియు దీని నుండియే కదా శోభించును? వేశ్యాజన జీవనౌషధము కాదె యీ మద్యము?

మోహిని:—స్వామీ! నీచులై తులువలై పొట్టలు పోసుకొనుచుండు వెలయాండ్రు చేసిన తప్పులకు మీరు వేశ్యాకులమునే నిందించునది మిగుల గర్హితమగును. ఇప్పటి కాలంబున—

పరశు:—(అడ్డగించి) మోహినీ! ఇంక నీ వ్యాఖ్యానమును మాను

మంత్రుని దోఁకవలె పెంచఁగలవని నాకుఁ దెలుసును. చాలింపుము. మద్యపానంబునఁగల్గు మత్తున కన్నను, నీ కుల పక్షపాతపు మత్తే యతిశయమైయున్నది. ఇట్టి యుపన్యాస పరిలాపమును వదలి మేలగు రాగాలాపనఁ గావించి, సారాయి మయికమున కన్న నెక్కుడగు సంగీత మయికమును మాకుఁ గలిగింపుము.

3 విట:—అవును. మోహినీ! నీ నామమునకు సార్థకంబగు మోహన రాగమును బాడుము.

4 విట:—మోహనకన్న కేదారఁ బాడినఁ బంచదార చప్పరించి నట్లుండును.

శంభు—మీ కేదార— జలధార—గాంధార—లు, వట్టి రసము లేని నీళ్ళురా. రసము నీళ్ళు రెండును పోసఁగి కడుపునిండించు నట్టి రాగమును, గోరరాదా?

పరశు:—అది యేదియో నీవే చెప్పుము.

శంభు:—ఇంకేదుండును? కాఫీ.

కబీరు—(లోపలినుండి కాఫీరాగమును పాడును)

మోహిని:—(ఆలకించి) అదిగో! కాఫీ—

ప్రవేశము—కబీరు.

కబీరు:— (అనుబంధము 35.)

అందఱు:—(లేచి) యోగినాథా! వందనము (అని మ్రొక్కుదురు)

కబీరు:—మీకు శుభమగుఁగాక.

మోహిని—యోగీశ్వరా! ఈ పీఠమున నాసీనులై నన్ను ధన్యను జేయుఁడు.

కబీరు—కూర్చుననును.

పిటులు-పరశు, శంభు } అందఱు వెడలిపోవ నుద్యుక్తులగుదురు.

కబీరు:—(వారిని నిలిపి) సోదరులారా! మీరేల పోయెదరు? మీరున్నారనియే నేను ప్రీతితో వచ్చితిని. నారాక మీకు కుడుకుగాఁదోచెనేని నేనే వెడలిపోయెదను.

శంభు:—రాంకబీరుగారు! మీ దర్శనము మాకుఁబుణ్య నిదర్శనమై మీ సన్నిధి మాకుఁ బెన్నిధియై, యుండగ, మీ యాగమనము మాకెన్నటికిని యవగణనము కానేరదు. మా సామీప్యమే మీకు నసహ్యమగునని మేము పోవఁదలంచితిమి.

కబీరు:—సోదరులారా: మీ యందఱి సేవనేఁడు నాకు లభించినందునకుఁ గృతార్థుఁడనయ్యెదనని నమ్మిసంతసించెదను. మీ వినోదములకు నేను భంగము నొనర్చువాఁడను కాను.

పేత్:—భోగ్నాచాహియె దునియాంకాసుఖ్-పుణ్య పురూష్కా పూజర్కు। జానా చాహియే పయానింద్ సే-
జ్ఞానానంద్ కా భోజర్కు॥

మోహిని:—యోగిచంద్రా! ఆకస్మికంబుగా మీరీ దాసి యింటికి విచ్చేసినందున, నేను జేయవలసిన యతిథి సత్కారమునకు లోపము కలిగెనని నేను వగచెదను.

కబీరు:—మోహినీ మాతా!

మోహిని:—యోగీంద్రా! నన్ను మాతాయని మీరు సంబోధించితిరేని నా యుపచారమగును. నేనొక దాసిని.

కబీరు:—అమ్మా! వనితా సంతతియంతయుఁ జగన్మాతను జ్ఞప్తికిఁ దెచ్చుచుండగా, నిన్ను మాతాయనరాదా?

ఇస్‌సార్ ఎ గధా—స్త్రీకు కస్‌మాన్తా।
రహీమార్ ఎ ఖుదా—స్త్రీకు సమ్‌జాన్తా

మోహిని:—యోగీంద్రా! మీభావమెట్లుండినను మీరు నన్ను మాతా యనిన నన్ను మీరు శిక్షించునట్టి బాధనాకుఁ గలుగుచున్నది.

కబీరు:—అమ్మా! నిన్ను శిక్షించుటకే రాముఁడు నన్నుఁ బంపియున్నవాఁడు. అతిశయంబుగఁ బ్రేమించునట్టిదియే నిజమగు శిక్షయనఁబడును.

గీ॥ విపులకామ మోహంబులు- వీఁగుకొఱకు
కామరాజొసఁగు మనకుఁ గాయశిక్ష
విపుల కామ మోహంబులు-వీఁగుకొఱకు
రామరాజొసఁగు మనకుఁ బ్రేమశిక్ష

అమ్మా! కాయశిక్ష దురాత్మకు నపాయము. ప్రేమశిక్ష ముక్తికి యుపాయము.

మోహిని:—మహాత్మా! మీతో సంభాషించునంతటి యోగ్యతాశక్తి నాకుఁజాలదు. నాయొక్క మనోవిచారమును మీతో మనవి యొనర్చుటకు నా కాజ్ఞ యియ్యవలయునని వేఁడుదానను.

కబీరు:—అమ్మా! నీ యిష్టము వచ్చిన విషయము నడుగుము.

మోహిని:—మహాత్మా! వేశ్యా జాతి యేతీరున నేర్పడినదో నాకుఁ దెలియఁజెప్పుఁడు.

కబీరు:—అమ్మా! సృష్ట్యాదియందు బ్రహ్మజ్ఞానులైన యార్యులకుఁ గులము జాతి యను భేదములే యుండలేదు. వారాచరించుచుండిన వ్యవహారములయందు గుణభేదములు

మాత్రముండెను. ఆ గుణకర్మ విభాగముల యందే యార్యులు చతుర్వర్ణములను నిర్ణయించిరి. ఆ సమయంబున వేదవిదిత ధర్మంబులను వదలి పెట్టి యవివాహితలై రాజసేవజేయు స్త్రీలకు వారస్త్రీలనియు, ధనికుల సేవమొనర్చు వనితలకు గణికలనియు, నలంకారములంగావించుకొని, హాస్య శృంగారములచేత బాగసుగుల్కు స్త్రీలకు వేశ్యలనియుఁ బేర్లుపెట్టిరి. దేవలోకంబున నప్సరసాంగనలు వివాహములు లేక స్వేచ్ఛగను సౌఖ్యంబుగను చరించుచున్నారను పట్టిపురాణ వాక్యంబులను మాత్రము విని, యప్సరసలయొక్క జన్మ పరిచారస్థితులను విచారింపక, దేవలోకమెట్టిదియో దేవలోక నివాసులెట్టివారగుదురో, యను విషయములనే పరిశీలింపక, "పులినిజూచి నక్క వాతఁబెట్టుకొన్న" విధంబుగ, భూలోకమందలి కొందఱుస్త్రీలు, వివాహములు చేసుకొనకను, బ్రహ్మవాదినులుగ నుండకను, స్వచ్ఛందవృత్తుల నవలంబించి దైవమును మఱచి, ధర్మమును నిరసించి, గృహిణీ పతివ్రతలను ధిక్కరించి, వ్యవహరించుచున్నవారు ఈ స్త్రీలే స్వయంకృతాపరాధులగు వేశ్యలు.

మోహిని:—స్వామీ! దైవనిందితమై, యధర్మసంకలితమైన ప్రచారముగల యీ వేశ్యాజాతి, మాసిపోవుట కేమైనను మార్గము కలదా?

కబీరు:—అమ్మా! వేశ్యాస్త్రీలు తమ వృత్తిగుణంబుల నెపుడు విడుతురో, యప్పుడే వేశ్యాజాతి సహితము మాసి పోవును. ఇతర జాతులవారియందు ఆర్యనిర్ణితంబులగు వేద ధర్మములకుఁ గట్టుపడిన స్త్రీ లేకతిగ సద్విద్యలు నేర్చి,

వివాహములను జేసుకొందురో యుదేవిధంబుగ వేశ్యా
జాతి వారు సహితమాచరింప వలయును. ఇట్టి స్థిరసంక
ల్పము వేశ్యాస్త్రీలకుఁ గలిగెనేని, వేశ్యాజాతి నశించిపోవుట
యే కాక దేశముయొక్క సుస్థితి సహితము మారిపోవును.

**మోహిని:**—స్వామీ! ముక్తినిఁగోరునట్టి వేశ్యాస్త్రీలకు సాధన
మార్గమేదియో కరుణించి యానతియ్య వేడుదానను.

**కబీరు:**—అమ్మా! తెలిసి చేయునట్టి ముక్తిసాధన మార్గమందలికి,
నొక్కటియేనై యున్నది. వేశ్యలకు స్వాభావికంబుగ నైన
విషయజ్ఞానంబును, పెండ్లాడిన భర్త లేకున్నను దేహ
ప్రాణంబులను రక్షించుకొనుట యందు ధైర్యంబును
ధనము నార్జించుటయందు శ్రద్ధయును, కోరినధనము
నియ్యని పురుషుఁడు మన్మథుని వంటివాఁడైన నతని నిరసిం
చునట్టి నిగ్రహంబును సమకూరి యుండును. మోక్ష
సాధనకు ముఖ్యగుణంబులగు నీ జ్ఞానధైర్యశ్రద్ధానిగ్ర
హంబులను, పరపురుషునిఁ బొందు సాధనయందుఁ
బ్రవర్తింపఁజేయక పరమపురుషునిబొందు సత్య ధర్మమా
ర్గంబులోఁ బ్రవర్తింపఁజేసితేని, వేశ్యలు కడుశీఘ్రంబుగ
ముక్తులగుదురు. మాయీ! ఇంతకు దాహ మార్పుటకు
నీరు దెచ్చియిమ్ము.

**మోహిని:**—(శంభునాథంతో) శంభునాథంగారు! ఒకపాత్రను
గైకొని, ఎదుటనుండు బావిలోని జలముఁదెచ్చి యోగీ
శ్వరులకు నివ్వుఁడు.

**కబీరు:**—అమ్మా! నీవే తెచ్చియిమ్ము. నీ చేతితోడనే నీయింట
నున్న జలమునే నేను పుచ్చుకొందును. లేకున్న నేనొం
డు చోటను కరిగెదను.

మోహిని — (లోనికి బోయి నీరు తెచ్చియిచ్చును.)

కబీరు — (త్రాగి సంతసించి) మాతా! రాముఁడానందించెను.

శంభునాథం — యోగీంద్రా! మీరు త్రాగగ మిగిలిన తీర్థము మాకు ననుగ్రహించి, మమ్ముల నుద్ధరింపుఁడు.

కబీరు:— సోదరులారా! మీరు నిర్భీతిగ నీ నీరును ద్రాగెదరా?

శంభు:— త్రాగెదము స్వామీ!

కబీరు:— అయ్యలారా! వేశ్య యింటిదీనిని, తురుష్కుఁడని పిలువ బడు వానిచేతినుంచి, మీరు పుచ్చుకొనినారని మీ సమాజమువారికిఁ దెలిసినప్పుడేమగునో చెప్పుఁడు.

విటులు:— (ఒకరిముఖము నొకరు చూచుకొందురు.)

శంభు:— స్వామీ! మమ్ములను గులమునుండి బహిష్కరించెదరు.

కబీరు — అట్టి బహిష్కారమును మీరు భరింపఁగలరా?

శంభు:— సాధ్యముకాదు స్వామి

కబీరు — అందుచేత, నేను చేసినది చేసిన మీరు తపింతురు. నేను చెప్పినది చేసిన మీరు తరింతురు—

జీత్॥ కబీర్ కరాసో కరింగె తో మరింగె॥
కబీర్ కహాసో కరింగె తో తరింగె

శంభు — యోగీశ్వరా! మీరు చెప్పినట్టి దానినే సమాచరించెదము. సెలవిండు—

కబీరు:— సోదరులారా! మీరీ మోహినీ మాత యింటికి నేమి కోరి వచ్చెదరు?

శంభు — ఆనందమును గోరివచ్చెదము స్వామీ—

కబీరు — మీ దేహములు శాశ్వతములా?

శంభు:— శాశ్వతములుకావు స్వామీ—

కబీరు:—దేహములే యనిత్యంబులయినప్పుడు మీరు కోరెడు యానందము నిత్యమగునా?

శంభు:—కాదు స్వామి-

కబీరు:—నిత్యమయిన యానందమున్నదా లేదా?

శంభు:—మాకుఁ దెలియదు దేవా!

కబీరు:—మీ కులమును మీ రేమని చెప్పుకొనియెదరు?

శంభు:—మేము బ్రాహ్మణులము.

కబీరు:—బ్రహ్మము నిత్యానందమగునని మీకు దెలుసును కదా?

శంభు:—ఈ మాటను విని తెలిసి యున్నారము స్వామి.

కబీరు:—మీరు బ్రాహ్మణులై, బ్రహ్మము నిత్యానందమని యెఱిఁగియు, మీరు విషయదాసులయి ఆశాపాశంబుల వశులై, పరసేవాసక్తులయి పరబ్రహ్మసేవా నిరస్తులై, మిమ్ము లను రక్షించుటకుఁ గంకణముఁ గట్టుకొని యుండు ప్రేమంపు తండ్రిని రాముని విరోధించి ప్రేమలేని దత్తు తండ్రిని కాముని, యారాధించుచున్నారే మిమ్ము నేమనవలయును?

శంభు:—మేము తెలిసియుఁ దెలియని మూర్ఖులము స్వామి

కబీరు:—మీరు మూర్ఖులు మాత్రమేకాక భ్రాంతులు నగుదురు. ఈ మోహినిమాత మిమ్మును జేరఁబిల్చుచుండునది మీ యందముకా? లేక మీ యర్థమునకా? చెప్పుడు.

శంభు:—అర్థమునకే స్వామి.

కబీరు:—సోదరులారా! అర్థమునే యాశించు స్త్రీ మీకు నానందము నివ్వఁగలదా? మీరు రెంటికినిఁదప్పితిరే? నిత్యానందమునుఁ గోరకనే పోతిరి. కోరిన యనిత్యానందమును

బడయు లేదు. వెలయాలగునది ధనముఁ గైకొని, విధి లేక సాకిన తల్లికి భీతిల్లి ధనాశా పిశాచంబునకు దాసియై మనస్సులోన నొచ్చుకొనుచు, మీ దుష్కామ క్రౌర్యంబుల కనురక్తికాని శక్తి కాని చాలక, మిమ్ముల నుమీ రిచ్చిన ధనమును తిట్టుచు, శపించుచు కంట నీరొలుక విలపించుచు మీ సేవజేయునే? సోదరులారా! ఈ మోహినీమాత యొక్క హృదయము వేద్యమగుటకు చేతులు జోడించి పరబ్రహ్మను ధ్యానించుచు మోహినీమాతను దిలకింపుఁడు.

శంభు
విటులు } (చేతులు మోడ్చి మోహినిని జూచెదరు)

కబీరు:—సోదరులారా! కంటిరి కదా! ఈ సుదతీమణియొక్క బాధ—వేధ—ఈ యమ యంతరంగములోని యాతనయంతయును వేద్యమాయెనా

శంభు
విటులు } (కబీరుని చరణముల మీదఁబడి) మహాస్వామీ! మీరు మా యజ్ఞానాంధకారంబును హరియించి సంరక్షించితిరి. మీ యుపదేశంబున మాపుణ్యముదయించెను. ఇఁక మేము శ్రీరామసేవ యగు మీ చరణసేవనముఁ బాసి యుండము.

కబీరు:—సోదరులారా! మీకు మనస్సుకలదేని రామభజనాపరులై చరింపవచ్చును. (అని పోన నెంచును)

మోహిని:—(కేలుమోడ్చి)

శా॥ స్వామీ! మీ యుపదేశ వాక్యములచే
స్వాంతంబులో నుండు నా
కామంబంతయు దగ్ధమాచు సిద్ధమై

కాంక్షాతి మోక్షంబుకై
ప్రేమం బొందితి నాకుఁ గల్గు ధనముఁ
వేడ్కారు చిత్తంబుతో
శ్రీ మానాథున కప్పగించి యిక నిన్
సేవింప నేతెంచెదన్॥

యోగిచంద్రమా! నా సర్వస్వము శ్రీరామునకు సమర్పించి మీ పాదసేవ యొనర్చుటకు మీవెంట నే నరుదెంచెదను. అనుగ్రహింపుఁడు.

పాట॥ (అనుబంధము 36)

కబీరు:—మోహినీ మాతా! నీ మనస్సునకు సౌఖ్యమిచ్చు కార్యమును నేను వలదనఁజాలను. నీ యిష్టము. మనమందఱము హరి భజన యొనర్చుదము.

వృత్తగీతము.

వనరుహ నయనా! వారిధి శయనా
జనతా భరణా జానకి రమణా
రామా! శుభ నామా
కరుణా భరణా కౌశిక సన్మానా
హరిశశి నయనా! అరికుల దమనా!
సురనుత చరణా! కరివరభరణా!
అంచిత సుజ్ఞానా నిదానా!
కరుణా భరణా కౌశిక సన్మానా!

# చతుర్థాంకము — ద్వితీయరంగము

ప్రవేశము-కబీరు-కమాల్-శిష్యులు శంభునాథ్ మొదలగువారు

కబీరు:— పాట.

(తెర యెగయగ-స్త్రీ తిరుగలి త్రిప్పుచుండును)

స్త్రీ:— పాడుచు తిరుగలి విసరుచుండును.

కబీరు:— రామా నీకు నింతటి వైరమా!

కమాల్:— జనకా! ఉన్నదున్నట్లు నీవేల ఇంత సంకట పడియెదవు?
నీకేమి బాధకలిగినది?

కబీరు: గీ॥ నా సహోదరులందఱు గాసిఁ గనుచు
భీకర భవ బంధనముల వేధఁబడుచు
మరణమొందెదరు సంతాప కరణిఁజూచి
యోర్వలేక నే నడలెద నో కుమార!

సీ॥ మృత్యువు తనచేత నిత్యముఁ విసరెడు
తిరుగలియగునట్టి ధరయునింగి
నడుమఁ జిక్కుచు-సొరగి నలిఁజెందువారలే
తండులంబులమాడ్కి- ధరణి జనులు
యెఱుఁగరే యింతైన తరియించు మార్గంబుఁ
నోరార హరిపేరు నుడువలేరె?
రాముని భజనంబు దామెఁ జేయగలేరు
పనులు చేసిన నొప్పఁ బడయలేరు

గీ॥ రామ! నీ పుత్రులే వీరు రాళ్ళక్రింద
నలిగి నీల్గంగఁ జూచెదే నళిననేత్ర!
ద్వేష మిం తేల వీరిపై శేషశయన!
భరణ భారంబు నీదెకా, భక్తవరద!

కబీరు
కమాల్ } పాట—ఇద్దఱు పాడునది ( అనుబంధము 36. ఎ )

కం॥ జనకా! ఏల విచారము?
కనుమా! సలుగని గుఱ్ఱములు కలవా నదుమఱ
తనుఁబాయక భజియించెడు
మనుజులఁ బాలించు శౌరి మానని ప్రీతిన్॥

జనకా! ఆ తిరుగలియొక్క యడుగు రాతికి నడుమ నుండు గుంజకు నంటుకొనియుండు గింజలను జూడుము. కొంచె మైనను గాసిఁగాంచక భద్రమొంది యున్నవి. ఈ మాయా మృత్యువు రామభక్తులను భంజింప నేరదు.

కబీరు
కమాల్ } ఇద్దఱును పాడుచు నడచెదరు.

(ప్రవేశము రుద్రశర్మయను బ్రాహ్మణుడు-సుంక వేషమున- దుస్సుం నాడున)

రుద్ర:—(దుఃఖమున నరుదెంచి, కబీరునకు సాష్టాంగదండమునిడి) హాజ్రత్! పీర్ సాహెబ్—నేను మిక్కిలి యాపదలో జిక్కి దుఃఖించుచున్నాఁడను. మీరు కరుణించి, యీ క్షణంబుననే నా వెంట నరుదెంచి, నన్ను రక్షింప వేడెదను.

కబీరు:—సోదరా! రాముఁడందఱిని రక్షించును. నీ కెట్టి యాపద సంభవించియున్నది?

రుద్ర:—స్వామీ! నా కుమారుఁడు పాతాలాలి గుట్ట నెక్కిపోయి యొందునకో యొక గుహయందున్నాఁడు. వాని గొంతును కొక సర్పము చుట్టుకొని యున్నది. సమీపించినవారిని గాంచి బుసకొట్టుచున్నది. చూపఱు లందఱు భీతుళ్లై నా కుమారునిఁ గాపాడు వాడు మీరే యనిదృఢంబుగ నుడువు చున్నారు. దయచేసి మీరు నా వెంటరావలయును.

కబీరు:—(లోన నవ్వుకొని) సోదరా! నీకుఁ గుమారుఁడే లేఁడే?

రుద్రి:—స్వామీ! నేను నాయన్నకుమారుని నా కుమారుఁడే యందును.

కబీరు:—నీ కన్నయును లేఁడే?

రుద్రి:—(చిక్కుతో) స్వామీ! నా జాతి భాయీని నేను "అన్న" యనెదను.

కబీరు:—సోదరా! నీ జాతి యేది?

రుద!—స్వామీ! చూచినఁ దెలియదా? నేను మహమ్మదీయుఁడను కదా?

కబీరు:—నేను చూచినాఁడను. నాకుఁ దెలుసును. నీవు బ్రాహ్మణ నాయకుఁడవు.

రుద్రి:—స్వామీ! నా భాగ్యమిది. మహమ్మదీయుని మీరు బ్రాహ్మణుని జేసితిరి.

కబీరు:—అయ్యా! నీకు జందెమున్నదే? నీవు మహమ్మదీయుఁడ వెట్లగుదువు?

రుద్రి:—(ఆశ్చర్యముగ) జందెమెక్కడ నున్నది స్వామీ?

కబీరు.—నీ జందెము నీ నడుమున నున్నది.

రుద్రి:—(నవ్వి) స్వామీ! జందెమును బ్రాహ్మణుఁడు నడిమికి గట్టుకొనునా?

కబీరు:—అయ్యా! సమయము వచ్చినప్పుడు భుజము నెక్కియుండు జందెము నడిమికి దిగును.

రుద్రి:—అంత సమయము నాకేమి వచ్చినది స్వామీ!

కబీరు:—నీ బాకును దాచి నీ నడుమునకుఁ గట్టుకొను నట్టి సమయము నీకు వచ్చినది.

రుద్రి—(తెల్లబడి) బాకు? బాకు నాకెందుకు స్వామీ?

కబీరు:—కబీరును బొడిచి చంపుటకు

రుద్రి:—శివ! శివ! మిమ్ములను నేను చంపువాఁడనా?

కబీరు:—శివ! శివ! యని మహమ్మదీయుఁడు పలుకునేమయ్యా?

రుద్రి:—నన్ను మీరు బ్రాహ్మణుని జేసినందున, వెక్కిరించుటకై "అల్లా" కు మారుగ శివ యంటిని అంతనే! మీరు మహమ్మదీయులై "రామ" యను చున్నారు కదా? నేను "శివ" యంటిని.

కబీరు:—అయ్యా! నీవు మహమ్మదీయుఁడవైన, సమాజముయొక్క విధానము నడిగెదను చెప్పెదవా?

రుద్రి:—(భీతిల్లి-దిట్టయై) స్వామీ నా కుమారుని గాపాడునట్టి యిష్టము మీకు లేదని తెలిసెను. నా "అల్లా" పేరు జెప్పుచుఁ బోయి నేనే వానిని గాపాడెదను.

కబీరు:—సోదరా! మొదట నిన్ను నీవు కాపాడుకొనుము.

రుద్రి:—నాకే మైనది?

కబీరు:—సోదరా! రుద్రిశర్మ!

రుద్రి:—ఏఁడీ? ఎవ్వఁడా రుద్రశర్మ (అని యేమి తెలియని వానివలె ను వెదుకఁబోవు వాని వలెను పరువిడుచుండ)

శంభునాథం:—(రుద్రశర్మను పట్టుకొని) ఓరీ! దుష్టబ్రాహ్మణుఁడా! నీవు సరిగ నిలువుము లేకున్నఁ జెడెదవు.

రుద్రి:—(తడఁబడుచు దిట్టపడి) నన్ను విడువవయ్యా నాతో నీకేమి పనియయ్యా?

పరశురాం, శంభు:—(రుద్రశర్మ నడుమును తాకి,) ఉన్నది! ఉన్నది!

(అని గుడ్డలు విప్పి బాకును వెలిపఱతురు)

శంభు:—(బాకును పైకినెత్తి) ఓరీ రుద్రశర్మా! క్రూరకర్మా! యీ బాకు కథ నిజముగ నడిపెదవా? లేకున్న (అని కటారినెత్తి బెదరించును.)

రుద్ర:—అయ్యా! నీకుగాని యీ కటారికేఁగాని నేను భయపడు వాఁడనుకాను. నేను భయమును జంపియుండుట చేతనే కబీరుగారిని జంపనుపూనుకొంటిని. సత్య స్వరూపుఁడగు కబీరుస్వామి సాన్నిధ్యమున నేనుండుటచేత దైవభీతిచేత సత్యముగాఁ బల్కి ఏరి శరణు వేఁడెదను.

కబీరు:—సోదరా! రాముని నమ్మి, రాముని గొల్చి రామునిజేరి యుండు కబీరుని మీరెవ్వరును చంపలేరు. అంతటి యాపే క్ష మీకుఁ గలదేని, యిదిగో నాదేహమును నేనె మీకు నప్పింపఁ గలను. దీనిని గోయుఁడు. నుంటఁబూడ్చుఁడు మంటఁ గాల్చుఁడు నేను సంతోషింతును.

రుద్రశర్మ:—(కబీరునకు నమస్కరించి) మహాత్ములారా! మీ మహిమాంబును, సమరస ప్రేమాంబును నరయలేని యీ యూరి మూర్ఖులంధకార కూపంబునఁబడి తపించుచున్నారు. నేనవివేకినై కలుష కర్మకు నొడిగట్టితిని. నన్ను మీరు క్షమించి రక్షింప వలయునని ప్రార్థించువాఁడను.

కబీరు:—సోదరా! నీకు రామశిక్షయే రక్షణంబగును. మనమంద అముమ రామకీర్తన నొనర్తము

అందఱు:—రామభజన చేయుదురు.

(అనుబంధము 37)

———

## చతుర్థాంకము—తృతీయరంగము.

### మహమ్మదీయులు—హిందువులు.

మాల్వీ—వింధ్యావలం

మాల్వీ:—వింధాపెలం ఘూరు మీూరు పాలాధూరం వష్షినారే మీూకేపేమమూ? మీూ ఘురు రామానంద ఖైరీయత్ వుంఘాడా?

వింధ్యా:—మాల్వీసాబ్! మీూగురువున్నట్టే మాగురువున్నారు.

మాల్వీ:—మాకీ ఘురూ కోన్ హై? బే.

వింధ్యా:—కబీరుఁడు.

మాల్వీ:—అరే ఘూత్ వాఢు కబీర్ మాకి ఘురు; యెంఘుకవుఢాడు? మీూరే బేవకూఫులు వాణి పాం పకొడ్కే పూరుఘు పేస్తారు.

వింధ్య:—మాల్వీసాహేబా! మా వారిలోఁ దెలియని మూర్ఖులే వానిని బూజించెదరు కాని, హిందువులందఱు నెన్నటికిని వానిని బూజింపరు.

మాల్వీ:—మీూరూ పూరుఘూకరో లేఖుంటే జహాన్నంమెమగో మేం కబీరును మా మసీజ్ద్ లో కదం పెట్టనియ్యాం.

వింధ్య:—మేముకూడ మా దేవాలయములలోనికిఁ గబీరును కాలు పెట్టనియ్యము.

మాల్వీ:—వింధాపెలం! నేణ్ పేప్తాస్ ఘూను వాఢు కబీర్ ముసల్మాన్లకీ ఖిలాఫ్. హింఘువుకీ ఖరాబ్. హిన్లాఆఢు యీూ గాంలో యిత్నాధినాల్ పానాల్ పెట్కోని జిందా వుంఢాడే ఇది బడి ఆచ్ఛర్యం ఘూను నీ తాతఘనం యేం పెప్పు?

వింధ్యా:—నిజమే సాహెబ్! ఆ కబీరుని యూరు వెడల గొట్టునట్టి యుపాయమును మేము చేసియున్నాము.

హాల్వీ:—అచ్చా! అధియేం అప్నా యమ్మో. హింటూ౯ పెప్పం.

వింధ్యా:—మీరు మహమ్మదీయులు మాకు సహాయపడునట్లయిన మా యుపాయమును మీకు చెప్పెదను. లేకున్న మాచేత నైనది మేమే చేసెదము. అయినది కాని.

హాల్వీ:—అజీ మహారాజ్! నేఁ ఘుట్ బాత్ షెప్తా౯ హినూ-కబీరు సత్యానాస్ అమ్యే మస్లత్ కు మేం జేషక్ కుమ్మక్ ఉంతాం హాట్లాహైతే, తమాం ముస్సల్మా౯. హాయం హాట్లా ఖాఖుంతె మీాఁన్ కేుం భోట్లాడి షస్తాం ఇది నిజ్జం.

వింధ్యా:—హాల్వీసాబ్! ఈ పొద్దు సాయంత్రినుంచి, మూడు దినములీ యూరిలోని దుకాణములన్నియు మూయవలయును. హిందూవర్తకుల యంగళ్ళను నేను మూయించెదను. మహమ్మదీయ వర్తకుల దుకాణములను మీరు మూయించవలెను.

హాల్వీ:—అరే డవానా! హొత్రిహైవా౯ మూకల్ షెప్తావ్? దుకాన్లు బంద్ షేస్తే కబీరు షస్తీ పోథాథా? వెహిరిహాయ్యా! హెూరి హెూరి హోట్లా మస్లహాత్ షెప్తివ్ ఇంఖాపాల్ బస్ బస్ చలోజి హోస్త్రిజి.

వింధ్యా:—హాల్వీసాబ్! పూర్తిగ వినుము. మేము ముందఱము యోచించి కబీరు వ్రాసినట్లు దిక్కుదిక్కుల సాధువులకుఁ బత్రికలు వ్రాసి పంపియున్నారము. రేపటిదినమే కబీరు గొప్ప రామోత్సవమును జరుపుననియు, భక్తులందఱు తప్పక రావలెననియు వ్రాసినాము. అందఱి కాతిథ్యము జేయును

బండ్లు బండ్లు భోజన సామగ్రిలు కావలసి వచ్చును. అంగళ్ళ వారొక్కరును వస్తువులేమియు విక్రయింపక పోయిరేని, కబీరునకు నవమానము, దేశభ్రష్టుత్వము కలుగును. లేకున్న నురి వేసుకొని చాననైన చచ్చును.

మౌల్వీ:—ఐసా మస్లహత్ బోలోజి మహారాజ్! ఇధి ఠీక్ ఠీక్ ధోకా లేఖుంధా ఉంధాది.

వింధ్యా:—(లేచి) సలాం సాహెబ్!

మౌల్వీ:—అల్లేకుం సలాం!

శ్రీ

# "రాంకబీర్" నాటకము.

---

ప్రథమాంకము—ప్రథమరంగము.

స్థలము;—(ప్రవేశము సాధువులు)

సాధువులు:—జయ్ సీతారాం-జయ్ జానకీరాం-

[illegible]

జయజయ సీతాకాంతా రామా
జయజయ యయోధ్యా నాథా రామా
శ్రీమదృషికుల పోషణ రామా
శ్రీమద్రవికుల భూషణరామా
శేషశాయి మునిసన్నుత రామా
భాషాతీత సుగుణాంచిత రామా॥

(సాధువులు స్తుతిచేయుచు నిష్క్రమింపగ పరదా పైకిఁబోవును.)
మందిరమున కబీరు ఖుషాలు కూర్చుండియుందురు.

ఖుషాల్:—నాథా! ఈ యూరికి నిందఱు సాధువు లొక్కపెట్టుగ వచ్చియుండు కారణము నీకుఁ దెలియునా?

కబీరు:—ఆ రామునకుఁ దెలియును.

ఖుషాల్:—గొప్ప యుత్సవ మేమైనను జరుగ నున్నదా?

కబీరు:—ఉండవచ్చును.

ఖుషాల్:—ఇందఱిని విచారించు వారెవ్వరుందురు?

కబీరు:—ఆ రాముఁడు.

(ప్రవేశము కమాల్ ప్రయాణము చేసి వచ్చిన మూటతో)

కమాల్:—(తలిదండ్రులకు నమస్కరించును)

ఖుషాల్: కుమారా! ఏయే క్షేత్రములను దర్శించితివి? నీ తీర్థయాత్ర క్షేమంబుగఁ గొన సాగెను కదా?

కమాల్:—జననీ! ద్వారకకుఁబోయి త్రికోటి తీర్థమును దర్శించి, పద్మనాభ పురంబున విష్ణుదాసుని యింటఁ గొన్ని దినంబు లాదరింపఁబడి, యచ్చటినుండి యీ యూరికరుదెంచినాఁడను. అమ్మా! త్రికోటి తీర్థమున—

ఖుషాల్:—కుమారా! నీ యాత్రావృత్తాంత మూనల వినుదును కాని నీ వాఁకలిఁ గొనియుందువు. తొలుత స్నానముఁ జేయుటకుఁ బొమ్మా.

కమాల్:—అట్లనే కాని (అని చిన్నమూటలో నుండిన పంచెను దీసి విదిలించును. ఒక రత్నము క్రిందపడును. దానిని దీసుకొని) అమ్మా! ఆ విష్ణుదాసుఁ డెంతటి దాతయో చూడుము (అని రత్నము తల్లికి నివ్వఁబోవఁగ)

కబీరు:—కమాల్! అది యేమి వస్తువు?

కమాల్:—జనకా! ఇది చింతామణినిఁ బోలిన యొక రత్నము.

కబీరు:—వృత్తగీతము,

అమూల్యంబగు హరినామము నీ
నమ్మిచు నసలముఁ దెచ్చితివే?।
అమేయ రత్నము క్రయమున కిచ్చి
యదయుఁడ! రాతిని దెచ్చితివే?॥

2. రామ రామ నీ మోమునుఁ జూడగ
రామని యావలఁ ద్రోలఁగుమురా।
ఏమని దీనినిఁ దప్పికి నిచ్చెదు
పామర యగ్గిని ముట్టకురా॥

ఓరీ! అవివేకీ! ఇంటికి నసలముఁ దెచ్చితివికదరా? విష్ణుదాసునకు రామ నామము నమ్మి యాదనకుల ముసలమును దెచ్చితివే? వజ్రము నమ్మి రాతినిఁ దెచ్చితివే? కస్తూరి నమ్మి బూడిదెనుఁ దెచ్చితివే? అమృతము నమ్మి విషమును దెచ్చితివే? ఆ రాతిని చేత నంటకుము. క్రింద బెట్టుము.

కమాల్:—(రత్నము క్రిందవేయును.)

కబీరు:—కమాల్! దానిని నీవెట్లు తెచ్చితివో చెప్పుము.

కమాల్:—జనకా నేను దీనినిఁ జూడను లేదు-అడుగను లేదు—పుచ్చుకొనను లేదు—నా మూటలోని కిది యెట్లు వచ్చినదో యాదియునుఁ దెలియదు. స్నానమునకై పంచెను విదిలించితిని-ఇది నేలఁబడెను—ఇప్పుడే దీనినిఁ జూచితిని-ఇంతకన్న నేకేమియు లేదు.

కబీరు:—సరి-అయినదైనది—దాని నిప్పుడే తీసుకొనిపోయి యా విష్ణుదాసున కొసఁగి పిదప స్నాన భోజనంబుల నొనరింపుము-ఒక గడియ యీ యూరిలోఁ దడయక వెళ్ళిపొమ్ము

కమాల్:—జనకా! రేపు నే నిక్కడ నుండకున్న నెట్లు?

కబీరు:—నీ వెందు కుండవలెను?

కమాల్:—గుంపులు గుంపులుగ సాధువులు వచ్చియున్నారే?

కబీరు:—వచ్చిన నేమాయెను?

కమాల్:—వారు మన యతిథులే?

కబీరు:—వారిని నీవు తోడ్తెచ్చి యున్నాఁడవా?

కమాల్:—లేదు.

కబీరు:—నీవు వేరు విచారము మాని, మారు పలుకక పయనము గమ్ము-

కమాల్:—(పితరులకు నమస్కరించి నిష్క్రమించును)

ప్రవేశము శంభునాథం పత్రికతో

శంభు:—(కబీరు ఖుషాలులకు నమస్కరించి) గురుమహారాజ్! (అనిపత్రికఁజూచి) ఇట్టి పత్రికలు మీరు వ్రాసిపంపి యున్నారా? (అని పత్రిక నిచ్చును)

కబీరు:—(పత్రిక వెనుక కిచ్చి) శంభునాథ్! దీనిని రాముడు వ్రాసినాఁడు.

శంభు:—సాధువులు సంఖ్యకుమీరి వచ్చుచున్నారు.

కబీరు:—రానిమ్ము, వచ్చిన నేమాయెను?

శంభు:—వారికి స్థళము-సంతర్పణము ఎట్లు?

కబీరు:—రాముఁడు చేసినట్లు.

శంభు:—నా కేమి సెలవు? నేనేమి యొనర్పవలెను?

కబీరు:—నీవు నిశ్చింతగఁ బొమ్ము.

శంభు:—(నమస్కరించి నిష్క్రమించును)

ఖుషాలు:—నాథా! ఇదియేమి విచిత్రము?

కబీరు:—ఇది రామ లీలా విచిత్రము.

ఖుషాల్:—ఈ పత్రికల నెవ్వరు పంపియుండవచ్చును?

కబీరు:—రాముఁడు పంపినాఁడు.

ఖుషాల్:—నాథా! ద్రవ్యములేదు – దుకాణములు తెఱవరు– కమాల్ తెచ్చినరత్నముతోఁగూడ వానిని యూరువెళ్ళ గొట్టితివి. ఆ సాధువులు గొంతులమీదఁ గూర్చున్నారు. అయ్యో! ఎట్టి సంకటకాలము వచ్చెను?

కబీరు:—కాంతా! ఇది మనకు మిక్కిలి సంతోషకాలము. ఒకవేళ యిది దుఃఖమని నీవు తలంతువేని కృష్ణభగవానుని వాక్యమును స్మరింపుము. "సుఖదుఃఖే సమేకృత్వా యుజ్యస్వ"

ఖుషాల్:—నాథా! నీవనిన తీరున నేననఁ జాలనే? నా కేమియు దిక్కు తోఁచకున్నది. ఇప్పుడేమిచేయుటకు సాధ్యమగును? నీవేమి యోచించెదవు?

కబీరు:—కాంతా! నేనేమియు యోచింపను. ఎవ్వరిని యాచింపను దేనికిని శోచింపను. ఆ యోచన యాచన శోచన లన్నియు నీశిరమునఁ గుమ్మరించి నాచేతులు శోధించి కూర్చుందును. ఆనాఁడే తెంచిన సాధువులయొక్క సత్కారమునకై నేనును కమాలును దొంగలైతిమి. మాయిద్దరి వంతు తీరినది. ఇది నీ వంతు. ఇది నీభారము. నీవు సమర్థురాలవని నాకుఁ దెలియును.

ఖుషాల్:—నీకెందుకు తెలియకుండును? సమర్థురాలను గాకున్న భావిలో దుమికి యాత్మహత్యకు యత్నింతునా? ఇప్పుడు సయితమాకృత్యమే చేసెదను.

కబీరు:—తరుణీ! ఇట్లేల భీరువైతివి?

ఖుషాలు:—నాథా! ఆడదానిని మఱేమిచేయఁగలను?

కబీరు:—కాంతామణీ! సద్విద్యయును, సత్ప్రివ్రతయుఁ గలసతి సామాన్య స్త్రీ కాదు. పురుషునకట్టి స్త్రీయే శక్తియై, సతియై చెలఁగును. సతి, తాను పరాధీనురాలని తలఁచుటచేతనే శమ-దమ-శాంతి నిగ్రహంబులను సాధించుకొనును. ఇట్టి నిగ్రహంబుగల పరాధీనతయే దీనత్వమును కలిగించును. దీనులగు వారికి భగవంతుఁడు రక్షకుఁడగును. ఇందుచేత సతి యుత్తమంబగు భక్తురాలగును. భగవానుఁడు భక్త స్వాధీనుఁడగుటచేత భక్తియుందే శక్తియుండును. భక్తి శక్తులవలననే ముక్తికలుగును. కావున సతియే ముక్తికి మూలకారణ మగును. ఈ తత్వమును గుఱితించి నీవు భీతిల్లకుము.

ఖుషాలు:—నాథా! నీవేమి చెప్పినను నాకేమియో భయముగనే యున్నది.

పాట (అనుబంధము ౩౦.)

కబీరు:—కాంతా! కృష్ణభగవానుఁ డర్జునున కుపదేశించిన శూరాగ వాక్యము వినుము.

"క్లైబ్యం మాస్మగమః పార్థా నైతత్త్వ యుపపద్యతే।
క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతపా॥"

పడఁతీ! ఈ పదముల నీ మనమున నిడి భీతిని విడనాడి, ప్రీతి ధైర్యంబు లోడఁగూడ రాముఁడు చూపు జాడయందు నీవు నడువుము. నీ వేమొనర్చినను నేను మారాడు వాఁడను కాను. నీకు జయమగుఁ గాక.

(అని నిష్క్రమించును.)

ఖుషాల్:—ఆహా! ఇదెట్లు వచ్చెను? రామచంద్రా! నాపతిని, పుత్రునిఁ బరీక్షించినది చాలక నన్నుఁగూడ బరీక్షించెదవా? రామా! నేను స్త్రీనే? ఏమిచేయఁగలను-నిన్ను బాయక భజింపఁగలను కాని, సాహస కృత్యమింకేది నాకుసాధ్యమగును? రామచంద్రా! భూరిదయాసాంద్రా! ఇదిగో నా దేహ ప్రాణంబులను నీకు సమర్పించితిని. పాపము నీయది పుణ్యమునీయదె సుఖమునీయదె శోకమునీయదె ఏతెంచియుండు సాధువులు నీవె వారిని సత్కరించునది నీవె మాకు పరీభావముఁ గావింపఁ భావించి పరీక్షించువాఁడవు నీవె. రక్షించువాఁడవు నీవె. మృత్యువు నీవె. మనుగడ నీవె. జానకీ నాథా! ఆనాఁడు నే నవివాహితనై యుండి, యీ దేహమును నీ పాదముల కర్పించుటకు సిద్ధమై యుంటినే. ఏలనన్ను వారించితివి? ఈ వికార దేహమును గూప్రమాపక, సంసారంబునఁ బడి సంతాప మొందునట్లు నాకేల పెండ్లి చేసితివి? నీ మంగళ విగ్రహ దర్శనము నాకేల నొసంగితివి? ఇప్పుడు నీవునన్నెడఁబాసి పోఁగలవా? నిన్ను నేను విడుతునా? వదలను.

పాట (అనుబంధము ౪౨.)

రామా! ఏల నాలస్యముఁ జేసెదవు. రమ్ము రమ్ము, నీవు రాకపోయితివేని, నా తల్లి సీతమ్మతో చెప్పి యామె నిన్ను వదలి నా యొద్దకు వచ్చునట్లు చేసెదను. రఘురామా! నీకు శత్రువైన రాక్షసుండైన రావణుండె నీ శక్తిని హరించి, నిన్ను నొంచి పరితపింపఁజేసియుండగా, నీ భక్తురాలను నేను నిన్నేమి చేయజాలను? (నిలిపి విని) రామా! వచ్చితివా (అని మ్రొక్కి) శాంతి-శాంతి యనెదవా? ఎందుకు?

(నిలచి) నీవు నన్ను రక్షించెదవా? నిజమే నా? నీ మాట నమ్ముదునా? (నిలపి చూచి) వలదు నీ వరములు నాకు వలదు. నీవునన్ను రక్షించునది నిజమా యేని, నేను కోరిన దాని నివ్వవలయును. (నిలచి) రేపు సాధు సంతర్పణకు నవశ్యకంబగు సామగ్రి నాకు కావలయును. (నిలపి నవ్వుతో) ఏమి మాటయిది? రామా! పదునాల్గు లోకంబులే నీ చేతియందుండగ, పదివేల సాధువుల భుక్తికి కావలసిన సామగ్రి నీయొద్ద లేదా? మఱి యెవ్వరియొద్ద నున్నది? (నిలచి) ఏమి? విషయానందుని యొద్దనా? ఉండని- నాకేమి? (నిలచి) అవును, వాఁడు నా యన్నయే యగును. అయిన (నిలచి) నేను పోను. విషయానందుని నడుగను- వానికి నా ముఖమునే చూపను. (నిలచి) ఇప్పుడు విషయానందుఁడు నన్ను గుఱుతింపకున్నను, ఫకీరుని భార్య నాదరించు నంతటి ధర్మబుద్ధి వానికి లేదే? (నిలచి) నా ముఖమును జూచినవాఁడు నన్నుఁ బ్రీతించునా? అది యెట్టి ప్రీతి రామా! (నిలపి) నేను పోయిన నంతయుఁ జెలియునా? పోవలయునా? పోదునా? (నిలపి భీతి వినయములతో) రామా! కోపగింపకుము. నా యవివేకమును మన్నింపుము. కన్నతండ్రి బిక్షపైన నాగ్రహించిన నా మొగతివేయు కావలయును? (నిలచి) రామా! నిన్ను నమ్మి నీయాజ్ఞ చొప్పున నే ప్రవర్తించెదను. దేవా! రక్షింపుము, రక్షింపుము.

(అని నమస్కరించి లేచి)

సీ॥ రక్షింపరా; నన్ను పక్షీంద్రరథన: సుర
బృందవందిత యానందరామ;
పాలింపరా; శ్రితపాలకా? సన్నుతా!
పూతచారిత్ర; సాకేతరామ

కాపాడరా; భక్తపాపాళి సంహర్త!
యోగి శరణ్య; య-యోధ్య రామ
భరియింపరా; కరిభరణ! యో మురవైరి
దశరథ పుత్ర! భ-ద్రాద్రిరామ!

గీ॥ నమ్మితిని నిన్నె యో జగన్నాథ రామ!
తలతు సేవింతు నిన్నె కో-దండరామ!
క్షీర జలధి జామాత! శృం-గార రామ!
రమ్ము నావెంట జానకీ-రమణ రామ!

పాట (అనుబంధము 40 పాడుచు నిష్క్రమించును)

## పంచమాంకము—ద్వితీయ రంగము.

విషయుఁడు [illegible]

విషయుఁ:—ఆహా! మోహినీ? నీవెంతటి మోసకత్తెవే; నా బ్రతుకంతయు వ్యర్థము చేసితివి కదవే?

పాట (అనుబంధము 11.)

నా మాన ధనంబులు నీకు నప్పగించితిని. నీ యాజ్ఞానువర్తినై చరించితిని. ఆ పరమేశ్వరుఁడే దిగివచ్చి నాకుపదేశించినను త్యజింపఁ జాలనట్టి సురాపానానందమును నీ యొక్క మాటపైనన వదలితిని. నీవే నా కాంత, నా సంపద, నా సౌఖ్యము, నా ప్రాణమని నమ్మకొని యుంటిని. ఇట్టి నన్ను విడిచిపోవ నీకుఁ గాళ్లెట్లాడెనె? ఓసీ! దుష్ట

కాహళీ! ఎంతటికై లాటకత్తెవే నీవు? నీవు మోహినివా? కామినీ రూప శాకినివి, నన్నకాదని బైరాగి వానిని వెను కొని మాసిన చీరఁగట్టుకొని తిరిపెపు కూడు తిని, నాపే రును పాడుచేసితివి కదవే? ఓసీ! నీవంతగాఁ గులుకుచుఁ గబీరు నొద్దకుఁ బోయితివే? ఆబైరాగివాని భార్యకన్న నీ వు సొగసైన వన్నెకత్తెవనుకొన్నావా? ఆ కబీరుని కాంత యొక్క కాలి నఖము కాంతి, నీ ముఖమందున్నదా?

(అనికూలఁబడును.)

—:♦ప్రవేశము ఖుషాల్‌బీ♦:—

ఖుషాలు:—భాయీ! నమస్కారము.

విషయ:—(దిగ్గున లేచి చూచి) ఆహా! సుందరీ తలఁచినంతనే వచ్చితివా?

ఖుషాలు:—భాయి! ఎవ్వరినిఁ దలఁచితివి?

విషయ:—రాం కబీరు భార్యయగు నాకీవఃణినిఁ దలఁచితిని.

ఖుషాలు:—భాయి! నీవు నన్నేల తలఁచితివి?

విషయ:—మోహనాంగీ! నా మోహినిని నిందించు కోరిధంబున నిన్ను వందించు నానందము పొంది నిన్నుఁదలఁచితిని.

ఖుషాలు:—భాయి! మహనీయురాలగు మోహినిని నిందింపనేల? నన్నుఁ దలంపనేల?

విషయ:—అది మహనీయురాలా? ఆ తులువ కిల్బిషశీల-కల్మషశా-ల-వేశ్యాకుల హాలాహల-అట్టి దుష్టురాలిని దూషింపని మనుష్యుడుండునా? ఇక నీవో ఆ పురందరాది దేవబృందం బె వందింప నలవికాని సుందరివి కావా?

పాట (అనుబంధము 42).

తరుణీమణీ! నీ సరస శృంగారతరంగితంబగు నంగసౌభాగ్యంబును, శరచ్చంద్రికా సమానంబగు నీ ముఖ శోభనంబును, అభినవోజ్వలబింబఫల సదృశంబగు నీయధర మాధుర్యంబును అనంతరత్నాయత కాంతియుక్త నీలోత్పలదళ సన్నిభంబులగు నీలోచనాపరిఫుల్లంబును, మీనకేతనుని మోహంపు పువ్వుల ముల్కులై తళుకులొత్తు నీ కేరిగంటి చూడ్కుల సొంపునింపుల నగ్గించి లగ్గించి, మమత తులంగలింప నీ మహిమాడలంబునఁ గందర్ప సామ్రాజ్య లక్ష్మీవిలాసము నలంకరించు నమేయ సౌభాగ్య ధన్యవు నీవేకదా యని నిన్నుఁదలఁచితిని. వెంటనే నీవువచ్చి నిలచితివి.

ఖుషాలు:—భాయి! నేనును నిన్నే తలఁచి వచ్చితిని.

విషయ:—మేలు మేలు మీనాక్షీ! ... (నిలపి) నీ పేరే యును?

ఖుషాలు:—భాయి! నా సుపుఁడు నన్ను "ఖుషాల్‌బీ" యని పిలచును.

విషయు:— వాహ్వా! నీవు ఖుషాల్—నాకు ఖుషాల్—ఖుషాల్! నీ వెంట నెవరయినను వచ్చియున్నారా?

ఖుషాల్:—భాయి! కంటికిఁ గనఁబడువాఁ డెవ్వఁడును నావెంట రాలేదు. నేనొక్క దానవే వచ్చియున్నాను.

విషయు:—ఇంకనంతెయు ఖుషాల్! కాంతామణీ! నీవు నన్నుఁ దలఁచివచ్చితి నంటివి. అందులకుఁ గారణమేమని నే నడుగవచ్చునా?

ఖుషాల్:—భాయి! ఒక్కటి నిన్నడుగుటకే నేను వచ్చితిని.

విషయు:—తరుణీ! నేను కోరునదేయది. మొదలు కూర్చొను

ము. పిదప నొక్కటికాదు, వెయ్యి వేఁడుము.

ఖుషాల్:—(కూర్చుండును)

విషయ:—మోహనాంగీ! ఇపుడు నీమనస్సునకు వచ్చినది వేఁడుము.

ఖుషాల్:—భాయి! రేపు శ్రీరామోత్సవ సంతర్పణలకు వేలకొలఁది సాధువు లరుదెంచియుండుటచేతను, పురంబున నన్ని దుకాణములును మూసియుండుటచేతను శ్రీరాముఁడు పంపినందున నేను నీయింటి కీవేళయందు నిన్నుఁ దలఁచి వచ్చితిని. మాకు నూరు బండ్లభోజనసామగ్రి కావలయును. ఇదిగో పట్టిక. (అని పట్టిక నందిచ్చి) ఈసామగ్రి యీరాత్రియందే, యిప్పుడే బండ్లకువేసి రామమందిరముచెంతకు బంపుమని నిన్నడుగుచున్నాను. ఏమందువు?

విషయ:—తరుణీ! అడుగవలదు. ఆజ్ఞాపింపుమని నేనందును. అవశ్యము పంపెదను. కాని ఖుషాల్! ఇందుల క్రియధనము విషయమేమని నేనడుగ వచ్చునా?

ఖుషాల్:—భాయీ! ఇప్పుడుకాని మరి యెప్పుడుకాని మా రామునొద్ద ధనము లేదు—ఉండదు—అయిన, నీగడియ కడచెనేని నీవడిగిన దినంబున నీ ధనమును మా రాముఁడిచ్చును. చెప్పుము నీధనము నీ కేనాఁడు కావలయును?

విషయ:—ఖుషాల్ నీ రామధనము, నా కామధనమునకు సమానమెంత మాత్రమునుకాదు. నా యిల్లంతయు నీకిచ్చినను దాని క్రయధనము నేనడుగను. నీవిచ్చినను నేను పుచ్చుకొనను. సుందరీ! ధనమునకు మారుగ నీ వచనమిమ్ము చాలును.

ఖుషాల్:—భాయీ! ఏమని వచనమీవలయును?

విషయ:—సుందరీ! అడుగుదునా?

ఖుషాల్:—నిర్భయంబుగా నిస్సందేహముగ రాముఁ డడుగుమను దాని నడుగుము.

విషయ:—తరుణీ! నాకాముఁడు దారి విడచినకదా నీ రాముఁడు నాయెడకు వచ్చునది? సుందరీ! ఇప్పుడే నేను నాకొట్టు లోనుండు సామగ్రి నంతయుఁ బంపెదను. నీవు పోయి దాని నందుకొని వెంటనే యీరాత్రే మరలి నాయింటికి రావలయును.

ఖుషాల్:—భాయీ! వచ్చెదను.

విషయ:—వచ్చి, నాదేవుఁడు నాకుఁ గలిగించిన తాపమును దొలగించుటకు మారుని పూజచేయవలెను. తరుణీ! ఏమందువు?

ఖుషాల్:—భాయీ! నీవుచేయు యుపకారమునకు మారునిపూజ నేఁడుకు? మారుని అబ్బపూజ చేసెదను లెమ్ము.

విషయ:—శభాస్ సుందరీ (అని ఆనందమున నెగిరి పడును)

ఖుషాల్:— పాట (అనుబంధము 42)

భాయి! నేను పోయివచ్చెదను

విషయ:—నీలవేణీ! నీ యిల్లుజేరుటకు సామగ్రులు నీ రామ మందిరమును జేరినవని నమ్ముము.

ఖుషాల్!—భాయి: నేనును మరలివచ్చితినని నమ్ముము.

విషయ:—తరుణీ! నాచేతిలోఁ జేయివేయుము.

ఖుషాల్:—(చెయ్యిఁదట్టి వెడలిపోవును)

విషయ:—(పరమానంద చిత్తుఁడై) ఓరీ! దస్తగీర్-ఆలంగీర్! షంషేర్-జాంగీర్-భువన్‌గీర్-ప్రతాప్‌గీర్-హుసేన్‌ఫీర్ - రండి రండి (అని యఱచి గొప్ప గంటను వాయించును)

పరివేశము సేవకులు ప్రవేశించుదురు.

సేవకులు:—(సలాములుచేసి) సర్కార్ ఏమి హుకుం?

విషయ:—అరే! మీరు గుఱ్ఱమువేగముతో పారాడి పలుగిడి గిర్నీ నౌకర్లనందఱిని బట్టుకొని బడాకోఠీ దర్వాజాలు తెరచి యందులోనుండు భోజన వస్తువులన్నిటిని బండ్లబండ్లకు వేసి రామమందిరము చేర్చవలెను ఇప్పుడు 5 గడియల రాత్రియైయున్నది. 15 గడియల రాత్రియగులోపల నంతా ఫైసల్ కావలెను. వెళ్ళండి.

సేవకులు:—(సలాములుచేసి నిష్క్రమింతురు.)

---

పంచమాంకము—తృతీయరంగము.

వీధిలో పరివేశము పరశురాం శంభునాథ్.

పరశురాం:—శంభునాథ్! మన గురుమహారాజుగారి మహిమను నేడు పూర్తిగ నేను కనుగొంటిని.

శంభు:—పరశురాం! ఏమి కనుగొంటివిరా?

పరశు:—శంభునాథ్! వచ్చిన సాధువు లిద్దఱిద్దఱిగను నలుగురు నలుగురుగను గుంపులుచేరి వేలకొలది రామమందిరము బైలునం దున్నారు. రాంకబీరుగారు ప్రతిగుంపువారితో డను సంభాషించుచు భజన చేయుచు నున్నారు. మఱియు గలవోట్లయందు నఖండముగ వంటలు సాగియున్నవి. పైవ విగ్రహాలంకారములతి విచిత్రముగా గావించు చున్నారు. ఇందఱు పరిచారకు లేయూరినుండి వచ్చిరో వారెవ్వరో వే

ద్యముకాక చోద్యమై యున్నది. మన యూరివారు హిందువులు-తురకలు-యెఱుకలు-పఱుగెత్తివచ్చి చూచిచూచి ఆశ్చర్యపడి పిచ్చివారైరై మరలి పోవుచున్నారు. నాకేమో యిదియంతయుఁ గలలోఁ గాంచినట్లున్నది.

శంభు:—పరశురాం! నన్నేల పిలువకపోతివి?

పరశు:—శంభూ! ఇప్పు డేమాయెను? రమ్ముపోవుదము? (ఇద్దఱు పోవుదురు)

(శ్రీధపుసాదా స్థైనికిఁ బోవును.)

విషయసంగిని యిల్లు

విషయ:—(యోచనతో) నాకెందుకింత యనుమానము? ఖుషాల్ చేతిలోఁ చేయివేసెను. అది తప్పక వచ్చును. అయినను నామదికి నొక్క విషయము మాత్రము దిక్కుతూలిన శంకను కలిగించుచున్నది. ఆభామామణి నన్ను "భాయి" "భాయి" యనియే కడపటకు సంబోధించెను. నేను దానిని సుందరీ యంటిని. మోహనాంగి యంటిని. తుదకు ఖుషాల్ యంటిని. ఆ మాటవిని నాపై మనస్సులేక యుండెనేని నేను చేసిన యేకవచన సంబోధనలకు నాగ్రహించి నా నోరు నప్పుడే మూయించు చుండెను. ఇదియునుగాక, నేను నాచేతిలోఁ చెయ్యి వేయుమని యడిగినప్పుడు సమ్మతించి నాచేయి ముట్టెను. పతివ్రత-అందున మహమ్మదీయస్త్రీ—పరపురుషునిఁ దాకునా? ఒంటరిగ రాత్రివేళ నన్యపురుషుని యింటికి వచ్చునా? కావున ఖుషాల్ నాకు వశమైనదనుటకు సందియమే లేదు. (అని మరల యోచించి) దీనితలగాల! ఈ "భాయి" సందేహము నన్ను విడువకయుండ నంటుకొని యున్నదే! నేనొక తప్పిదము చేసినందున నింతగ మిడుకు

చున్నాను. ఆచెలువ నాచేతిని పట్టినప్పుడు నేను తటాలున ముద్దు పెట్టుకొనక పోతిని. ఆపనిచేసియుండిన నప్పుడే నా శంకానివృత్తియగుచుండెను. అది లేదు. మా కులములోనే లేనిది నాకెట్లు వచ్చును; బేహారి నిఘంటువు నంతయు శోధించినను ధైర్యశబ్దమే కానరాదు. కాని యింకను సరిప్రొద్దు కాలేదు.

(ప్రవేశము—ఖుషాలు)

విషయ:—(ఆమెను చూచియానందమున) తరుణీ! నీవు నాముద్దు గుమ్మవే. ఆడిన పలుకును దక్కించుకొను చక్కెరబొమ్మవే ఎంత త్వరగ నరుదెంచితివి? ప్రీతియన్న నిట్లుగదా యుండవలెను?

ఖుషాల్:—భాయి! నీకు నాపైనఁ బ్రీతి లేకపోయినను నాకు నీమీఁద ప్రీతి తప్పిపోవునా?

విషయ:—సుందరీ! నాకు నీమీఁద ప్రీతి లేదా? ఆప్రీతి యుండునది లేనిది నే నిపుడే చూపెదను. ఏదీ నీముద్దు నిమ్ము—(ముద్దిడఁబోవును)

ఖుషాల్:—భాయి! తాళుము- నీకు నాపైన నిట్టి ప్రీతి యెందుకు జనించెను?

విషయ:—తరుణీ! నీ మోమునందు ముద్దు కాఱుచున్నది. దానిని గ్రోలుటకుఁ బట్టఁజాలని ప్రీతి పుట్టుచున్నది.

ఖుషాల్:—భాయి! నీభార్య సుశీలయు నీమోహినియు నున్నారే? వారి మోములు నీకు ముద్దుగఁ గానరావా?

విషయ:—వారు మొదట ముద్దుగ నుండిరి. ఇప్పుడట్లలేదు.

ఖుషాల్!—నీ సుశీలా మోహినులయొక్క ముఖము లేమయినను మాఱిపోయినవా?

విషయ:—వారి ముఖములేల మారును? ఉన్నట్లున్నవి.

ఖుషాల్:—భాయి! ముఖము లున్నట్లుండెనేని యందున దొలుత మెలుకుచుండిన ముద్దులిప్పుడేమాయెను.

విషయ:—ఆ తరుణులకే తెలుసును. నాకుఁదెలియదు.

ఖుషాల్:—భాయి! నీ మనస్సును నీవు 'స్వాధీనమందుంచుకొంటి వేని, నీ భార్యకన్న నెక్కుడ ముద్దువచ్చు వారుకాని, యా నందము నిచ్చువారుకాని యెవ్వరును నుండరు.

విషయ:—ఖుషాల్! నా మనస్సు నీ స్వాధీన మయ్యే యున్నదే? నీ ముద్దు వెనుక నది దాచుకొని యున్నదే? నీవు ముద్దుని చ్చిన వెంటనే నదియును వచ్చును. (అనిసమీపించును.)

ఖుషాల్ }
విషయ } పాట (అనుబంధము 44)

విషయ;—ఖుషాల్! నీయెడనాకుఁగల ప్రీతిని నిరూపించుటకు నా కవకాశమిమ్ము. నా కౌఁగిటికి రమ్ము.

ఖుషాల్:—భాయి! దయలేని నీకుఁ బ్రీతియెట్లుండును.

విషయ:—ఖుషాల్! ఇట్లేలందువు.

ఖుషాల్:—విషయా! నీకు

విషయ:—( ఆనందించి యెగిరిపడి ) విషయా! విషయా! అబ్బ భాయి భాయి • యనుచు చంపుచుంటివి. ఇప్పటికిని నీకు విషయాపేక్ష కలిగెనుకా? ఇంక బ్రతికితిని. ఖుషాల్! నా కు దయలేదనుటకు నేనేమి చేసితిని?

ఖుషాల్:—విషయా! నీకు "కుశల" యను చెల్లెలుండెనా?

విషయ:—నా చెల్లెలు కుశల ఉండెను.

ఖుషాల్:—ఆ కుశల యేమాయెను.

విషయ:—నా కుశల చిన్ననాఁడే నాయిల్లు విడిచి పారిపోయెను. మరల నామెరాను లేదు, నేను చూడను లేదు.

ఖుషాల్.—కుశల బ్రతికి యున్నదా?

విషయ:—నాకుఁ దెలియదు.

ఖుషాల్:—విచారించితివా?

విషయ:—నేనే వెదకితిని. వెదకించితిని. కుశలయొక్క పొలకునయే తెలియదాయెను.

ఖుషాల్:—కుశల రాకున్నను, నీవు చూడకున్న నెప్పుడైన నెక్కడైనను, కుశలయొక్క ధ్వనిని వింటివా?

విషయ:—లే...దు. సుందరాంగీ! నాకేమియుఁ దోచదు. నాకొక్కటియు స్మరణకురాదు. ఇంక దడయక మొదటికున్గు నిమ్ము. పిదప నేమైన నడుగుము (అనియాతురపడును)

ఖుషాల్:—విషయా! అరక్షణము తాళుము. ఆతురము వలదు.

విషయ:—ఆ యరక్షణము తాళిన నా మరణమే యగును! రమ్ము! రమ్ము.

ఖుషాల్:—విషయా! నీవు నన్నేమి యడిగెదవు.

విషయ:—ఒక ముద్దు.

ఖుషాల్:—నీ చెల్లెలిముద్దును నీవెప్పుడైన నడిగి యుంటివా?

విషయ:—రామ. రామ. పాపము శాంతమగుగాత! ఖుషాల్! చెల్లెలి ముద్దునడుగు పాపాత్ముఁడెవ్వఁడైనను నుండునా?

ఖుషాల్:—ఉన్నాఁడు.

విషయ:—ఎచ్చట నున్నాఁడు.

ఖుషాల్:—ఇక్కడనే యున్నాఁడు.

విషయ:—ఎవ్వఁడు వాఁడు.

ఖుషాల్:—నీవే (అని ముసుఁగు తీసి తన కుశలారూపముఁ జూపును)

విషయ:—కుశలా! కుశలా! నా ముద్దుల చెల్లెలా! నేను పాపా

త్ముఁడను దుష్టుఁడను. క్రూరుఁడను, నీచుఁడను-ద్రవ్యమదాంధుఁడను. నీ సొత్తు నపహరించితిని. నీమానము నపహరింప నెంచితిని. నన్ను క్షమింపుము. ఈయిల్లు నీది—ఇందున్న సర్వస్వము నీది. నేను నీ సోదరుఁడను కాను. నీదాసుఁడను. ఈ నిర్దయాత్ముని రక్షింపుము. (అని నమస్కరించును.)

ఖుషాల్:—అన్నా! ఇది నీతప్పిదము కాదు. అవిద్యాదోషంబున నెలకొన్న నీ యహంకారాభిమాన స్వార్థక మానసంబులే నిన్నింతకు దెచ్చినవి. ఇల్లుకాని ధనముకాని నాకెందుకు? నీది నీకేయుండనిమ్ము. నేను మాటదప్పుదానను కాను. మారుని యబ్బ భజన—శ్రీరాముని భజనఁ జేసెదవా?

విషయ:—సోదరీ! రమ్ము. కబీరు యోగీంద్రుని గృహమునకు నరుగుదము. ఆమహనీయుని పాదముల బైఁబడి ధన్యుఁడ నయ్యెదను. (అని పోవనెంచగ)

పరిశేషము కబీరు, మోహిని (పాడుచు)

విషయ:—(కబీరునకు మ్రొక్కి) యోగిచంద్రమా! నాచెల్లెలినిఁ కండ్లియాడి మానంశము నుద్ధరించితిరి. దేవా! నేను దైవ సమ్మతముకాని కృత్యముల నెన్నియో యొనరించి, పాతకుఁడనై యున్నాఁడను. మీరు దయార్ద్రహృదయులై నాకుఁ దరణోపాయమును నిరూపింప వలయునని ప్రార్థించెదను. (మోహినిని జూచి) నారీరత్నమా! నీవు నన్ను పలువిధంబులుగఁ గాపాడితివి. ఘోరనరకము చేరువకు నన్నీడ్చుకొని పోవుచుండిన సురాపాన దురాచారమును వారింపఁజేసి నీవు నాకు సోదరివైతివి. (అనినమస్కరించును) (ఖుషాలును జూచి) కుశలా! కాదు ఖుషాల్ మాతా! సద్గురుఁడు తప్ప నితరుఁ డుపరిహరింపఁ జాలని నావ్యభిచార దుర్గుణంబు

ను నీవుఁ బ్రహరించి నాకుదల్లినైతివి. (అని నమస్కరించును.) (కబీరుతో) యోగీంద్రా! రేపటిదినము జరుగనున్న శ్రీరామోత్సవముయొక్క ఫలమును నాకొసంగవలయును

కబీరు:——విషయా? అంతయు రామానుగ్రహమే రమ్ము పోవుదము నాయింటికి.

(అందఱు రామకీర్తన జేయుచునిష్క్రమింతురు.)

---

పంచమాంకము——చతుర్థరంగము.

ప్రవేశము హిందువులు రామోత్సవము.

మేళతాళములతో—భజనతో

పాత్రలు, విషయుడు—శంభునాథం—గణేశరాం—మోహినీ—ప్రజలు

అందరు:——శ్రీరామచంద్ర మహారాజుకు జయమగుగాక.

ప్రవేశము రథసముతో మహమ్మదీయులు

మౌల్వీ:——అరే బాజావాలా! బంద్ కరో తేరా బాజాకు (అని మేళము నిలుపును)

శంభు.——(పాడుచుండును)

మౌల్వీ.——అరే బేవకూఫ్ తుమారా గానా రోకోరే.

అందఱు.——(వినక నడతురు)

మౌల్వీ.——అరే బేదీన్ బందరాన్ అవులాదే! ఎన్నిదఫాలు మీకు చెప్పాలె? మాది మస్జిద్ దఫుర మీ బాజాగానా రోనా మీజై జై హెందూ కబే. హై హై హంటా ఘూడ్దల్కే ఢోల్ ఢారా? మీకు భుద్ధి ఉండాదా లేద్దా? హమారే గప్‌చుప్

నికల్ లేఖుంటే హేన్కాకి చల్. మొహొళం ఆయిస్తే మీకే ఢకల్ ఢెల్సిందా?

శంభు:—ఎందుకయ్యా మీ యాక్షేపణ? మీ యింటికి వచ్చితిమా? మీ వాకిటికి వచ్చితిమా? మేము రాజవీధిలో మా దేవతాయుత్సవమును జేయుచు బోవుచున్నాము. నీ గ్రుడ్డిబెదిరింపులకు మేము భయపడువారము కాము. ఓరీ! మేళగాండ్లారా! వాయింపుడు మీ వాద్యములను.

మహమ్మ:—అరే మేళ్కగాండ్లా! ఖామూష్ పీర్వారీ మహొరత్కెహొని మీ పేఖుత్కెహొత్తి మూఖులాక్కె ఫెత్తేకీహంతే నోరి ఫండుల్‌కి ఘుంఘుల్ ఘుంఘుల్ పేస్తాక్ మాలూం?

శంభు:—సాహెబ్! మేము మావాద్యములతోనిదే దారిగుండా బోగెదము

మహమ్మ:—అరే కాఫర్ నీవు ముంఘూకి ఖాల్ ఫెక్తేవి హంతే దాన్కి నక్కియేస్తాం. ఖబర్దార్.

(ప్రవేశము రాజభటుండు)

రా॥భట:—(శంభునాథునితో) అయ్యలారా! ఏల వృథా జగడ మాడెదరు? ఈవీధి విడచి యా ప్రక్కనుండు వీధిగుండ పొండు.

శంభు:—అయ్యా మేము ముందుకుచేసిన మాదేవుని ముఖమును వెనుక కెన్నటికిని త్రిప్పము. మహమ్మదీయునకు బుద్ధిచెప్పుము.

రా॥భట:—అయ్యా! ఎందుకింత యనర్థము చేయవలెను?

శంభు:—అయ్యా దాస్యపరా! అనర్థము చేయునది మేముకాదు. నీవే యనర్థములు చేయుచున్నావు. దేవునియొక్క భక్తులిద్దరవివేకులై యా దేవుని పూజావిధానముననే జగడములాడి చచ్చుచుండగా వారికి సహిష్ణుతనునేర్పి సమాధానము చే

యను శక్తి లేని రాజసేవకులెందుకయ్యా? నీవు పురరక్షకుఁ డవు కావు, పూరీ భక్షకుఁడవు. మమ్ములను జూచి "యీ దారిఁ బోకు" డనిపలికిన యదేనోటితోఁడ నా మహమ్మ దీయులను జూచి, ఏరిని "పోనివ్వుడు" అని చెప్పలేకపోయి తివే? ఎందుకయ్యా యీ నీచదాస్యమును చేయుచున్నా డవు. మేము నీమాట వినము. నీ తాతమాటవినము. వె నుకకుపోము—ప్రక్కకకు దిరుగము. ఇట్లనే చక్కగ బో యెదము. అయినది కాని. ఓరీ వాద్యములను వాయింపుఁడు

ప్రవేశము కబీరు

పాట (అనుబంధము 45)

కబీరు:—సోదరులారా! ఇదేటివివాదము? పరస్పర ప్రేమను ప్ర దర్శించి, యిది దైవకార్యమే యని యొక్కటఁజేరి యేకభ క్తితో భజింప వలసిన మీరు, శునకములవలె పనికిరాని కలఁతల పాలగు చున్నారే? ఇందువలన మీకు సంతోష మా? దేవునికి సంతోషమా? (మౌల్వీతో) మౌల్వీసాహేబ్! అల్లాకాబందా హిందూహోయా—ముసల్మాన్ హోయా—కో యీహోయా—అప్నాఖుషీ కేసాథ్ ఖిద్మత్ ఎఖుదా అదాకర్ రహాహై ఉస్కాం మే ఖలల్ కర్నేకాఖ్యాల్ హలాల్ హై యా హరాం హైఆప్‌హీఖేత్ సూచాయిమె.

మౌల్వీ:—కబీర్ సాహేబ్! ఏఖ్‌క్ త్ రివాజ్‌కే మాఫిలా హై—హిం దోనో హమారా మస్జిద్‌కా సామ్నే బాజాబజానేకా ద స్తూర్ సహీహై. హంకుస్ మస్‌జూర్ భి నహీహై.

శంభు:—గురుమహరాజ్! దినదినంబును హిందూ మహమ్మదీయు ల విరుద్ధప్రకృతి ప్రవర్ధమాన మగుచున్నది. మాదితప్పిద మో? వారిది తప్పిదమో? యిద్దరిది తప్పిదమో మాకును

తెలియదు. వారికిని తెలియదు. మేము శ్రీరాముని మో
సుకొని వచ్చియున్నారము. ఈ దినముమాకుఁ బ్రాణముల
పైన నాసలేదు. ఎన్నటికైనఁ గోవుప్రాణముల నేఁడే మహ
మ్మదీయ సోదరుల చేతనే పోనిచ్చెదము. ధర్మరక్షణము
కొఱకుఁ గొందఱు మరణించిననే మిగిలిన వారికి క్షేమము
కలుగును. మీమేమియుఁ గలహమునకు కాలుత్రివ్వము.
వెనుకకు పోవ్రనిన పోవము. ఆగామఁ డేమిచేసినను దాని
ననుభవించెదము. (మూకగాంగ్లతో) ఓక్! వాద్యములు వా
యింపుఁడు.

కబీరు:— సోదరా! ఉద్రేకము వలన నేమి ప్రయోజనము? సప్త
తరపాటున నాతురము జెందితివేని, యీ తురుష్క సో
దరులు పోరునకు నిలచెదరు. అందుచేతఁ బ్రాణహత్య జరి
గి యల్లకల్లోలంబగును. శాంతముతో నీమహమ్మదీయ సో
దరులను సమాధాన పరచుటకు ప్రయత్నింపుము.

శంభు:— మహాత్మా! అట్లనేయొనర్చెదను. మౌల్వీసాహెబ్! మే
ము దేవతాయుత్సవమును జేయవలయునా లేదా? చెప్పుఁడు

మౌల్వీ:— జేషక్ - బేషక్ - మీకీ దేవుడూ ఉంఢాడు మాకీదేవు
డు ఉంఢాడు.

శంభు:— ఈ విధిలో మా యుత్సవము పోనిచ్చెదరు కదా?

మౌల్వీ:— ఖుషీతో మీ ఉత్సవం తీస్కోని పోండి.

శంభు:— సాహెబ్? ఉత్సవముతో పోవునప్పుడు వాద్యములను
వాయింప వలయును కదా?

మౌల్వీ:— ఇఖ్కాడానే మీకీమాకీ తకరార్ ఇఖ్కాడా మామస్
జిద్ ఉంఢాధి ఘన్కా ఈపోట మీ బాజాబంద్ బాకీపోట్ల
మీ పసంద్.

శంభు:—సాహేబ్! ఇచ్చట వాద్యములు వాయించిన దేవుడు మిమ్ములనుఁ గోపించునా యేమి?

మాల్వీ:—ఇఖ్కాడా మీారు బాజానిల్ఫితే ధేవుడు మీాకీ ఖోట్టుథాడా ఏమి?

శంభు:—సాహేబ్! దేవునికి వాద్యములు వాయించిన నొక్కటియే, వాయింపకుండిన నొక్కటియే. భక్తియేకదా ముఖ్యమైనది?

మాల్వీ:—హాఁ! హిట్లా షెప్పు. నేఁ హొప్పుకుంతాఁ! హింథా తెల్పీన మీారు హెందూకూ హాధ్యం హాయిస్తారు?

శంభు:—సాహేబ్! దైవభక్తులగువారు తమ భక్తియొక్క యానందమునందుఁ జేయునట్టి యనేక యుత్సాహ కార్యము లందిదియు నొక్కటి యగును. ప్రతి దైవభక్తునకును తన యిచ్ఛకొలఁది దైవపూజఁ జేయు స్వాతంత్ర్యము కలదుకదా?

మాల్వీ:—బేషక్ మీా హింట్లో మీాఆళ్లో మీాకి షాతంత్రం ఉంటాది. మాధి మస్‌జిద్ దగ్గర మాత్రం మేంషెప్పినట్ల హినాలం?

శంభు:—సాహేబ్! ఇచ్చట మా వాద్యములు వాయించిన మీాకేమి నష్టము?

మాల్వీ:—నష్టం గిష్టం మాకీహేగ్గొనద్దు. మాహిష్టం.

శంభు:—సాహేబ్! మీాకు "యిష్టమున్నట్లు—మాకును యిష్టము లేదా?

మాల్వీ:—అల్‌బత్! మీాకీ హిష్టం ఉంథాధి—మాకే యిష్టఉండాది. మీాయిష్టం మాయిష్టం జర్గాలానంతేనే ముష్కీహ్యొద్దాం—మీాకీఖష్టం మాకీ ఖష్టం—దీని నుంపీ ధేషాన్కే నష్టం.

శంభు.—మాల్వీసాహెబ్! దేవతాపూజలు నుత్సవములను మీ యిష్టప్రకారము మీరుచేయుఁడు. మాయిష్టప్రకారము మేము చేసెదము. మీరుచేయునది మేముగాని మేముచేయునది మీరుగాని, యాక్షేపింపరాదు. ఇట్లయిన దేశక్షేమము కలుగును కదా?

మాల్వీ:—హాయ్యా! హిట్లాఖావాలా హానే పెద్దావాళ్ళుఖొట్టు ఖొంటారు. మీకీ భుద్ధిలేదు. మాకీ భుద్ధిలేదు. మీకి సాంఫ్హీలేదు. మాకీసాంఫీలేదు. పెధ్ధావాళ్ళు షెప్పేధె మీజనాల్ భీ హినారు మాజనాల్ భి హినారు. హిప్పుడు మీరు దయాషేస్కి నాల్గు హాస్గులు ముండుాకిపోయి బాజా బజాయింపండి.

శంభు:—మంచిది సాహేబ్ నేను మానారిని విచారించెదను.

మాల్వీ:—అచ్ఛా! మీవాళ్ళ్యకి హాగ్గు హిధి పమాగ్ఘం మాకసీ హూళాక్లాని మాంటుఖాదు నాహూళాక్లాని మాటఖాదు.

శంభు:—హిందూ సోదరులారా! ఇచ్చోట మనము వాద్యములను మాని యేగుగునది బాగని నాకుఁ దోచుచున్నది మీకే మందురు?

హిందు:—నలుదు నందుం, ఇది కాని నిని. వాద్యములు వాయించని చే శ్రీరాముని నిన్నోశికుండి మేము సాగింపుము.

మాల్వీ:—షూాష్త్రవా హాయ్యా! నామాటు నిర్ఘాంతాయనాః నేను మావాళ్ళకి హాగ్గ్గాం: భాయిలో! ఖుదాకేవాస్తే బందా కిత్ కర్కే హమారాగా హిందూ భాయీనాన్క్ జులూస్ బాజాకేసాత చల్నేకు. యిజాజత్ దీజీయే.

మహా:—మాల్వీసాహేబ్! ఐసీ బాత్ ముతలక్ నహీ హోసక్తే హమారా మసజిద్ కా సామ్నే హిందోనాక్ బాజా బంద్

హోజానా చాహియే.

మాల్వీ:—(కబీరుతో) కబీర్ సాహెబ్! మై యెకేలా క్యాకరుం. ఐసీమామిలా ఖుదా పసంద్ హోజానేకా ఇవజ్ మే హం దోనోంకా జిద్ పసంద్ హోచుకాహై. తీసా ఖుద్ పసంద్ క్యా జుదాపసంద్ ఫేల్ హోజా గయాహై. హిందూముసల్మాన్ దోనోమే తమీజ్ స... ఖుదార్ ... మజ్నూన్ మజ్హబ్ దార్ కసెక్ హైంఆప్ ... నాను సీఖే సలహే కార్కా, నసీహత్ ... కాన్ ...—మై అప్ సోస్ కర్తాహుం కే ఆప్‌నే యహాం తక్ కదం రంజ్ ఫర్మాయామగర్ హంనే ఉస్‌సేకో ... ఫాయిదా నహీ ఉఠాయా. ఇస్‌వక్త్ మైఖుదా ఎదస్ తగీర్ సెనుఆమూ... తాహుంకే, మారీఫత్ ఎ ఆప్‌కా కుదరత్ ఎఖుదా జాహిర్ హోజా యెమె. ఆవుర్ ఖూరేజీ బాహిర్ ... జాయెమె.

కబీరు:—(ఇంచుక ధ్యానపరవశుండై) మాల్వీసాహెబ్: ... యెమె అప్నా మస్జిద్ కిస్ జాయిపర్ హై.

మాల్వీ:—(ప్రక్కకుచూపి) యెహీ హామారా మస్జిద్.

కబీరు:—మస్జిద్ కా దర్వాజే కాహేకు బంద్ కియేహై?

మాల్వీ:—లడాయీకి ... హుంచాతె, హిందోన్ క్యా బాహిర్ హీ రోక్నేకా గరజ్ సే హామారా షంస్ఉల్ ఉల్మాసాహెబ్ నే అందర్ సె బంద్ కర్ లియాహై.

కబీరు:—మాల్వీసాహెబ్. మై యెకీనీ సెకహ్తాహుంకె. ఇస్‌జాయిమే లడాయి కుచ్ నహీ హోయాగీ బర్ ఖిలాఫ్ యిస్కె లడాయికా మామిలాహి ఫైసల్ హోజాయెగా. ఇస్‌లియె మై అప్నా బుజుర్గ్ సే బాత్ కర్నాచాహ్తాహుం మెహార్బానీకర్కె దర్వాజా ఖుల్వాయియె.

మౌల్వి:—బహుత్ అచ్ఛా (అని తెరనుతట్టి) అరే అందర్ కౌన్ హై? జల్ద్ దర్వాజా ఖోలో.

(తెర యెగయబడును.)

పరిదర్శనము ఒకప్రక్క దేవళము అందు రామానందులు పూజ చేయుచు మఱియొక్క ప్రక్క మసీదు అందున రసూలు నమాజు చేయుచు

రామానంద్ } రసూల్ } ఒకరి నొకరు కౌఁగలించు కొందురు.

హిందువు:—జై సీతారాం మన రామానంద గురువులున్నారు (అని పోయి నమస్కరింతురు)

మహమ్మ:—అల్లాహో అక్బర్—హమారా హజ్రత్ రసూల్ యిధర్ హై (అనిపోయి సలాం చేయుదురు)

కబీరు:—పాట (అనుబంధము 45)

రసూల్:—వత్సా! కబీర్! భరత్ మాతాకు హిందూ అవుర్ ముసల్మాన్—దోనోభి పుత్ర్ హోనా సేకా కారణసే ఇన్ దోనో బిరాదర్ హైఁ. అబ్ తక్ తుంకియూసా లోకసంగ్రహ్ ఉపదేశ్ సే యిన్ దోనోకా ఆంఖేఁ ఖుల్ గయే హై. యహ ఖాలత్ బచ్నా మై కష్ట హూం కే. భరత్ ఖండ్ మె భవిష్యత్ కాల్ మె హిందూ ముసల్మాన్ మైసాహి ఝగడ్—సె ఝగడ్ తె ఆఖర్ మె దేశక్షేం కా వాస్తే దోనో యెక్ దిల్ హోజాయింగె (జనులతో) ఆయ్! మేరా ము అజ్జిజ్ భాయియో! కహో ప్యార్ సే 'అల్లాహో అక్బర్' అవుర్ 'రాం హో రహెంబర్'

అందఱు:—అల్లాహో అక్బర్. రాం హో రహెంబర్.

రామానంద:—

ఉ॥ నిర్మలమానసం బలర•నిస్తుల భూతదయా విహారివై
యర్మిలిమీర పావన•సుగాంచిత సాధుభయ పరిహారివై

కర్మలఁజిక్కి వాసిచెడి♦కంపితులైన జనోపకారివై
ధర్ముఁడు రాం కబీరుఁడన♦ధన్యుఁడ నైతి సునామధారివై॥

వత్సా! కబీరా! నీవీ దేహంబున నీరాష్ట్రంబున నిక నెక్కు-
వకాలముండరాదు. ఈ భారతీయులకుఁదగు నుపదేశమొన
రించి వెడలిపొమ్ము.

కబీర:—గురురాజా! శ్రీరాముని చిత్తము. (జనులతో)

(పాట. అనుబంధము 47.)

సోదరులారా! మన భరత భూమి భగవంతుని సృష్టిలో
నత్యంత పుణ్య భూమియని మీ రెఱిఁగియు మఱచు
చున్నారే

సీ॥ అరవింద నేత్రుని♦యందంపు సతియైన
వరలక్ష్మి వాస మీ♦భరతభూమి
అల రామచంద్రునిన్♦బలరామ కృష్ణులన్
బడసిన సీమ యీ♦భరతభూమి
వేద ధర్మములకు♦విమల కర్మములకు
భవ్యనిధాన మీ♦భరతభూమి
సాధు మహాత్ములున్♦సాధ్వీమ తల్లులున్
బరగిన స్థాన మీ♦భరతభూమి

గీ. స్వార్థపరులైన ధూర్తుల♦వశము పడిన
వేళమున నున్న యనలమై♦వెలఁగి వారి
చెడుగు క్రియలకుఁదగు చేటు♦జెందఁజేయు
భారతీయుల కలిమి యీ♦భరతభూమి॥

ఇట్టి పుణ్యభూమిపైన మీరు జన్మించి నిర్విచారులై కొనసాగ
రించు వ్యర్థకలహములవలన నెన్ని నష్టములు కలుగునో
లెక్కింపుడు, కలహించి న్యాయ స్థానములకుఁ బోవుటచేత

దరిద్ర్యనష్టము, జయాపజయముల గర్వాహతంబులచేత ప్రాణ నష్టము. అందుచేత ప్రజానష్టము స్వశక్తి నష్టము స్వాతంత్ర్యనష్టము దేశ నష్టము వీనికన్న నధికమైనట్టి దైవకృపానష్టము ఇన్ని హతాహతంబులను గణింపక తప్పు త్రోవలు త్రొక్కుచున్నారే.

హిందువు లెవ్వారు? మహమ్మదీయు లెవ్వారు? ఈజాతు లేమిటివి? ఈ మతము లేమిటివి? అని విచారింపుడు, మానవులగు మనకు దేవుడొక్కడే కదా? మనము జన్మించిన దేశములు వేరై, భాషలు వేరై, యాచరములు వేరైయుండిన మాత్రముననే జాతి భేదములెంచి, విరోధింపవచ్చునా? దేవుని యెవ్వరెట్లు పూజించిన నేమి? ఇట్లుకాదు, అట్లు, అని యాక్షేపించువారి మతము హిందూమతము కాదు. మహమ్మదీయ మతమునుకాదు, అవివేకమతమగును.

అదిగో చూడుడు! మన తల్లి భరత మాత యెట్లు వెక్కి వెక్కి యేడ్చుచున్నదో అన్నలారా! మన తల్లి కన్నీళ్ళను క్షారజలంబులతో కడుగనివ్వకుడు. పావన జాహ్నవీ జలముతోఁ గడుగుడు—అజ్ఞాన నిద్రనుండి మేల్కొనుడు. మాతృ శోకంబును జల్లార్చుటకు మీరందఱును చేతులు చేతులు కలియించి, కౌఁగలించి, కలహములను కక్షలను, కలుష కాంక్షలను ఖండించి, ప్రీతి నిండించి ధర్మ మార్గమునఁ బ్రయాణముకండు.

మౌల్వీ:—మేరా ముసల్మాన్ భాయియో! మహాత్మా కబీర్ సాహెబ్ ఫర్మాయాహాథక్ రేర్ సే. మేరా దిల్ కాయిల్ మాకూల్ హోగా చుకీహై. హమరా జమాత్ కా యేక్ దిల్ రాయ్ జో హోయి మె సున్ నా చాహతాహుం.

మహమ్మ:—మాల్వీ సాహెబ్? ఆప్‌కీ జోరాయ్‌హాయి వోహీ హాంకు మర్‌జూర్‌హాయి.

మాల్వీ:—బహుత్ ఖూబ్! (శంభుతో) భాయ్! పెంబునాఫ్! ఆప్‌కా మర్జీకీ మాఫిక్ ఢోల్ తాల్ బాజాకేసాథ్ అప్నాజులూస్ నికల్ వాయీగెయె.

శంభు:—మాల్వీగారు! ఇప్పుడు మీరాడిన శాంత వచనంబులవలన మా మానసంబులకు సమాధానము కలిగిన కారణంబున మేము వాద్యములను మాని నిశ్శబ్దముగా మీ మనస్సులను నొప్పింపకుండ మీకు సంతోషము గలిగించి మేమును సంతోషముతోడనే మా యుత్సవమును ముందునకు సాగించెదము. (హిందువులతో) సోదరులారా! వాద్యములు మాని రామోత్సవమును జరిగించుటకు మీరేమందురు?

హిందు:—అవశ్యము కావచ్చును

మాల్వీ:—జరా ఠయిర్ జాయీయో! (కబీరుతో) కబీర్‌సాహెబ్ హామారా కోయి,,హర్‌కత్ నయిసా బాత్, ఆప్‌కు ఖాతిర్ జమాతో హోనాచుకీనా?

కబీరు:—అల్లా! అల్లా! ఖైర్‌సల్లా! (జనులతో) హిందూ మహమ్మదీయ సోదరులారా! సమాజకుల మనోవ్యాపారములు విదితములాయెను కదా? ఒక్క సమాజమువారు స్వమత దురభిమానంబున పరమత వైరత్వము నెంచి, యధికార బలంబు చూపట్టునట్లు "మీరీకార్యము చేయకూడదు" అని మఱియొక సమాజమువారితో పలికితిరేని, యెదుటి వారికి స్వాభావిక స్వాతంత్ర్యము ప్రకటితమై "మేమీ కార్యమును చేసియే తీరెద"మని పట్టుగాఁబలికెదరు; కాని

యొక్క సమాజమువారు పరుల యెడ సోదరభావ సమానత్వము నెంచి, శాంతితోడ తమ సంప్రదాయము నివేదించి, వారిని గారవించి, యోర్పువహించి నిదానించిన పక్షమున నెదుటివారి మనస్సు మెత్తవడి, ప్రీతిచెలఁగి, గారవము కలిగి, మొదటివారి మదులకు హింసతోఁచునట్టి కార్యమెంత మాత్రమును చేయరని యిప్పుడు మీ మదులకు స్పష్టమాయెను కదా? కావున మహమ్మదీయ సమాజము వారి మదులకు హింస కలుగు కార్యములను హిందువులు చేయకుండ ప్రవర్తింప వలయును. ఈ రీతిగనే హిందువుల మదులకు హింస గలిగించు కార్యములు నొనర్పకుండ మహమ్మదీయులు ప్రవర్తింపవలయును. ఇట్లయినచో పరమత సహిష్ణుతా ధర్మము స్థాపితమై, దేశమందంతయు ప్రజా సౌఖ్యము తప్పక సంభవించును. ఈ వాక్యము సహితము మీరు మన్నింపక మీ మూర్ఖమునే సాధింతురేని యధర్మదౌష్ట్యంబులు దుర్భరమై భగవంతుడే ధర్మోద్ధారణార్థ మవతరింపవలసి వచ్చును.

కం॥ ఎప్పుడు ధర్మము కడచని
ముప్పులకోర్వక జనములు మొఱపెట్టెదరో
యప్పుడు కమలా రమణుఁడు
తప్పక తానవతరించి ధర్మము గాచుః ॥

(అని సమాధియందు గూర్చునున్న)

రామా:—సోదరులారా! కబీరుఁడు సమాధియందే నిర్యాణుఁడగును. మీరు మీ స్థలములకుఁ బెరలవచ్చును.

హిందు:—గురుపుంగవా! నిర్యాణాంతరము కబీరుగారి దేహమును మేము గొనిచనుటకు సెలవు వేఁడెదము.

షహ:—గురుమహారాజ్! కబీర్ మహాత్మాకా దేహకు హం లే జానేకు, పర్ వానగీ ఫర్మాయియే.

రామా:—సోదరులారా! మీ రిద్దఱును కబీరునియెడఁ బ్రేమను బ్రకటించి, యీరీతిగఁ గోరుచున్నారు. కావున కబీరు దేహాత్రి నిర్యాణముఁడగును. నేనతని దేహమును భద్రప అచెదను. రేపు మీ రుభయులు గలిసికొండు.

అందఱు:—అల్లాహో అక్బర్! రాంహో రహబర్!

(అని శబ్దించుచు నిష్క్రమింతురు.)

పంచమాంకము—పంచమ రంగము.

రామా
రసూలు } (కబీరు దేహముపైన వస్త్రమును గప్పియుందురు)

[ప్రవేశము హిందూ మహమ్మదీయులు]

రామా:—సోదరులారా! కబీరు దేహమును మీలో నెవ్వరుగొని పోయెదరు?

హిందూ: ముస్లిం:—గురుమహారాజ్! మీరే పరిష్కరింపవలయును.

రామా:—(రసూలుతో) రసూలుగారు! వీరుభయులును రాం కబీరు దేహమును గొనిపోవ నభిలషించుచున్నారే! ఏమి చేయుదము?

రసూలు:—కబీర్‌కా షరీర్‌కు దో తుక్డే బనాకర్ హార్‌దో ఏక్ హిస్సా దేజానా.

రామా:—సోదరులారా! కబీరు దేహమును రెండుగాఁగోరుచుండు

హిందూ: మహ:—గురుమహారాజ్! ఆకార్యమును తామేచేసి మాకుఁ బంచియివ్వుఁడు.

రామా:—మంచిది (అని దేహము మీఁది ముసుఁగు దీయును)

(కబీరు దేహమునకు మారుగఁ తులసీ-పుష్పముల రాశిఁ గ్రుమ్మరుపడును)

హిందూ సోదరులారా! మీరు తులసిని, 'మహమ్మదీయ సోదకులారా! మీరు పువ్వుల రాశిని గైకొని మీ మీ యిష్టప్రకారము రెండు ప్రత్యేక సమాధుల నేర్పఱచి స్నానమును భజింపుఁడు.

మహమ్మ:—అల్లా హెూ అక్బర్ (అని పూల రాశిని గొందురు)

హిందువు:—రాం హెూ రహబర్ (అని తులసి రాశిని గొందురు)

ఇద్దఱు:—

పాట మాండ్.

ఇద్దఱు:—అల్లా హెూ అక్బర్, రాం హెూ రహంబర్
యెక్ దిల్ హెూకర్ చలో చలో
రామానంద్ కు మహమద్ రసూల్ కు
రహీం రాంకు షతా షతా ॥అల్లా॥

హిం:—హిందూ ముసల్ మాన్ భ్రాతలిద్దఱికి నెందును
కలుగును జయం జయం

మహ:—భారత్ ఖండ్ కీ బాషిందోఁ కు బరకత్
ఖ్వాహిం కు షతా షతా ॥అల్లా॥

హిం:—కలతలు పెంచుచు ఫలములు గోరెడు
కలుషాత్ములకున్ క్షయం క్షయం

మహా:—బీచ్ మే ఝగడా పేచ్ లగాకర నాచ్ నే
నీచ్ కు ఫనా ఫనా ॥అల్లా॥

హిం:—ఎక్కువ తక్కువ లెంచుచు పొగరున
సొక్కిన వారికి క్షయం క్షయం

మహా:—భారత్ లోక్ కు బర్ బాద్ చాహ్నే
బద్మాషోం కు ఫనా ఫనా ॥అల్లా॥

ఇద్దఱు:—మాఁగల్ బోలో మిల్ కే దోనో మాతా
భారత్ మాతాకీ జై
జై జై హమారా భారత్ మాత్ కు
జై జై హిందూ ముస్సల్ మాన్ కు ॥అల్లా॥

—♦ మంగళం. ♦—

శ్రీ

# "రాంకబీర్" నాటకము.

## అనుబంధములు.

### అనుబంధము 1.

బ్రాహ్మణులు:— హిం॥ భైరవి-పంజాబి ఆది తాళము

రామసుధామా! సుగుణారామ! రంజితనామా! నమో నమో!
ప్రేమానందవి రాసా రామా కామాతీత! విభాసితనేమా!
రామా రామా!

2. ధీరవిచారా! వినోదనికరా! దేవ దయాపర దైత్యసంహారా!
సారాచార విహారా శూరా! నీరేజేక్షణ నీలసుందరా!
॥రామా రామా॥

కబీరు:— 2. హిం॥ మిశ్రి—ఏక తాళము.

భజోరె శ్రీరామ చంద్రకానాం
భవబంధనకు తోడొరెభాయి భాగ్య భోగనాకాం॥

1. భార్యాపుత్తర్ దౌలత్ అధికార్ బంధుదేహ పరివార్
భాయొరె సమఝోరె సబ్ హై బేకార్ భజన రామదర్ కార్॥

2 ఝూటావందర్, కపట ముఖధ్యార్ ఖోటా అందరమర్
లూట లూటకర జీవే దుర్గర్ ఛుటజావే; భగవాన్ ॥భజోరె శ్రీ

కబీరు:— **3.** యమన్—ఆదితాళము

హామబిగడే మోరె భాయి తూమె మతబిగడో రామదుహాయి॥

1 చందనకేసంగత్ కటువాబిగడా

కటువా హోగయచందన సగరా ॥హామ॥

2 సంతనకేసంగత్, కబీరా బిగడా

కబీరా హోగయ సంతన సగరా ॥హామ॥

కబీరు:— **4.** పీలు—ఆదితాళము

గురుకృపాంజన పావోరె భాయి గురుచరనబినా భరననపాయి॥

1 అందరరామ బాహిర రామ అంఖితూఖోలాకో ఆనందరామ

2 కహాతకబీరా సునోమొరిగుణియ కరుణగురూబినా గ్యానన పాయ॥

రామానందభక్తులు:— **5.** శ్రీరాగము—ఏకతాళము

శ్రీరఘురామ పదార్చనపర శ్రీ రామానందగురో
వందన మానంద ప్రభో॥

1 భక్తులపాలిటి చింతామణినీ భజన మునిరతము సేయన్
భవశోకంబులు బలుపాపంబులు ఖలకర్మంబులు బాయున్॥

2 పావనమాయెను మా జన్మము నీ పాదసరోజము గొలువన్
దేవదయాకర దివ్యప్రభాకర కావుము దీనుల మములన్

కబీరు:— **6.** ధన్యాసి—ఆదితాళము

జయ జయ గురువర జయ జయ శుభకర సమధిక శ్రీకర
భక్తపర॥

1 నాగురు రామానందస్వామికి వేగమెకలుగును విజయ సిరి॥

2 బాగుగ దారక మంత్రింబునుగొను భాగ్యమునాకు
లభించెనుగా ॥జయ జయ॥

కబీరు:— **7.** మోహన—రూపకము

ధన్యుఁడేను యోగివరుని దయకు బాత్రుఁడైతిని
మాన్యరీతినింక భువిని మనఁగ యోగ్యుఁడైతిని॥

1 పొందనాయె నేను మహా నందమైన భాగ్యము
చెందె రామచంద్రు సేవఁ జేయు పుణ్య భోగము॥

కబీరు:— **8.** ఘరజు—ఆది

దరశనబిన మొహె చైననహీ రామ దరశన
చైననహీ ఆరామనహీ ॥రామ దరశన॥

1 తనుధనకాంచన సబలోతూహీ
మనభి తూలేలో భువనక సాయి ॥దరశన॥

2 మనకిమలాలవో మమత నికాలో
దునియాకి బిషయ దుఃఖనికాలో ॥దరశన॥

3 కహెత కబీరా కహెతసునాతా
మహానందరామకా మహిమ దిఖాతా ॥దరశన॥

కబీరు:— **9.** సురటి—ఆదితాళము

జానకిరాం జజమార్ సారాజగతిక సో నిగబార్ ॥బాబా॥
జాహిల తోడ్ దియనే అనుమార్ ॥జానకిరాం॥

1 రామహి ఆటా రామహిరోటీ రామహిషక్కరదూద్
రామఖిలాతా రామపిలాతా రామ మహాబల దాతా ॥బాబా

2 రామహిచక్షురా రామఫిరాతా రామహి దేతాసూత్
రామహిబక్ తా పేటభరాతా రామహమారా త్రాతా ॥బాబా

కబీరు:— **10.** హిం॥ భైరవి—ఆది

మాయాజగతకా మోహభగాదో
మహాబూబరామ పర్ మన్ కు లగాదో॥

1 జోరూవాషవ్ హాఁ పుత్తర్ వా దుఃఖ్ తర్
నారాహై సంసార్ ప్రభుజీకదర్ బార్॥

శ్రీరాముడు బాలుడై:— **11.** గౌళ—రూపక

దీనావన బిరుదును నేధరియింతు జానారగజగముఁగాతు ॥దీనా॥
1 శరణొందె కబీరుఁడునర్ పరిపూతంబగు భక్తితో
పరికింపఁడు పితరుఁడు గుణమెఱుఁగడు కఱకునుదొలఁగడు ॥దీనా
2 కృపఁగాంచె విభీషణుండు కపినాథుఁడు సుగ్రీవుఁడు
అపరాధుల రక్షించెద తపితుల కుపితుల తపసుల న్నృపతుల
కృపణుల శ్వపచుల ॥దీనావన॥

తమాల్ హాలీం:— **12.** హిం॥ మిశ్రి—ఏక

హాలీం:-కాంతా మనకీ వస్త్రమువలదు కోరకుమా మది సోలకుమా
తమా:-కాంతామణి నే దొంగిలలేదే మా రిక నాతోనాడకుమా
హాలీం:-పోలదు నాథా యీమనము
తమా.-చాలునె కాంతా యి చలము
1. హాలీ:-రాజగృహంబున నుండెడి వస్త్రమె
తమా:-ఓజగనింటనె చిక్కిన వస్త్రమె
హాలీం:-రాజభటుల కిది చేకొన నిత్తము
తమా:-భోజనమున కిక దేనిని దెత్తము॥

కబీరు:— **13.** జేహాగ్—ఆది

జోహీసంపద రామకధ్యాక్ సోనా పైసా హత్తిసమాక్
1 మాయా జగమే మానవబైతా ఖాయా సుఖసే సోయా
ఆయాజమజబ జాక్కు భగాయామును సతిసుతతనుధనఖోయా॥
2 ఖాతిరసే ప్రిభుకీ ర్తనబాజే కరసక్ తా తూ కాల్ కుకంగాల్
కహాతకబీర మస్తఫకీరా కచరాహైకుల్ జగకామాల్ ॥జోహీ॥

కబీరు:— **14.** మాండ్ —హిందూస్థాని

హిందు ముసల్మాన్ ఫుజూల్ ఝగడ్తే
యిన్‌కే ఘరహై హిందుస్థాన్
యిన్‌కే ఘరహై హిందుస్థాన్ బన్‌తే దోనో యేక్ హీజాన్ ||
1 జిద్‌సే లడకర్ జాతే చునకర్ జిందగికరె బేకార్
బద్‌కామోన్‌సే దేశబిగాడే బర్‌బాద్‌హువా సబ్‌కారో
బార్ ||హిందు||

కబీరు.— **15.** హిం|| పీలు ఆది

హరకతమతకరో గాయిపకడనే ధరోతోరి హ్రిదయమె ధీరజకు
హరీసె హరకోయి కామ చలాహై కరెసబ ఉన్‌కా లీలాహై
మాతాగాయిపె హాతలగానా మక్‌దూరునహి బద్‌కారనకు
మనమే అనుమాన్ ఛాండోరెనాదాన్
మజ్‌బూత్ దిల్‌సే బనోయిన్‌సాన్ ||హర||

గోరక్షకులు:— **16.** హిం|| మిశ్రి మాండ్

రాం రాం సీతారాం రాం రాం జయ జయ రాం
1 గాతెలగాయ సాహెబషేర్
గాయిహమారా హోగాయిషేర్
2 రామ బచాయ మాతాగాయి
రామ ఛుడాయా హాతేకసాయీ||
3 రామ నికాలా దిల్‌కా ఖట్‌కా
రామ హాకాలా గస్సామండ్ ఉన్‌కా||

కబీరు:— **17.** హిందుస్థాని ఆది

భజోరె రామనామ తేర భవభయహరన కరీమ ||భజోరె
1 ఘడి ఘడీకు ఘటరహిజిందగి

కరోవఘాసే ప్రభూక బందగి॥ భజో
2 బ్యర్థపరిచారమె జీవన మతఖో
ఆత్మబిచారమె రామకు దేఖో ॥భజో
3 కహాతకబీర కాటూరె కహాలత్
పహాఛానో తూ రామక దవలత్ ॥భజో

కబీరు:—          **18.** కాఫి ఆది

కిధర్ మేరా ఘర్ కిధర్ తేరా ఘర్
యేభి ఖుదాకా వోబి ఖుదాకా
1 ఆలమ భరకర్ శ్రీరామచందర్
కుచ్ నహి తేరా కుచ్ నహి మేరా ॥కి॥
2 కహాత కబీర తహాంకరో మోహాకు
కహాతక పాలెతూ కష్మల దేహాకు ॥కి

కబీరు:—          **19.** పీలు మిశ్రం ఆది

(మేర) పరవర ప్రియకర పరమాత్మ రామా
ధరదియా ముఝుపర్ దయతేర రామ
1 సీతానాయక మనమే ప్రీతసమాయాం
పాతక హారనా ఖాతిర్ జమాయా
2 ఆనంద ప్రభూమేర అంఖే ఖులాయా
ఆత్మ సంధానమే ఐషదిలాయా ॥మేర॥

కుళలా:—          **20.** సాదనామక్రియ ఆది

ఈతాపమున నేను ధర్పైసీతాపతే మనజాల
1 నిను నమ్మి భజనంబు నిరతంబు నేజేతు
నీరేజనయన హా నెనరున బ్రోవుమ ॥ఈ॥

2 కలుషచరిత ననుచు గలిగె నాకపనింద
కరిరాజభరణ హరీ కరుణతో గావుమ ॥ఈ

కుశలు:— **21.** జిల్లా ఆది

పావనా నేడునా పాలిఁటి దైవము నీవెయికా
కాపాడెడు నాథుఁడు నీవెయికా ॥పా॥

1 పొలుపుగ నీపదసేవ నేను సలుపగ గోరుదానను
కలుషను నేనని చులుకన సేయక
కరముబట్టి నను బరిపాలింపుము ॥పావ॥

దేవతలు:— **21.** (a) ఆశీర్వాద గీతము

సుదినము నేడు రాం కబీరా సుదతికి నీకును సౌఖ్యంబా
ముదమును నింకను ధరణీజనులకు నదవదబాయును శ్రేయంబా
శ్రీ రా ముం డు కా పా డును నిక ॥సుది॥

తమాల్:— **22.** జిల్లా ఆది

శ్రీరామ జయరామ శృంగార రామా
రఘురామ శుభనామ రాజేంద్ర రామ

1 నాపాలి దైవమా కాపాడురామ
నీపాదకమలంబు నేగొల్తురామ ॥శ్రీ

2 అజ్ఞాన బుద్ధిచే నడలితినిరామ
సుజ్ఞాన సంధాన సుఖమిమ్ము రామ ॥శ్రీ

3 సంసార బంధంబు సడలింపురామ
కంసారి నన్నింక గరుణింపు రామ ॥శ్రీ

ఖుషాల్:— **22.** (a) కర్ణాటక భైరవి రూపక

సనాతనా నిదానమూర్తి జయ జయ హారతీ
రామ హారతి రమేశ హారతి ॥స॥

1 సామగానలోల శీల సామజేంద్రపాలనా
సరోజనేత్రవామనా సురేంద్రవంద్య పావనా ॥స

2 కామకూర కనకహార కామపాల సోదరా
కరీంద్రిభరణ శ్రీధరా కబీరపాలకా వర ॥స

కబీర్:— **23.** జంఝూటి ఆది

రామకసహి భకతా జగమే కిసీకు నహిడర్తా
రంజ్ నహి భయనహి భకతనకు రంజనచితహె పెక్తనకు ॥రా

1 జగతమెకయిదిన హమెకరెజీవన
ఘాండకచలనా ఆఖరయేకదిన
రాగభరేతో భోగకరేతో త్యాగభికరనా దేహకు తూ
జాగతరామక ధ్యానకరె భాగతకాలభి తుఝుకుడరే ॥రా

కబీర్— **24.** మాండ్

(కుచ్) దయాధర్మనహి మనమే ముకుడా
క్యా దేఖతదర్పనమే ముకుడా

1 జీబసంభాలె తో జీవసంభాలె జబతకనహి మిలెరాం
కహతకబీరా కహతకతేరా రహనాహెూగా జగమే ముకుడా
క్యాదేఖత దర్పనమే ముకుడా ॥దయా॥

కబీరు అందరు:— **25.** యమన్ మిశ్రి భజన్ హిందీ ఏకతాల్

రామకరేగా రక్షణహమకు సమచితధరకె సిధారో
సమఝుకె మనమే భయకు ఉతారో సత్యతేరమ తహారో
రామ రామ శ్రితి రక్షణరామా
రామ రామ శ్రి రాజా రామా॥

కమాల్:— **26.** ధన్యాసి ఆది

1 జానసెవాలా జానెగ ఆత్మకు-సాహెబ గుస్సా కెం తుఝుకు
గ్యాన నమిల్తా గ్రంథపఠనసే
ధ్యానసె రాంకా దయాకమావ్ జీ

2 సకల నిహాకాదర మకాంభ నహీం హై
సత్ చిత్ ఆనంద హైజీ ఆత్మ
నకోయి నాంహై తత్ కె శివాయి
హక్ హై తేరీ హ్రిదయమె సాహెబ్

కవాలి :— **27.** హిం॥ భజన ఆది

సచ్చ గురూకు సమఝూరె సజ్జన ప్రేమ గురూకు సమఝూ ॥స
1 ఆయాజగమే పాయాగురునాం
మాయామరెతక్ భోయానహిం రాం ॥స
2 శక సేకభిసయు బక రా గురునాం
మక కేఅందర మానోరె గురురాం ॥స॥

కబీరు కవాల్ :— **28.** హిం॥ భజన—ఆది

(కహా) రామ రామ రామ రామ రామా
ఏకదిన మాటీమే మిలజానా—ఏకదిన ఆగమే జలజానా
ఏకదిన పానీమే బహజానా ॥ఏ॥
1 మాతారోవే మాసామాస బహినరోవే బారామాస
ఘురకిజోరూతీ నదినరోవే ఢూండేదుసరాయూర్ ॥ఏకదిన
2 దసదర్ వాజేబఖర్ నికలగయే రహాగయఆప్ కెఆప్ రాం
కహాత కబీరా సునోభాయిసాధు కోటా భేట కోటా బాప్॥ మాటి

**29** (కబీరు) హిం॥ కవా లి.

ఖుదాకాసవార్ కోసనకే కరేమార్ ఖుద్దుబసె, అలమగీర్.
1 శోభదిఖాయా శోకకినౌబత్ సుతాగయా రామకెసాథ్
సంఖసెమై ధోలిహా హాత్ ॥ఖుదా॥
2 రామసఖాహై రామసలీహై ప్రానసర్ పాలక హై
సరిగీవనమాలికహై ఖుదా॥

ఖుషాల్:—　　**30** హిం॥ భైరవి ఏక.

మొరికమాల్ కహాఁగయా దిల్మెమలాల్ జంగయా
కహాఁహాప్రియాషితాబసే సుతా హమారా ఛోడ్ కేఆయా॥

1 నైనమేఆబహై సీనజెతాబహై
సూరత్ ఖరాబహై యేక్యామాజరా
సూనాన్ ప్యారా క్యాగుజారా ॥మోరి॥

సాధుఘ్నల భజన:—　　**31** ఆసావేరి ఆది.

రామచంద్ర పీతాంబరదారీ రాక్షస శాత్రవ శౌర్యవిదారీ
దామోదర రిపుహారి బలాకీ దైత్యాంతక గోవిందమురారీ ॥రా

1 దివ్యనామ వైకుంఠ సుధామా దీనదయానర రామసునేమా
జయ జయ జయ జయ దశరథరామా
జయ జయ జయ జయ దైత్యనిరామా॥

మోహిని:—　　**32** మోహన ఆది

భవభయహారిదయా పారావారా భవకర గిరిధర మురహార॥భ
1 వరగుణ శ్రీధర వనధిసుతావర దురిత విదారా పరమ విచారా
సురనుత శ్రీకర అరికుల భీకర ॥భవ॥

**33** (మోహిని) యమున్ కల్యాణి ఆది.

రామ రామ రఘుపతిరామా రాజీవాక్షా రక్షింపుమా
1 పరాగంబును బాడినసీమది శ్రీరాముని నుతి మఱువకు మా
పారావారమీా సంసారంబున బడినన్
రాముని మఱువకుమా ॥రామ॥

విషయానంద:—　　**34** కాంభోజి రూపక.

అందమేసుర పరమానందమే సుర
ఇందునగల యానందము నెందైనను పొందగలమే ॥అందమే॥

1 ఇరవాటిన పరితాపము మాఱిపించెడి యమృతంబిది
సురద్రాగిన సురలోకముఁ జొరనేర్తువె తరళేక్షణ ॥అందమే

**35** (కబీరు) కాపీకాపక.

ప్రేమ సెకరో రామచంద్రభజన సజ్జన కరో రామకాభజన్ ॥ప్రే
1 జాగోర్ఝూట సుఖసెభాయి భోగహై తేర కసాయి
జాల్ జలాతి జాన్ బచాతి రామకాభజన్
కరో రామకా భజన్ ॥ప్రేమ
2 మానో మేర కహానభాయి మాల్వో మహాఫిల్ హైబలాయి
మాయుగ లాతీ మన్బహా లాతి రామకా భజన్ కరో ॥ప్రే

మోహినీ కబీరు:— **36.** భైరవి కర్ణాటక స్వరముల సంభాషణ రూపక

మోహి:-గురుపుంగవ యరుదెంచెద నిన్ గొలువగ
కబీరు:—తరుణీ యిది తరమా మదిలోఁ దలఁపగ
మోహి:-బలమగు గాంక్షను బొందితి పాలింపన్ బోలున్ ముదమున॥
కబీరు:—బలమగు దాపమునొందెదు బాలా! నీకేలా వెతగన ॥త॥
మో:-రమణీ యమునీ పదసేవనునే రహితో సలిపెద ।గురు॥
కబీ:-రమణి తగని వగనీ కగునే రమణింపదు విను ॥తరు॥
మో:—తామసమూత్వెవ తాలిమినించెద కామముడంచెద
తాసము సైపగనోపెద॥గురు
కబీ:-కోమల గాత్రికి కోరికచెల్లదు నామదియెప్పుడు
భామిని యానగఁబాయును ॥తరు
మో:—గురునందన యగుచందము నేనొందగ మదిఁ
గొందల మును పొందను వగఁజెందను
ముదమున పలికెద వినుమిపుడు ॥గురు॥
కబీ:—ఓనందన యూరెంచకను నీకెందుకు కానందము
ఆనందము లోఁదొందర సెయొదవెడు తలపును వదలుము ॥త॥

కబీరు కమాల్:— **36.** (a) బేహాగ్ ఆది

కబీ:—హాయ్‌కరీం హాయ్‌కరీం దేఖ్‌నసక్‌తాయే జులుం
దేఖ్‌నసక్‌తా యేజులుం రోక్‌నసక్తా మోరి గం ॥హా॥
కమాల్:—హై ఖుషాల్ హై ఖుషాల్ బీచ్‌లగేసా చావల్
బీచ్‌లగేసాచావల్ బేతలఫ్ ఉసకీహాల్ ॥హై
కబీ:—చల్తిచక్కి యాద్‌దిలాతి మర్‌నెవాలహాలత్
మర్‌నెవాలహాలత్ మూత్‌కీహంలాకత్ ॥హా॥
కమాల్:—చల్తిచక్కి ఛేద్‌నసక్‌తి రామకాభకతన్‌కు
రామకాభకతన్‌కు ప్రేమకారకతన్‌కు ॥హై

అందరు జనులు:— **37.** హిందీ భజన్ ఏక

జానకిధవ రఘువంశోద్ధారి దానవ భంజన రాను మురారి
మునిజన పాలన ధీరబలారి వనరుహాలోచన ఘనగుణశౌరీ॥

ఖుషాల్ కబీరు:— **38.** యమున్ కల్యాణి ఆది

ఖుషా:—అసువగునా? యిట్టిమాట ననునేలాపంచెదు? ॥అసు॥
కబీరు:—హితమగునే యింతినీకు ఇటులేలా భీతిల ॥హి
ఖుషా:—కనవె నేనొక కాంతన్నతినే కడిది నోలనే కడంగ
జాలనే కన్నగానలేనె ననునేలాపంచెదు ॥అసు॥
కబీ:—పరగుశక్తిని యెఱుంగనేరవే గరితవాదువె వెఱపుం
బాయవే సారధీరనీవే ॥ఇటులేలాభీతిల॥
ఖుషా:—తలంచిచూడ నీతనముగానినా కొలందిచాలునా;
వెలందిపోలునా; తామసింపనౌనా? ననునేలాపంచెదు॥
కబీ:—పొలంతినీనిటు పలుకచెల్లదె వలనుతోచదే తలంచుగాంచదే!
పోలురీతికాదె? ॥ఇటులేలాభీతిల॥

ఖుషాల్‌బీ:— **39.** ఆఠాణ ఆది

రామ నన్ బ్రోవగా రార రార నీవేగతి జానకిసతిపతి॥

1 కరుణము తోడుత దీననుగావర కరివరదా నీచరణమె నమ్మితి॥
2 ద్రౌపది మొరవిని కాపాడినహరి శ్రీపతినీపదములనే గొల్చితి॥

ఖుషాల్:— **40.** ఆసావేరి

జానవిభానా మానబచానా జానకివల్లభ సభహై తేరా
జాతీహుంమై తోరహి సేవమె జతనభరణకరె భారతుమారా॥
రామభరోసా తేరా॥

విషయానంద:— **41.** ముఖారి ఆది

మోసముచే నను బాసిపోయెనే మోహిని పాపినియై॥
1 నారులు మనధనచోరులుక్రూరులు నమ్మగరాదను వాక్యమును
నాడెందంబున బాటింపకనే నచ్చిమెలంగితిపోయెఁ టక్కరి॥మో

విషయానంద:— **42.** హిం॥ కన్నడ ఆది

మన మోహిని! నీవె నా మోహిని
మానిని నీ ముఖ రమ్యముఁగాంచిన మన్మథుఁడే
నీ దాసుఁడగుఁ ॥మనమోహిని॥
1 పొలతిరె నినునేఁ దిలకించుటకై పుణ్యంబెంతయొ చేసితిఁ
భళిరెభళిరె నినుబోలు సుందరు లీయిలలో నెందికఁగలరు ॥మ

ఖుషాల్:— **43.** వసంత ఆది

భీతిని జెందగ నీకిటు తగునా వివేక మిదియగునా
నితయగునను మానము నీమదిలోఁ బెనుపగ హితమగునా॥భీతి
1 మానవు నింతగా దరమొందకుమా
మరు పితరునిదయ నరయుచు మనుమా ॥భీతి॥

ఖుషాల్:— **44** హిం. మోహనమిశ్ర, ఏక

1 సరసకు రాకుర మరితవిచారా విరసపు ప్రీతిది
తరమగునేరా—సరియగు ప్రేమం బరయవదేరా?
సారమతిఁ—గాన—లేని చరితుండవని—నేగనుగొంటి
చాలునికఁ—జనుఁడా—పోర ॥సరసకు॥

2 మనమునప్రేమము ఘనత చెలంగగ జానపంగ
లేని చెనటివిన్నీవై కనుగొన లేనే యు వగురీతిఁ
మానసములోన నింక-మనుషఁ దగునే-మేలగు ప్రీతిఁ
మానుమునీ- తెలియఁగుఁ-మూర్ఖా। సరసకు

కబీరు:-- **45.** పూ. ఆది

కోఁ సమఝానా మూఢజగతకు।
సత్యజ్ఞాన పరిసంగకు ఛాంఢకె సత్యనాశకమార్గ మెలడతె ॥కోఁ
1 ముసల్మానహై ఖుదా కఫరజంద్
హిందూహై భగవంతక అవ్లాన్
మూరఖ కలహాసే జిందగినా బూద్ ॥కోఁ॥
2 భాయొరెమతఖో జీవనతేరా భకులిమె నహికుచ్ భేదబిచారా
భగవత సచ్చాభకతకప్యారా ॥కోఁ

కబీరు:— **46.** పీలుమిశ్ర ఏక

రామహారహిమాఁ యేకీహై భాయి।
నామహారదోనోమె ఖుదానమాయి ॥రామ॥
1 దేవలమసజిద్, అల్లాకె ఘరెహై।
దేఖోరసూల్ రామా, నంద్ సే మిలేహై ॥రామ॥
2 హిందుముసల్మాఁ లడ్తేహైఝూఠే।
భారతమాతికే దోనోహైబేటే ॥రామ॥
3 కహాతి కబీరా సునోమోతిభాయి।
దేశ, వినాశకర దేతీ లడాయి ॥రామ॥

కబీరు: **47.** హిం॥ బేహాగ్—ఆది

తుమమే తుమకు గాహెకు ఝగడ
దుష్మనిదిల్కా కరదేఁతుకడ ॥తుమమే॥
ఠాకురద్వారమే, బొమ్మున హైతా మక్కా-అందర సిజదారా।
ఏకగురూకా దోహెచేలే ఏకపూజారి ఏకనమాజి ॥తుమమే॥

## ధర్మవరం గోపాలాచార్యుల వలన

రచింపఁబడిన తెనుఁగు నాటక గ్రంథములు:-

---

1. "రాం కబీరు" ... వె|| 1—4—0

2. "రుక్మిణీకృష్ణీయము" లేక ["మాయాశక్తి"] ... 1—4—0

3. రామదాసు 4 వ కూర్పు ... అచ్చగుచున్నది.

4. "సుభద్రార్జునీయము" ... డిట్టో

5 "గిరిజాశంకరీయము" ... డిట్టో

**N. B.** వీ. పి. ఛార్జీలు ప్రత్యేకము.

ప్రతులు దొఱకు స్థలము:—

ధ|| గోపాలాచార్యులు.

ప్లీడర్ బళ్ళారి.

# రామదాసు నాటక విషయము.

సోదరులారా!

నా, రామదాసునాటకముయొక్క నాల్గవకూర్పును (4 th Edition) ముద్రింపించుచున్నాఁడను. రెండవకూర్పుయొక్క యక్షరముల ముద్రణ, చాల స్థలములయందు తెలుపుగా నున్నట్లు, మూడవకూర్పుయొక్క [illegible] ప్రక్కల ముద్రణలుకొంచెముగా నుండుటచేతను, కొన్ని [illegible] ఈ నాటకము నింకను యోగ్యరీతిగ నా జీవిత కాలంబునందే విస్తరింపవలయునని, నా మిత్రులగువారు నాకుఁగొన్ని సూచనల నొసంగిరి. ఈ కారణములచేత నిదివరకు నుండినపాటల కంటె నెక్కువగ (18) పాటలను, కొన్ని పద్యములను, కొంత వచనముల నధికముగా [illegible], [illegible] చేసి గ్రంథమును మంచి కాగితములపై నచ్చు వేయించుచున్నాను.

ఇంతలోనే ఈ నాల్గవకూర్పు రామదాసునాటకము ప్రచురింపబడును.

ధర్మవరము గోపాలాచార్యులు

బళ్ళారి.